
website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com
యజ్ఞోపవీతం
బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక
సంపాదకులు : ఓరుగంటి మల్లిక్
విడిప్రతి : రూ. 15/-
ఏప్రియల్ 2018 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-
ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా ఒంటిమిట్ట దేవాలయం
రాముడు, ఆంజనేయుడ్ని కలవడానికి ముందు వెలసిన గుడి
(అందుకే శ్రీరాముని వెంట శ్రీ ఆంజనేయస్వామి వెలసి యుండలేదు)
యజ్ఞోపవీతం పాఠకులకు శ్రీరామనవమి శుభాకాంక్షలతో....
మయూర్
మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు
మయూర్
టాయ్‌క్లీన్
ఉచితం



ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ ఛైర్మన్
గౌ॥ శ్రీ I.Y.R. కృష్ణారావు గారిని
మార్చి 11వ తేదిన ఒంగోలులోనిమౌర్య హోటల్‌లో కలిసిన
పిరుగంటి మల్లిక్ (యజ్ఞోపవీతం సంపాదకులు)



మార్చి 11వ తేదిన ఒంగోలు రైస్ మర్చంట్ అసోసియేషన్
హాల్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ
సంక్షేమ కార్పోరేషన్ ఛైర్మన్ గౌ॥ శ్రీ I.Y.R. కృష్ణారావు గారు.
వార్త లోపలి పేజీల్లో....

# మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. **400/-** మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన ఊరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

**వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.**
**సెల్ : 99662 50595 , 94404 58966**

## యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.



**+**



**=150/-**

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా ఇవ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

## ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే** బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది. ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గథామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత పత్రిక**

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు.
చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

**S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANKING I.F.S.Code: S.B.I.N0012918**
**SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720, I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్స్ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.**
**డి.డి.లు యజ్ఞోపవీతం,**మార్కాపురం పేరుతో పంపవచ్చు.
యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి 2.హిందుత్వం
3.ఆస్తికత్వం 4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ 6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.


### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | =రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | =రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

**ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు** P.D.F **లేదా** COLADRA **లో చేసి లేదా** PAGEMAKER (6.5), ANU (7)**లో** C.D. **ని 20వతేదీలోగా పంపాలి.** C.D.**తో పాటు** D.D.లేదా CHEQUE **ను 'యజ్ఞోప వీతం',మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.**


మేనేజర్, యజ్ఞోపవీతం, పక్రటనల విభాగం.



ప్రారంభం: అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.

**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్


**సంపుటి : 14 (9) ఏప్రిల్ 2016 సంచిక : 1**


నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వత మైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించుకోవాలి.(15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి వాక్యమిది). అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపా దకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు.

*పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.-స్వామి వివేకానంద.*

## విషయసూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | :5 |
| ఏప్రిల,మే,జూన్ పండుగలు, శుభముహూర్తాలు. | :6 |
| ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ పథకాలపై విశ్లేషణ | :7,8,9 |
| రాష్ట్రస్థాయిలో వున్న బ్రాహ్మణ సంఘాలు ఏవిధంగా బ్రాహ్మణులకు సహాయపడ్డారో వెల్లడిచేయాలి. | :10 |
| మండలస్థాయి బ్రాహ్మణ సంఘాలు బలపడాలి | :11 |
| **ధారావాహికం:** ఆధ్యాత్మరామాయణం -శ్రీ గోటేటి రామారావు | :12 |
| **ధారావాహికం:** మానవధర్మ చంద్రిక-కీ॥శే॥ గోపరాజు | :13 |
| అమ్మమాట-శ్రీ ముళ్ళపూడి పాండురంగ సాయినాథ్ | :14 |
| వార్తలు | :15 |
| మన బ్రహ్మాండములు -14లోకాలు - శ్రీతెలకపల్లి | :16 |
| దేవాలయాల వార్తలు | :17 |
| వార్తలు | :18,19 |
| ధర్మసందేహాలకు సమాధానాలు- బ్రహ్మశ్రీ తెలకపల్లి | :20 |
| వైతరిణీనది | :21 |
| **ధారావాహికం:** పురాణమీమాంస -శ్రీ కప్పగంతుల సోమయాజులు | :22 |
| శాంతిఇ మంత్రాలు- శ్రీ యిమ్మఇశెట్టి ప్రభాకరరావు,హైదరాబాద్ | :23,24 |
| ఐశ్వర్యకారకుడు ఈశ్వరుడు | :25 |
| గాయత్రీ మంత్రం-శ్రీ కంఠంరాజు వెంకటేశ్వర్లు,నెల్లూరు | :26 |
| జపమాలలో 108పూసలే ఎందుకు ఉంటాయి? | :27 |
| వార్తలు | :28 |
| **ధారావాహికం:**విద్యా,ఉద్యోగ సమాచారం | :29 |
| త్రిపురాంతక క్షేత్రంకు వచ్చిన విరాళాలు | :30,31 |
| **ధారావాహికం :** చిన్నారుల పేజి-నిజాయితి | :32 |
| **ధారావాహికం :** ఆరోగ్య యజ్ఞం- | :33 |
| ఏప్రిల్ నెల రాశిఫలాలు | :34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | :36 |
| ప్రకటన | :37 |
| వివాహవేదికల సమాచారం | :38 |


**గమనిక:** స్థలాభావం కారణంగా మహిళాపేజి,తదితర శీర్షికలు ఇవ్వలేకపోతున్నాం. -సం॥


**email : yagnopaveetham@gmail.com**
**Website : www.yagnopaveetham.com**

# మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: **8985498326.**

శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: **9441674418.**

శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:**9292659347,8816276614.**

శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: **08592-237035.**

శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:**9247332807,08647-231580.**

శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:**7702632655.**

## విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: **8019979039.**

శ్రీ ఏ.వి.యస్.శివ,ఒంగోలు,సెల్: **8096258187**

శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: **9959147854.**

శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,

శ్రీ గుడి చంద్రశేఖర్,పెద్దశంకరంపేట,మెదక్‌జిల్లా సెల్:**9494985387.**

శ్రీ అయ్యగారి రాజశేఖరశర్మ,చిన్నవరం,రాజమండ్రి,సెల్:**9949958977.**

శ్రీ సోమయాజులక్రిష్ణప్రసాదరావు,హిర,శ్రీకాకుళంజిల్లా,సెల్:**9440273027.**

శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: **9849434509/7396560574.**

శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:**9246865655.**

శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:**8978328266.**

**గమనిక:ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది.ఆసక్తి ఉన్నవారు సెల్: 9966250595 ను సంప్రదించగలరు.2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా,రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును.నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతంపత్రికచందాలుబుక్‌చేయవచ్చును.**

## పాఠకులకు ముఖ్య గమనిక

యజ్ఞోపవీతం చందా చెల్లించడానికి లేదా యజ్ఞోపవీతం వారి వివాహబంధం పుస్తకము కొరకు లేదా సంధ్యావం దనం వి.సి.డి లేదా జాతకం, ఇతరత్రా పుస్తకాల కోసం మీరు డబ్బు పంపేవారు ఈ జాగ్రత్తలు గమనించగలరు-

**1.**మీకు స్టేట్‌బ్యాంకు లేదా ఇతర బ్యాంకుల్లో అకౌంట్ వుంటే దానిద్వారా మా అకౌంట్ యస్.బి.ఐకి లేదా సిండి కేట్ బ్యాంకు అకైంట్‌కు మీచెక్కును ఆయా బ్యాంకుల్లో మా అకౌంట్‌నెంబరు వ్రాసి ఇస్తే మా అకౌంట్‌లో ఎలాంటి అదనపు ఖర్చులేకుండా ఎంతమొత్తమైతే అంతమొత్తం మాకు అందగలదు.

**2.**మీకు నెట్ బ్యాంకింగు సౌకర్యం వుంటే మా అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్‌కుఎలాంటి అదనపు ఖర్చులేకుండా పంపవచ్చు.

**3.**నగదుగా బ్యాంకులో మా ఖాతాకు జమచేస్తే మీరు బ్యాంకు సర్వీసు చార్జీలు రూ.50/-అదనంగా చెల్లించాలి. అలా చెల్లించకపోతే మాకు మీరు పంపే పైకంలో కట్ అవుతుంది. గమనించగలరు.

4.పోస్టాఫీసుద్వారా కూడా ఈ.యం.ఓ సదుపాయంతో కూడా పంపవచ్చు.

5.సిండికేట్‌బ్యాంకు మా అకౌంట్‌కు మీరు నేరుగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పైకం పంపవచ్చు.

**మరోముఖ్యవిషయం:** మీరు బ్యాంకు లేదా యం.ఓ పంపగానే ఎందుకోసం పైకం పంపింది తెలుపుతూ సెల్**9966250595**కు మెసేజ్ పంపండి.మేము చెక్‌చేసి తిరిగి మీకు ఫోన్ చేసి కన్‌ఫర్మ్ చేయగలము.- సంపాదకులు.

## మార్చి నెలలో చేర్పించిన యజ్ఞోపవీతం ఆత్మీయుల జాబితా

మా నెల్లూరు ప్రతినిధి శ్రీవంకా హరిప్రసాదరావు - 4 వార్షికచందాలు

మా విజయనగరం ప్రతినిధి- శ్రీడి.శ్రీనివాస్ ,- 3 వార్షిక చందాలు.

మా హైదరాబాద్ ప్రతినిధి శ్రీ ఏ.సుదర్శనరావు -2 వార్షిక చందాలు.

మా హైదరాబాద్ ప్రతినిధి శ్రీ కాశీనాథ్‌శర్మ,- ఒక వార్షిక చందా.

మా ఎర్రగొండపాలెం ప్రతినిధి శ్రీదేవులపల్లి పవన్‌కుమార్, ఒక వార్షిక చందా.


మా ఆత్మీయులు శ్రీ విజయకుమార్ హైదరాబాద్- ఇద్దరిని.

వీరందరికి కృతజ్ఞతలు! ధన్యవాదాలు !!




**జ**ర్మనిలో అత్యంత పురాతనమైన శ్రీలక్ష్మీ నృసింహ స్వామి విగ్రహం లభించింది.దీని వయస్సు సుమారు 32వేల సంవత్సరాలు వుంటుందని పురావస్తు శాఖవారు తెలియజేశారు. ప్రపంచమంతటా ఏ త్రవ్వకాలు జరిపినా ఏదో ఒక హిందూ ఆధారిత సంబంధమైన బయటపడుతూ వుండడం గమనార్హం. ఎందుకంటే హిందూధర్మం చరిత్ర అన్ని మతాలవలె 2000సంవత్సరాలు 1400వందల సంవత్సరాలు కాదు. యుగాల చరిత్ర,హైందవజాతి చరిత్ర.నాటి కృతయుగం నుండి నేటి కలియుగం వరకు హిందూ ధర్మం విరాజిల్లింది. మధ్యలో ఎన్నో శత్రుమూకలు ధర్మాన్ని ఓడించి అధర్మాన్ని నడపాలనుకున్నాయి కానీ, గీతలో కృష్ణుడు చెప్పినట్లు ప్రతి యుగంలో తప్పక ఏదో రూపంలో అవతరిస్తాడు ఆ దేవుడు. ఇంకా ఈ జర్మనీలనే కాదు ఒక ఇండోనేషియా, కంబోడియా లాంటి దేశాలలో అతి పురాతనమైన దేవాలయాలే బయటపడుతున్నాయి. త్రవ్వకాలలో హిందుత్వమే అత్యంత పురాతనం. నిత్య నూతనం.

గాయత్రి యంత్రం






# సంపాదకీయం

### చెట్టుపేరు చెప్పుకొని కాయలమ్ముకుంటున్న చందంగా

## రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ సంఘాలు

ఆంధ్రరాష్ట్రంలో రాష్ట్ర స్థాయిలో వున్న బ్రాహ్మణ సంఘాల పరిస్థితి చూస్తే జాలి వేస్తుంది. కారణం బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పోరేషన్ ప్రవేశపెట్టిన పథకాల గురించి తాము చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలుగా చెప్పుకోవడమే. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 69ఏళ్ళయితే రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సంఘాలు తమ వారి కోసం ఏమైనా చేశారా?ఏమీ చెయ్యలేకపోయారనే సమాధానం వస్తుంది. పనిచెయ్యలేని రాష్ట్రస్థాయి సంఘాల్లో నాయకత్వానికి ఆరాటం,పోరాటం తప్ప ఏమీ లేదు. తెలుగు వారి ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్రస్థాయి సంఘం ఒక్కటే వుండేది. వారికి ఎవరూ పోటీలేదు. వారు రాష్ట్రరాజధానిలో కనీసం కార్యాలయం కోసం స్థలం కానీ,బిల్డింగ్ గానీ నిర్మించలేకపోయారు. సంఘం తరుపున చెప్పుకోదగ్గ శాశ్వతమైన ఒక్క పనీ చేయలేకపోయారు. ఒక్క **"బ్రహ్మగర్జన"** తప్ప.

స్థానికంగా వున్న బ్రాహ్మణ సంఘాలే రాష్ట్రసంఘాలకంటే ఆ సామాజిక వర్గానికి న్యాయం చేకూర్చుతున్నాయి. స్కాలర్‌షిప్‌లు,శంకరజయంతి,ఉగాది పంచాగశ్రవణం ఇతరత్రా చేయగలుగుతున్నారు. రాష్ట్రసంఘాలు ఇపుడు వారి మనుగడకోసం జిల్లాలో కొందరు సభ్యులను తీసుకొని విచ్చలవిడిగా పదవుల పందారం చేసుకోని, అక్కడక్కడ సభలు,సమావేశాలు జరుపుకుంటున్నాయి. వీటికి ఆ లోకల్ సంఘావారిచేత బ్యానర్లు,పబ్లిసిటీ చేయించుకొని,సన్మానాలను చేయించుకుంటున్నారు.

రాష్ట్రస్థాయిలో బ్రాహ్మణుల సమస్యలపై ఏమైనా పోరాడుతున్నారంటే అదీలేదు. బ్రాహ్మణ సామాజికవర్గంలో **"మేమున్నామన్న"** ఆసరా ఇచ్చే దిక్కులేదు. బ్రాహ్మణులపై లేదా అర్చకుల పై దాడులు జరిగినా,మనవారి ఆస్తులు అన్యాక్రాంతమైతే మనవైపు నిలబడే రాష్ట్రస్థాయి బ్రాహ్మణ నాయకుడు పేరు ఒకటి చెప్పలేం. ఆంధ్రప్రదేశ్ రాజధానిలో భాగమైన విజయవాడలో సుమారు మూడు దశాబ్దాలుగా ఆబ్దికాలు పెట్టుకొనేందుకు భవన సదుపాయం వుంటే, దాన్ని ఇటీవల కొందరు అన్యకులస్థులు ఆ భవనంలో **"ఆబ్దికాలు"**వంటి కార్యక్రమాలు జరపడానికి వీలు లేదని వారిపై దౌర్జన్యంచేస్తే స్థానికంగా వున్న జాతీయ,రాష్ట్రనాయకులను సంబంధికులను కలిస్తే,వారికి ఆసరాగా నిలబడక, ఇంకోచోటికి మార్చుకోండని వీరికే సలహా ఇచ్చిన మహానాయకులు మనకున్నారంటే సిగ్గుపడక తప్పదు. ఇలాంటి సందర్భాలలో మనకు రాష్ట్ర,జాతీయ సంఘాలు,నాయకులు మనకు అవసరమంటారా.? ఒక్కసారి ఆలోచించండి మహాశయా!



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham@gmail.com



# ఏప్రిల్ ,మే. నెలల పండుగలు, సెలవులు మరియు శుభముహూర్తాలు



**ఏప్రిల్ 2016**

8 వతేది ఉగాది
9వ తేది సౌభాగ్యశయన వ్రతం
10వ తేది గణేష గమన పూజ
11వ తేది లక్ష్మీ పంచమి.
12వ తేది స్కంధ పూజ యమునా జయంతి
13వతేది సూర్యపూజ మేషసంక్రమణము,అశ్వినీకార్తె
14వ తేది అశోకాష్టమి, అంబేద్కర్ జయంతి
15వ తేది శ్రీరామనవమి.
16వ తేది ధర్మరాజ దశమి.
17వ తేది దమన ఏకాదశి,మొహరం పీర్లపండుగ,రుక్మిణీపూజ
15వతేది వామన ద్వాదశి
16వ తేది మహావీర జయంతి,అనంగ త్రయోదశి.
20వతేది ఇంద్రపూజ
22వ తేదీ హనుమ విజయోత్సవం, చిత్రగుప్త వ్రతం
25వ తేదీ సంకష్టహర చతుర్థి.
27వతేది ధరణికార్తె. మత్స్య జయంతి.
30వతేదీ శుక్రమౌఢ్యమి ప్రారంభం.

**జూన్ 2016**

3వతేదిమాస శివరాత్రి,
7వతేది రంజాన్ నెల ప్రారంభం మృగశిర కార్తె
18వతేది శనిత్రయోదశి
23వతేది సంకష్టహరి చతుర్థి.

## ఏప్రిల్ 2016- చైత్రమాసం

ఏప్రిల్ 8వతేది - శుక్రవారం,శుక్లపాడ్యమి,అశ్వని నక్షత్రం మేషలగ్నం ఉద॥ 7.10ని॥లకు నూతన కార్యక్రమములు,విదేశీ ప్రయాణములు,వీసా దరకాస్తులకు,నూతన వస్త్ర ధారణ,వస్త్రము,యాత్రలకు,అన్న ప్రాశన,క్రయ,విక్రయములు

ఏప్రిల్8వతేది- మిధన లగ్నం ఉద॥ 10.14ని॥లకు అధికార్లను కలుసుకొనుట,నూతన కార్యాలయములు ప్రారంభించుట,విదేశీ ప్రయాణములు,వీసా దరకాస్తులకు,అన్న ప్రాశన,క్రయ,విక్రయములు మొదలగు దస్త్రములకు.

ఏప్రిల్ 8వతేది- తులా లగ్నం రాత్రి గం॥ 8.15ని॥లకు అధికార్లను కలుసుకొనుట,నూతన కార్లాయములు ప్రారంభం,విదేశి దరకాస్తు,వీసా దరకాస్తు,అన్న ప్రాశన,క్రయ,విక్రయములు,వస్త్రములకు.

ఏప్రిల్9వతేదీ- శనివారం,శుక్ల తదియ,భరణి, మిధున లగ్నం ఉద॥ 10.40ని॥లకు,దస్త్రం,నూతన వస్త్రధారణ క్రయ,విక్రయాదులు,

ఏప్రిల్ 11వతేది సోమవారం-శుక్ల పంచమి,రోహిణి,మేషలగ్నం,ఉద॥ 7.12ని॥లకు అక్షరాభ్యాసం,అన్న ప్రాశన, శంకుస్థాపన, దస్త్రములు,ఉపనయనము,క్రయవిక్రయములు,మిధున లగ్నం ఉద॥ 11.28ని॥లకు క్రయవిక్రయములు,దస్త్రం,

ఏప్రిల్ 15వతేది శుక్రవారం శుక్ల నవమి,పుష్యమి,మిధున లగ్నం ఉద॥ 9.45ని॥లకు,అక్షరాభ్యాసం, శంకుస్థాపన,నూతన కార్యాలయ ప్రారంభం,దస్త్రం,ఉపనయనం,గృహప్రవేశం,బోరులు ప్రారంభం

ఏప్రిల్ 16వతేది- శనివారం,శుక్ల దశమి,ఆశ్లేష,మిధున లగ్నం ఉద॥ 11.10ని॥లకు అన్న ప్రాశన,క్రయ విక్రయాలు,దస్త్రం.

**30 ఏప్రిల్ 2016 నుండిజులై 13వరకు శుక్రమౌఢ్యమి కలదు.**

**వివాహ,శంకుస్థాపన,గృహప్రవేశ ముహూర్తాలు లేవు.**

## జూన్ 2016 ఇతర ముహూర్తాలు

1వతేదీ బుధవారం,ఏకాదశి,రేవతి మిధున లగ్నం గం॥8.19ని॥లకు అన్నప్రాశన,సీమంతం ,క్రయవిక్రయా దులు.

8వతేదీబుధవారం,చవితి,పుణ్యమి,మిధునం,ఉ॥7.45ని॥లకు అన్నప్రాశన,సీమంతం,క్రయవిక్రయాలు.

10వతేది శుక్రవారం,షష్ఠి,మఖ్ఖా,మిధునం,ఉ॥7.41ని॥లకు అన్నప్రాశన,సీమంతం,క్రయవిక్రయాదులు.

10వతేదీ శుక్రవారం,షష్ఠి,మఖ్ఖా,తులా,సా॥4.10ని॥లకు క్రయవిక్రయాదులు,దస్త్రం,ఉయ్యాలలో వేయుట.

13వతేది సోమవారం నవమి,ఉత్తర,మిధునం,ఉ॥7.25ని॥లకు అన్నప్రాశన.సీమంతం,క్రయవిక్రయాదులు.

15వతేది బుధవారవ,ఏకాదశి,చిత్తా,తుల,సా॥4.08ని॥7లకు ఉయ్యాలలో వేయుట.

16వతేది గురువారం,ఏకాదశి,స్వాతి,కర్కాటక,ఉ॥8.08ని॥లకు అన్నప్రాశన,సీమంతం,దస్త్రం, క్రయవిక్రయాలు.

20వతేది సోమవారం పౌర్ణమి,మూల,సింహ,ఉ॥11.04ని॥లకు వ్యవసాయ పనులకు,అన్నప్రాశన, సీమంతం, క్రయవిక్రయాదులు,ఉయ్యాలలో వేయుట.

22వతేది బుధవారం,విదియ,ఉత్తరాషాడ,సింహ,ఉ॥10.58ని॥లకు అన్నప్రాశన,సీమంతం,ఉయ్యాలలో వేయుట,క్రయ విక్రయాదులు.


24వతేది శుక్రవారం,చవితి,ధనిష్ఠా,సింహ,ఉ॥10.50ని॥లకు అన్నప్రాశన,మధ్యాహ్నం,గం॥12.20ని॥లకు సీమంతం,క్రయవిక్ర యాదులు,ఉయ్యాలలో వేయుట,మధ్యాహ్నం గం॥3.15ని॥లక క్రయవిక్రయాదులు,ఉ య్యాలలో వేయుట.

27వతేది సోమవారం,బహుళ సప్తమి,ఉత్తరాభాద్ర,సింహ,ఉ॥10.38ని॥లకు అన్నప్రాశన,సీమంతం, క్రయవిక్రయాదులు.మధ్యాహ్నం గం॥12.10,క్రయవిక్రయాదులు.

29వతేది బుధవారం,నవమి,అశ్వని,సింహ,ఉద॥10.34ని॥లకు అన్నప్రాశన,సీమంతం,క్రయవిక్రయాదులు. మధ్యానం.గం॥ 2.57ని॥ లకు ఉయ్యాలలో వేయుట,క్రయవిక్రయాదులు.

**నిత్యాన్నదాన సత్రాల సమాచారం ఇవ్వండి! ప్రచురిస్తాం!**

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాలోని పుణ్యక్షేత్రాల్లో వున్న బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రాల వివరాలు,చిరునామా,సెల్ నెంబరు అధ్యక్ష,కార్యదర్శుల వివరాలు తెలపండి.మీ పేరుతో సేకరణగా ప్రచురిస్తాం. -యజ్ఞోపవీతం,డస్క్



# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ పథకాలపై విశ్లేషణ

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పోరేషన్ వారు విద్యార్థులకు స్కాలర్‌షిప్ భారతి పథకం,చాణిక్య పథక బ్రాహ్మణ నిరుద్యోగులకు వ్యాపారం పెట్టుకొనుటకు మరియు పరిశ్రమలను నెలకొల్పుటకు ఏర్పాటు చేసిన పథకం,కశ్యప పథకం-నిరుపేదలైన బ్రాహ్మణ వృద్ధుల కు నెలకు భృతి అందించే పథకం,చరక పథకం-50సంవత్సరాలు నిండిన పేద వృద్ధులకు వైద్య సదుపాయం కల్గించే పథకం ఇలా పథకాలు మంచి ఉద్దేశ్యంతో కార్పోరేషన్‌వారు ప్రారంభించారు. అయితే ఈ పథకాలు ఎక్కువ మంది వినియోగించుకొనేందుకు తగిన పబ్లిసిటీ(ప్రచారం) లేదు. ఈపథకాలు అందరికీ తెలిసేటప్పటికే పథకాల గడువు పూర్తవుతుంది. అంతే కాదు నియమనింబంధనలు ఫ్రేమ్ చేయడంలో కొన్ని లోపాలు వున్నాయి.

స్కాలర్‌షిప్‌ల విషయంలో ఫీజురీయింబర్స్ మెంటు తీసుకునేవారికి లేదన్నారు. అయితే ఈ నిబంధనలు సడలిస్తేకానీ తగినన్ని దరకాస్తులు రాలేదు. అంతేకాదు వెబ్‌సైట్ ఆంగ్లంలో వుండడం గ్రామీణ స్థాయిలో అర్చకత్వం,పురోహితం చేసుకొనేవారికి అవగాహన లేకపోవడంతో చాలామంది ఇబ్బందే పడ్డారు.అదే తెలుగులో వెబ్‌సైట్ వుంటే అందరికీ బాగా అర్థమయ్యేది.ఇంటర్‌నెట్ సెంటర్ వారికీ తగినంత అవగాహన లేకపోవడంతో వారు కొన్ని సర్టిఫికెట్లు సబ్‌మిట్ చేసి,మరికొన్ని సబ్‌మిట్ చేయకపోవడంతో,కార్పోరేషన్ వారు సింపుల్‌గా ఫలానా సర్టిఫికెట్లు సబ్‌మిట్ చేయండి మెసేజ్ ఇచ్చారు. అవి తీసుకొని ఇంటర్‌నెట్ సెంటర్లకు వెళితే అవి తీసుకోలేదు. పోనీ మరోసారి రిజిస్ట్రేషన్ చేద్దామనుకొని రిజిస్ట్రేషన్‌కు వెళితే మీరు ఆల్‌రెడి రిజిస్ట్రేషన్ చేశారు,అని రిజక్ట్ అయ్యింది.ఇలా చాలా మంది విద్యార్థులు నిరాశకుగురయ్యారు.ఆఫీసుల్యాండు ఫోన్ చేస్తే ఎప్పుడూ ఎంగేజ్ అని వస్తుందని పలువురు విద్యార్థులు వాపోయారు. దరకాస్తుచేసినవారిలో ఇలా నిరాశకు గురయినవారిలో 5నుండి 10శాంతం మంది వున్నారు. వీరికి తగిన వివరణతోపాటు,వారికి గత ఆర్థిక సంవత్సరం స్కాలర్‌షిప్‌లు అందేలా చూడాలి. ఆ దరకాస్తుదారులు వారు సబ్‌మిట్ చేయాల్సిన సర్టిఫికెట్లను రిజిస్టర్‌పోస్ట్‌ద్వారా పంపమని వారికి న్యాయం జరిగేలా చూడాలి.

ఇక **వశిష్ట,ద్రోణాచార్య పథకాల** ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చే విషయంలో కూడా తగిన ప్రచారం జరగడంలేదు. నిరుద్యోగి ఉద్యోగం కోసం సిటీలో ఉద్యోగాల కోసం చెప్పులరిగేలా తిరుగుతుంటాడు. లేదా వారి స్వస్థలంలో వుండడం సహజంగా జరుగుతుంది.వారి వరకు ఈ శిక్షణ వున్నట్లు తెలిసేలోగా గడువు తేదీ ముగిసిపోతున్నది.పలు ప్రాంతాల్లో శిక్షణ అని ప్రకటించిన తర్వాత,తక్కువమందే అప్లయ్‌చేశారని, అన్నీ కూడా అమలాపురం ఒక్క కేంద్రంలో శిక్షణ అని తెలియజేశారు. అమలాపురం అందరూ పోలేక (ఆర్థిక ఇబ్బందులు) మానుకోవలసిన పరిస్థితి ఏర్పడింది.

**చాణిక్య పథకం**లో వున్న నియమనింబంధనలు చూడండి - వెయ్యికోట్ల రూపాయలు మంజూరుచేయబడ్డ కాపు కార్పొరేషన్‌వారి నియమనింబంధనలు చూడండి. (ఒకే ఒక్క తెల్లకాగితంలో అత్యవసరమైన వివరాలుమాత్రమే కోరారు). కానీ మన కార్పోరేషన్‌వారు నిరుద్యోగులైన బ్రాహ్మణులకు ఉపాధి కోసం ఏర్పాటు చేయబడింది.అయితే ఈ నియమనింబంధనలు చూస్తే కొత్తగా ఈ కార్పోరేషన్ స్కీముద్వారా లబ్ది పొందేలా లేదు. ఆల్‌రెడీ వ్యాపారం చేస్తున్న వారికి వినియోగపడడానికి అన్నట్లు వుంది.కొత్తగా వ్యాపారం మొదలెట్టేవారికి ఫరమ్ రిజిస్ట్రేషన్ ఎలా వుంటుంది? 3ఏళ్ళపాటు ఆడిటర్ బ్యాలెన్స్‌షీట్లు,6నెలల బ్యాంకు లావాదేవీల జిరాక్స్ కాఫీ కావాలి. ఇవన్నీ కావాలంటే కొత్తగా వ్యాపారం చేసేవారికి ఎలా వస్తాయి? అంతేకాదు పెట్టుబడిలో సగం పైకం కార్పోరేషన్ ఇస్తామన్నారు. మిగతా పైకం జాతీయ బ్యాంకుల ద్వారా ఋణం ఇప్పించాల్సింది పోయి,కార్పోరేషన్ ద్వారా పైకం తీసుకొనేవాడే మిగతా పైకం ఎలా పెట్టుకోగలడు? వారికి అంత ఆర్థిక స్థోమత వుంటే వారే తల తాకట్టుపెట్టి బయటవారివద్ద అప్పుతీసుకొని వ్యాపారం చేయవచ్చుగదా.కాపు కార్పోరేషన్ జాతీయబ్యాంకుల ద్వారా ఋణం ఇప్పిస్తున్నాయి. మనం ఇలా ఎందుకు చేయలేకపోతున్నామో చూచి,ఆలోచించి వెసులు బాటు చేయాలి. **ఇంకో విషయం**-పి.జి చదువు చదివిన వారికే మొదట ప్రాధాన్యం అన్నారు.తర్వాత డిగ్రి, ఆతర్వాత ఇంటర్,టెన్త్ ఇలా చదువుతో లింక్ పెట్టారు. మనవారు దేవాలయాలు,పురోహితం నమ్ముకుని ఎక్కువ చదువు చదువు కోలేని వారే ఎక్కువ మంది ఉన్నారు. వారికి ఉపాధి కోసం ఈపథకం వినియోగపడాలి.ప్రతి పథకానికిఐ.ఏ.యస్/ఐ.పి.యస్/ఐ.యఫ్. యస్/ఐ.ఆర్.యస్ ఇలా రిటైర్ అయిన వారిలో ఒకరి ధృవీకరణ కోరడం ఇబ్బందికరమైన నిబంధన.

**మిగతా ప్రక్క పేజీలో . . .**

7వ పేజీ తరువాయి . . .

**కశ్యప పథకం:** ఈపథకం క్రింద 60సంవత్సరాలు నిండిన వారకి ఆహారం,షెల్టర్ కోసం అని నిర్దేశించారు. అయితే కార్పోరేషన్‌వారు నెలకు రూ.వెయ్యి ఆర్థిక సహాయం అందిస్తారు. ఒకే ఇంటిలో భార్యాభర్తలకు కూడా వర్తింపచేస్తారు.కానీ ఇది చాలా చిన్నమొత్తం. కనీసం ఒక మనిషికి రూ.3నుండి రూ.5వేల రూపాయలు అందజేస్తే ఏ ఆసరాలేనివారికి కార్పోరేషన్ మంచి అండ ఇచ్చి నట్లవుతుంది. **ఈపథకం మార్చి31తో గడువు పూర్త య్యింది. అయితే తిరిగి ఈ పథకాన్ని జూన్ 30వరకు గడువును పొడిగించారు.**

**చరక పథకం:** ఈపథకం క్రింద 50సంవత్సరాల పైబడి వయస్సు వున్నవారందరికీ వర్తింపచేయాలని కార్పోరేషన్ భావిస్తుంది. వైద్యసహాయం నిమిత్తం ఇన్సూరెన్సు అవకాశం కల్పిస్తారు. ఈ ఇన్సూరెన్సు పొందే వారందరూ రూ.2.50లక్షల వరకు వైద్యసహాయం పొందేందుకు అవకాశం ఏర్పడుతుంది.

**భార్గవ పథకం:** ఈ పథకం ద్వారా అపరకర్మల భవనాలకు,సామాజిక భవననిర్మాణాలకు 50శాతం నిధులు ఇవ్వాలని భావిస్తున్నారు. వీటికి నియమ నిబంధనలు సడలించాల్సివుంది. భవనాలు నిర్మించబడే స్థలం తాలూకా రిజిస్టర్ డాక్యుమెంట్లు వుండాలని కోరడం జరుగుతున్నది.కానీ ప్రభుత్వ పరంగా ఇచ్చిన వాటికి ఎలాంటి డాక్యుమెంట్లు వుండవు. రెవిన్యూ రికార్డులలో వారు ఫలానావాటికోసం నిర్దేశించినట్లు అడంగళ్ళులో కూడా నమోదు చేయబడినవారికి కన్‌సిడర్ చేయాల్సి వుంది.

**కల్చర్:**హిందూ సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించేందుకు,ఆధ్యాత్మికతకు చెందిన,వేద సభలు,సమావేశాలు.ముఖ్యంగా బ్రాహ్మణ యువతకు సాంప్రదాయ బద్ధమైన విలువలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు వంటివి దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ సహకారాలతో నిర్వహించుటకు నిర్దేశించబడింది.ప్రఖ్యాతి చెందిన పురాణ ప్రవచకులతో మీ ప్రాంతాల్లో కార్యక్రమం ఏర్పాటుచేసిన ఆ కార్యక్రమానిక అయ్యేఖర్చును కార్పోరేషన్ భరిస్తుంది. అంటే బడ్జెట్ వివరాలు తెలపాలి. అయితే ముందుగా కార్పోరేషన్ వారి ఆమోదంతో కార్యక్రమం ఏర్పాటు చేసుకోవాలి.

సుధామ,అక్షయ వంటి పథకాలు రాష్ట్రంలోవున్న స్థితిగల బ్రాహ్మణుల నుండి విరాళాలు సేకరించి, తద్వారా ఆ నిధులను దాతల కోరిన రీతిన బ్రాహ్మణులకు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు వినియోగిస్తారు.

**ఇప్పటి వరకు ప్రవేశపెట్టిన కార్పోరేషన్ పథకాల్లో స్కాలర్‌షిప్‌ల పథకం పూర్తిగా కాకపోయినా చిన్న చిన్న లోటుపాట్లు ఉన్నా నూటికి 60నుండి 80మంది అర్హులైన బ్రాహ్మణ విద్యార్థులు వినియోగించుకున్నారనే చెప్పాలి.** మిగతావారు తగిన సమాచారం సకాలంలో తెలియక,అప్‌లోడ్ చేయడంలో పొరపాట్ల వల్ల,తిరిగి అప్‌లోడ్‌కు అవకాశంలేక టెక్నికల్‌గా ఇబ్బందులకు గురయినవారు కొందరు,వచ్చే విద్యాసంవత్సరంలో సమర్థవంతంగా వినియోగపడుటకు జూన్‌కు ముందుగానే బ్రాహ్మణ పత్రికల ద్వారా, కరపత్రాల ద్వారా,వాట్సప్,ఈ.మైల్‌ల ద్వారా ప్రచారం చేయాలి. ప్రతిజిల్లా, రెవిన్యూడివిజన్ కార్యాలయాలకు సమాచారం వారి కార్యాలయాల ముందు డిస్‌ప్లే చేసేలా చూడాలి.

**<u>కార్పోరేషన్ ఇంకా సమర్ధవంతమైన పథకాలు ఏర్పాటు చేయాలి</u>**

**1.**బ్రాహ్మణ యువతకు (మగపిల్లలకు) సంధ్యావందనం ప్రతిమండలంలో కనీసం పదిమందికి ఒక గురువును ఏర్పాటు చేసి వారికి నామినల్ గౌరవవేతనంతో ఏర్పాటు చేయాలి.పదిమంది యువకులకు నేర్పించినట్లు ఫోటో మరియు వారు శిక్షణపొందినట్లు కార్పోరేషన్‌ద్వారా సర్టిఫికెట్లు జారీచేయాలి.

**2.**రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారు వేదపాఠశాలు నెలకొల్పినవారికి అధ్యాపకులను నియమించడం జరుగుతుంది. వేదంను 8నుండి 12సంవత్సరాలు నేర్చుకోవాలి. అదే స్మార్తం అయితే కేవలం 2సంవత్సరాల్లో కోర్సు మొత్తం నేర్చుకోవచ్చు. బ్రతుకుదెరువు స్వయంగా చూసుకోవచ్చు.బ్రాహ్మణ కార్పో రేషన్ ద్వారా బ్రాహ్మణ పురోహిత్యం వృద్ధిచెందేందుకు కృషిచేయాలి. కనీసం జిల్లాకి ఒకటి ప్రస్తుతం ఒక స్మార్త పాఠశాలను ఏర్పాటు చేయాలి. ఉచిత వసతి,భోజనం.విద్యార్థి రెండేళ్ళు పూర్తి చేస్తే వారికి సర్టిఫికెట్,నెలకు రూ.కనీసం రూ.వెయ్యి స్టయిఫెండ్‌గా ఇవ్వాలి. ఉచిత వసతి,భోజన సదుపాయం కల్గించేవారికి స్మార్తం చెప్పే గురువును కార్పోరేషన్ నియమించేలా చూడాలి. వారిజీతభత్యాలను కార్పోరేషన్ భరించేలా చేడాలి.ఇది మన బ్రాహ్మణత్వం వృద్ధికి అత్యవసరమైన కార్యక్రమం.

**3.**పదవ తరగతి,ఇంటర్,డిగ్రీస్థాయిలో సదాచారాలపై సెమినార్‌లు విస్తృతంగా వ్యకృత్వ,వ్యాసరచన పోటీలు నిర్వహించాలి. 1నుండి

**మిగతా ప్రక్క పేజీలో . . .**

8వ పేజీ తరువాయి . . .

10వతరగతి చదువు విద్యార్థులకు (బ్రాహ్మణులకు) మంత్ర పుష్పం, విష్ణుసహస్రనామం,లలితా సహస్రనామం, భగవద్గీత ఒక కాండ శ్లోకాలపై పోటీలు జరిపి,చిన్నపిల్లల స్థాయిలోనే వారికి ఆధ్యాత్మిక,సాంప్రదాయాలపై మక్కువ ఏర్పడేందుకు కార్పోరేషన్ కృషిచేయాలి.

**4**. వేదం చదువుకొని ఆదరణకు కరువైన వృద్ధులకు కార్పోరేషన్ వారు వారి విద్యార్హత (ఘనాపాఠి) బట్టి నెలకు రూ.5 వేల నుండి రూ.10వేల రూపాయలు ఇచ్చి వారికి సముచితమైన గౌరవం లభించేలా చూడాలి.

**5.** వివిధ విద్యార్హతలు,వివిధహోదాలతో రిటైర్డ్ అయిన వారిని బ్రాహ్మణ కార్పోరేషన్ వినియోగించుకోవాలి. వారిని సేవా దృక్పథంవైపు నడిపేందుకు వారికి ప్రోత్సాహకంగా సన్మానాలు,గుర్తింపు సర్టిఫికెట్లు ఇవ్వాలి. ఐ.ఏ.యస్/ఐ.పి. యస్/ఐ.యఫ్.యస్/ఐ.ఆర్.యస్ ఇలా రిటైర్ అయినవారు లెక్చరర్లు,ప్రొఫెసర్లుగా పనిచేసి రిటైర్డ్ అయినవారిని నేటి యువతకు కోచింగ్ ఇచ్చేలా వారి జాబితాను సేకరించి వినియోగించుకోవాలి.

**6.**బ్రాహ్మణ **యువతులకు:** ప్రత్యేకంగా వీరికి తగు సాంప్రదాయాల కట్టుబాట్లపై ప్రఖ్యాత ప్రవచకులచే ప్రతి మూడు నెలలకొకసారి పెద్ద పట్టణాలలో నిర్వహించాలి.బ్రాహ్మణ యువతులు ఎక్కువమంది అన్యకులస్తులు,అన్యమతస్థులవైపు ఆకర్షితులవుతున్నారు. కనుక కార్పోరేషన్ బ్రాహ్మణ యువతుల మైండ్‌సెట్ మన సాంప్రదాయాలు కట్టుబాట్లవైపు వుండేలా కృషిచేయాలి.

**7.**బ్రాహ్మణ యువకులకు ఇప్పుడు జటిలమమైన సమస్యను ఎదుర్కొంటున్నారు. వివాహం పెద్దసమస్య అయ్యింది. 35సంవత్సరాలకు మించితే ఇక వివాహం గురించి ఆలోచించే అవకాశంలేకుండా పోయింది.పురోహితులు,అర్చకులు, క్యాట్రింగ్ చేసేవారు ఆదాయం వేలాది రూపాయలు (సాఫ్ట్‌వేర్ వారి జీతాలకంటే ఎక్కువ) సంపాదిస్తున్నా, వారివైపు పదవ తరగతి చదువుకున్న అమ్మాయికూడా చూడని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయంపై కార్పోరేషన్ ప్రత్యేక ప్రోత్సాహానికి తగు పథకాలు ఏర్పాటు చేయాలి.

**8.**బ్రాహ్మణ జనాభా సర్వే జరిపిన తర్వాత బ్రాహ్మణులకోసం ప్రత్యేకంగా అర్హులైన నిరుపేదలైన వారికిఇళ్ళస్థలల పట్టాలు ఇచ్చేలా చూడాలి. హౌసింగ్‌కార్పోరేషన్‌వారి ద్వారా ఇళ్ళు నిర్మించుకునేందుకు ఋణసదుపాయం కలిగించాలి.

**9.**ప్రస్తుతం గుళ్ళల్లో అర్చకత్వం చేస్తున్న మరియు పురోహితం చేస్తున్న బ్రాహ్మణుల కోసం పూర్తిస్థాయిలో శిక్షణ అవసరం. చాలామంది చాలా ఊర్లలో అవసరార్థం అర్చకత్వం,పురోహితం చేస్తున్నవారు వున్నారు. వారికి పూర్తిగా తెలియదు. అలాంటి వారికి కార్పోరేషన్ వివిధస్థాయిల్లో శిక్షణ యివ్వాలి.

మాకు కార్పోరేషన్ వుంది అనేది కాకుండా మా కార్పోరేషన్ స్థాయిలో సేవచేసే కార్పోరేషన్ మరేది దేశంలోనే లేదని అనిపించేలా వుండాలని మాకోరిక. మేధావులు వున్నారు.ఒక్కసారి ఆలోచించండి.

**తెలుగుదేశం పార్టీ ఆంధ్రరాష్ట్రంలో అధికారం కైవసం చేసుకున్న తర్వాత దేశంలోనే మొట్టమొదటిసారిగా బ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటుచేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే.**

**రాజకీయప్రమేయం ఏమీ లేకుండా, ఎలాంటి శిఫారసులకు తావులేకుండా పారదర్శకంగా స్కాలర్‌షిప్‌లు,ఇతర స్కీములు నిర్వహిస్తున్న కార్పోరేషన్ వారిని తప్పక అభినందించాల్సిందే**. అయితే . . . ఇటీవల ఐ.వై.ఆర్.కృష్ణారావుగారు ఛైర్మన్‌గా నియమింపబడిన తర్వాత వారి స్వంతజిల్లాలోనే కేవలం తెలుగుదేశంపార్టీవారే సభావేదికపై ఆశీనులు కావడం ఇది రాజకీయ ప్రమేయమైన వేదికలా తయారయ్యింది .

ఇక ఆంధ్రరాష్ట్రంలో రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సంఘాలు కోకొల్లలు ఏర్పడ్డాయి.వారందరూ తమకే కార్పోరేషన్‌లో పలుకుబడి వున్నట్లుగా ఆయా రాష్ట్రసంఘాల బ్యానర్లు పెట్టుకొని ఆ పలుకుబడిని తమ పలుకుబడిగా వినియోగించుకొనే స్థితికి దిగజారుతున్నాయి.వాటి పట్ల కార్పోరేషన్ ఛైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్లు అప్రమత్తత వహించాలని సవినయంగా కోరుతున్నాం.**వారివల్ల కార్పోరేషన్‌కు చెడ్డపేరు వచ్చే అవకాశం వుంది.**

**మరో విషయంలో జాగ్రత్త పడాలి.**అన్ని పథకాలకు స్థానిక బ్రాహ్మణ సంఘాలతో ధృపత్రం పెట్టాలని కోరారు. కొన్ని బ్రాహ్మణ సంఘాల వారు తమ సంఘంలో సభ్యత్వం పేరుతో రూ.100నుండి రూ.500వరకు వసూలు చేస్తున్నారని **"యజ్ఞోపవీతం"**దృష్టికి వచ్చింది.ప్రభుత్వపరంగా రెవిన్యూ ఆర్.ఐ ధృవీకరణతో **"కులసర్టిఫికెట్"** సముచితమైనది.

**బడ్జెట్ కేటాయించిందే వినియోగించుకోలేని కార్పోరేషన్ మనది**

బ్రాహ్మణ కార్పోరేషన్‌కు రూ.500కోట్లు కేటాయించాలని చంద్రబాబు నాయుడుగారిని **"యజ్ఞోపవీతం"** విజ్ఞప్తి చేసింది.కానీ రెండేళ్ళ బడ్జెట్‌గా రూ.60కోట్లు కేటాయిస్తే ఒక ఏడాదిలో స్కాలర్‌షిప్‌లకు కేవలం రూ.16.75కోట్లు,బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీకి మళ్ళించింది రూ.20కోట్లు.కార్పోరేషన్ జీతభత్యాలు అన్నీ కలిపినా రూ.40కోట్ల రూపాయలు ఖర్చయ్యాయి.రూ.20కోట్లు మురిగాయి. అందుకు స్కాలర్‌షిప్ రెండవ విడత రూ.16.75ను కూడా విద్యార్థుల ఖాతాకు 2016 మార్చి లోగా జమచేయనున్నట్లు తెలిసింది.అపుడు మన నిధులు మురిగిపోకుండా కాపాడగలిగిన వారవుతాము.ఏదైనా ప్రస్తుతం వున్న పథకాలకు నియమనిబంధనలు సడలించి,ఎక్కువమంది వినియోగించుకొనేలా చూడాలని కార్పోరేషన్ పెద్దల్ని కోరుతున్నాం.

- ఓరుగంటి మల్లిక్, సంపాదకులు

# రాష్ట్రస్థాయిలో ఏర్పాటైన బ్రాహ్మణ సంఘాల వారు బ్రాహ్మణులకు ఏవిధంగా ఉపయోగపడ్డారో వెల్లడిచేయాలి.

**ఈ**పేజీపై హెడ్డింగ్ చదివి రాష్ట్రస్థాయి సంఘాలలో వివిధ హోదాలు పొందిన బ్రాహ్మణ నేతలు మమ్మల్ని తిట్టుకో వచ్చు. నిజంగా ఎవరికి వారు తమ గుండెపై చేయి వేసుకొని మనం మనతోటి కులస్థులకు ఈ రాష్ట్ర సంఘ పరంగా వినియో గింప పడ్డామో ఆలోచించండి. **అవునండి** అనక మానరు.

హోదాలకు ఉపయోగపడుతున్నాయే తప్ప, మనం ఒక్కటి సాధిచాం అనడానికి వీలులేదు. ఇటీవల కొందరు తమ వల్లే కార్పోరేషన్ వచ్చిందని చెబుతున్నారు. కార్పోరేషన్ స్కీములు తాము పెట్టినట్లే చెప్పుకొని వేదికలపై ఉపన్యసిస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసం.

బహుశా 1981 ప్రాంతంలో తణుకుకు చెందిన అడ్వకేట్ బంధకవి సీతారామాంజనేయులు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్యను ఏర్పాటుచేశారు. 1981కు ముందు ప్రాంతీయంగా తెలంగాణ, రాయలసీమ, సర్కారు ఇలా ప్రాంతాలవారిగా వున్న బ్రాహ్మణ సంఘాలను సమైక్యపరిచి రాజమండ్రిలో ఈ సంఘ స్థాపన చేశారు. వీరే ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్‌ను కూడా విశాఖపట్టణంలో స్థాపించారు. వీరు 12-1-91 సన్యాసం స్వీకరించారు. అనంతరం వీరు కుర్తాళంకు చెందిన శ్రీసిద్ధేశ్వరి పీఠం పీఠానికి 23-7-1991లో పీఠాధిపతి అయ్యారు. ఇంతటి మహానుభావుడు స్థాపించిన ఈ రాష్ట్రసమాఖ్య 2010 తర్వాత ఛిన్నాభిన్నమయ్యింది. అనంతరం 1990 ప్రాంతంలో గుంటూరుకు చెందిన ఆడిటర్ వద్దమాని ఉమా మహేశ్వరరావు అధ్యక్షులుగా వున్నప్పుడు రాష్ట్ర నలు మూలలా తిరిగి బీద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, వైద్యసహాయం అందించారు. వారి పదవీకాలంలోనే గాయత్రీసమాచారం అని పత్రికను ఆ తర్వాత **"ఆర్షధర్మం"** పేరుతో పత్రికను ప్రారం భించారు. సమాఖ్య కోశాధికారిగా వున్న గుంటూరుకు చెందిన సంజీవరావు ఆర్షధర్మంకు సంపాదకుడుగా వ్యవహరించారు. వీరు ఆరేళ్ళపాటు సమర్థవంతంగా రాష్ట్ర సమాఖ్యకు వన్నె తెచ్చారు. అనంతరం 2004 ప్రాంతంలో రాష్ట్ర సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా వున్న కోటశంకరశర్మ నేతృత్వంలో **"బ్రహ్మగర్జన"** ఘనంగా బ్రాహ్మణ ఐక్యతను చాటింది. శంకరశర్మ ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ సెక్రరీ జనరల్‌గా ఆతర్వాత అధ్యక్షులుగాను ఎన్నికయ్యారు. ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్ రెండువర్గాలుగా చీలింది,

మళ్ళీ రెండు సంఘాలను ఒక త్రాటిపై తెచ్చి ఒకే బ్యానర్‌తో శర్మఏ.ఐ.బి.యఫ్. చీఫ్ అడ్వజర్ కొత్త పోస్టురూపకల్పన చేసి దానిలో కొనసాగుతున్నారు. 2010కు పూర్వం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఖమ్మంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగగా నెల్లూరుకు చెందిన చంద్రమౌళి, గతంలో సమాఖ్య కోశాధికారిగా వున్న కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శిగా, శేషాచలం కోశాధికారిగా ఎన్నికయ్యారు. అయితే వీరు వారి పదవీకాలంలో ఏమీ చేయలేక పోయారు. కనీసం సకాలంలో ఎన్నికలు నిర్వహించలేకపోయారు. ఈలోగా తెలంగాణా విడిపోయింది. అడ్‌హాక్ కమిటీలు ఒకటికి రెండు వేసినా ఆంధ్రాలో ఎన్నికలు జరుగలేదు.

తెలంగాణా విడిపోయిన తర్వాత 13జిల్లాల ఆంధ్రాలో ఎన్నికల కోసం అడ్‌హాక్ కమిటీని శంకరశర్మ ఒంగోలులో వేసి దాన్ని నియమించిన వారికి తెలియకుండానే రద్దుచేసి, 2010లో తనకు అనుకూలమైన వారితో (సెలక్షన్) రాష్ట్ర సమాఖ్యను ప్రకటిం చారు. దీంతో రాష్ట్రంలో కుక్కలు చింపిన విస్తరిలా తయారయ్యింది. ఎవరికివారు రాష్ట్ర సంఘాల పేరుతో కార్యవర్గాలను ప్రకటించు కున్నారు. ఎవరూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కాబడినవారు కాదు. ఆయా సంఘం పెట్టుకోవాలను కున్న వారు వారికివారే హోదాలను ప్రకటించుకున్నారు. ఇలా రాష్ట్రంలో రాష్ట్రస్థాయిలో 10సంఘాలు ఏర్పడ్డాయి. ఇది సంక్షిప్తంగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య చరిత్ర. ఈ సంఘాలను ఒకచోట కూర్చోబెట్టి ఒకే కార్యవర్గం నిర్వహించే వ్యక్తి ఎవరూ లేరనే చెప్పాలి..

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య ఆవిర్భవించి 34సంవత్సరాలయ్యింది. హైదరాబాద్‌లో సమాఖ్యకు ఒక భవనం లేదా ఒక స్థలం కూడా ఏర్పాటు చేసుకోలేకపోయారు. పోనీ మరేం సాధించారు అంటే చెప్పుకోవడానికి ఒక్కటీ లేదు. రాష్ట్ర నాయకుల మని కొందరు వ్యక్తులు వ్యక్తిగతంగా ఎదిగారు. కొందరు ఈ లేబుల్‌తో దుర్వినియోగం చేస్తున్నవారు లేకపోలేదు.

ఇపుడు హోదాలతో సన్మానాలు జరుపుకుంటూ మామేదో సాధించినట్లుగా భావిస్తూ, వారికి వారు, మిగతా సంఘం వారిని మోసం చేస్తున్నారని భావించవలసివస్తున్నది.

- ఓరుగంటి మల్లిక్, సంపాదకులు

బ్రాహ్మణుడు సమాజానికి ఆదర్శవంతంగా వుండాలి.
అపుడే సమాజం మనల్ని గౌరవిస్తుంది.
- యజ్ఞోపవీతం

చందాదరులకు గమనిక: ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం" పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్. తెలపండి!

# మండలస్థాయిలోని ప్రతి సంఘం బలపడాలి

మండలస్థాయిలో వున్న ప్రతి బ్రాహ్మణ సంఘం బలపడాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. జిల్లా,రాష్ట్రస్థాయిలో మీ మండలానికి వచ్చే సహకారం శూన్యం. కాకపోతే మీకు జిల్లా,రాష్ట్రస్థాయి పదవులు వుండవు. ప్రస్థుతం మనకు రాష్ట్ర స్థాయిలో వున్న సంఘాలకు నాయకత్వం వహించేవారు ఎక్కువమంది నాయకులు గ్రామీణ లేదా పట్టణ సంఘానికి చెందిన ఏసంఘాలకు ప్రతినిధులుకాదు. వారికి మండలస్థాయిలో వున్న సమస్యలు ఏమీ తెలియవు. అందువలన ప్రతి మండలంలోని బ్రాహ్మణసంఘాల వారు సంఘ పటిష్టతలకు వారికి వారే కృషి చేయాలి.

ఇటీవల తాడేపల్లిగూడెంలో జిల్లా స్థాయి ఎన్నిక ప్రజాస్వామ్యబద్ధంగా (అన్ని మండలాలనుండి ఎన్నికకాబడిన అధ్యక్ష, కార్యదర్శులు హాజరై) కార్యవర్గం ఎన్నుకోబడింది. ఈ సంఘ అధ్యక్షులు తమకు ఏ రాష్ట్ర సంఘానికి అనుబంధం లేదని, ఎవరు పిలిచినా వారు పెట్టే సమావేశాలకు వెళ్తామని,వారు ప్రకటించే వాటికి తాము స్పంధించమని. రాష్ట్రంకంటే తమకు జిల్లా ముఖ్యమని బ్రాహ్మణుల ఐక్యత,వారి కష్టనష్టాలలో తాము భాగస్వామ్యం అవుతామని కొత్తగా ఎన్నిక కాబడిన జిల్లా అధ్యక్షులు ప్రకటిస్తూ,వార్షాప్ ద్వారా వీడియో సందేశం అందరికీ పంపారు. అంటే ఏ స్థాయిలో రాష్ట్రసంఘాలు వున్నాయో వారి మాటల్లో తేటతెల్ల మయ్యింది.

అందుకే మండలస్థాయి సంఘాల బలోపేతంతోపాటు బ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేసిన పథకాలను అవగాహన చేసుకొని ఇంటింటికి వెళ్ళి అర్హులైనవారికి ఆసరాగా నిలబడి జాతి అభ్యున్నతికి కృషిచేయాలని కోరుతున్నాము.

# దుర్గగుడి పూజారిపైదాడిపై స్పంధించిన విశాఖ స్వరూపానందేంద్ర స్వామి





విజయవాడ: దుర్గగుడి పూజారిపై దాడిచేసిన ఘటనలో మొట్టమొదటగా స్పంధించినది విశాఖ శారదాపీఠంకు చెందిన శ్రీస్వరూపానందేంద్ర స్వామి. స్వామి వారు స్వయంగా విజయవాడ దుర్గ గుడికి విచ్చేసి, విషయం తెలుసుకుని, అక్కడ ధర్నా చేస్తున్న పురోహితులకు సంఘీభావం తెలిపి,అనంతరం వైద్యశాలకు వెళ్లి గాయపడిన పూజారిని పరామర్శించి,వారి పీఠం తరుపున రూ. 10వేల రూపాయల ఆర్ధిక సహాయం అందజేయడం విశేషం. ఆతర్వాతే ప్రతి రాష్ట్రస్థాయి బ్రాహ్మణసంఘాలవారు పరామర్శలు చేశారు. ఈ ఘటనపై రాష్ట్ర నలుమూలలలా ఆందోళనలు,ధర్నాలు జరిగాయి. పూజారికి న్యాయం జరగాలని,ఈ.ఓను సస్పెండ్ చేయాలని కోరారు. అయితే ఆలశ్యంగా స్పంధించిన దేవాదాయశాఖ వారు ఈ.ఓను బదలీ చేసింది. మరో ఈ.ఓను ఇన్‌చార్జిగా నియమించి పరస్థితులను చక్క బెట్టింది.

## కాకి ముట్టుకుంటేనే పితృ దేవతలకు సద్గతి ఎందుకు?

ఎటువంటి వారినైనా సరే భయపెట్టి తనకు అనుగుణంగా మార్చుకునే వాడు రావణుడు. తనకంటికి నచ్చిన వస్తువు తనతోనే ఉండాలని కోరుకునే వాడు తన పని నెరవేరడం కోసం ఎన్ని మాట లైనా చెప్పగల మాయావి. చివరికి పంచభూతాలను సైతం గుపిట్లో పెట్టుకుని పాలించిన నియంత.

అలాంటి రావణుడు ఒకనాడు యమధర్మ రాజు మీద కోపంతో యముణ్ణి వధించడానికి వెళ్ళిపోయాడు ఆ క్షణంలో యముడు భయంతో ఏం చేయాలో తెలియక ఒక కాకిలో ప్రవేశించి ప్రాణం నిలుపుకున్నాడు. ఇలా తన ప్రాణాలు కాపాడినందుకు ప్రతిగా ఒక వరం ఇచ్చారు.

పితృ దేవతల కొరకు వదిలిన పిండాలను కాకి ముట్టు కుంటేనే పిత్రు దేవతలకు సద్గుతి కలుగుతుంది అని యముని వరం ఉన్న కారణంగా కాకి అంత ప్రాధాన్యత సంతరించుకుంది.

**(రామాయణం ఉత్తర కాండ నుండి)**

**'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే. జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావంతన వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.**






వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం

# ఆధ్యాత్మ రామాయణం




-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై,ప్రముఖాంధ్ర సంపాదకులు.

### మాయలేడి రాక



కొమ్ములు రత్నయముగను,గిట్టలు మణిఖచిత ములుగను, నేత్రములు నీల రత్నములుగను,మెరుములా మెరయు వదనముతో సీత యుండు వనమునందు మాయ లేడి తిరుగాడసాగెను.

రామచంద్రుడు రావణుని కుట్ర అంతయూ గ్రహించినవాడై సీతను సంబోధిస్తూ,మనోహరిణి జానకి రావణుడు నీ కడకు బిక్షుక రూపం దాల్చివచ్చును. కావున నీవు నీతో సమానమగు ఛాయను కుటీరమును వదలి నీవు అగ్నిలో ప్రవేశింపుము.నా యాజ్ఞానుసారము అందు ఒక సంవత్సర కాలం అదృశ్యరూపమున వుండును. అనంతరము నేను రావణుని సంహరించిన పిదప నన్ను నీవు పూర్వ రూపమున పొందగలవు అనిన రాముని మాటలు వినిన ఆమె మాయామయమగు సీతను అచట నిలిపి,తాను అగ్నిలో అంతర్ధానము చెందెను. అంతట మాయా సీత మాయామృగమును జూచి రాముని చెంతకేతెంచి, నగుమొముతో రామా! రత్న విభూతమైన ఆ బంగారు మృగమును చూడుడు. అది ఎంత అందంగా వుంటూ ఎన్నెన్ని వన్నెలు కురిపిస్తున్నదో, రామా! మీరీ సుందరమృగము నాకు క్రీడామృగము కావింతురు గాక అని అనంగానే రాముడు అట్లే అని,ధనుర్బాణములు తీసుకొని బయలు దేరుచూ,లక్ష్మణా నీవు నా ప్రాణ సమానమగు సీతను జాగ్రత్తగా రక్షించుచుండుము. ఈ వనమున ఎందరో భయంకరులగు రాక్షసులు సంచరించుచున్నారు. నీవీ సాధ్వీమణిని బహు జాగ్రత్తతో రక్షింపుము అనుటగని లక్ష్మణుడు అన్నా! రామా! ఈ మృగరూపము ధరించివాడు మారీచుడు అనుటలో ఏ విధమై సందేహము లేదు. ఎలాయనిన ఇటువంటి మృగము ఎచ్చటైనా యుండునా? అని అనెను.

లక్ష్మణా! ఇతడు మారీచుడే అయినచో తప్పక చంపితీరుదును. అట్లుగాక అది మృగమే అయినచో సీత ముచ్చట తీర్చుటకు పట్టి తెచ్చెదను అని గంతులేస్తూ పరిగెడుచూ పోవుచున్న మృగమును చూచి నేను ఇప్పుడే వెళ్ళి శీఘ్రముగా మృగమును కొని తెచ్చెదను. నీవు సీతను రక్షించుచూ, బహు జాగరూకుడై వుండవలెను అని ఆదేశించి, మృగమును వెంబడిస్తూ రాముడేగినాడు.


నిర్వికారుడు, సర్వవ్యాపకుడు, మాయకు అతీతుడైన శ్రీరాముడే ఒక సాధారణ మానవుని వలె ఆ మాయామృగమును వెంబడిస్తూ వెళ్ళడంలో భక్తవత్సులని గుణాలు సత్యమని తెలుస్తున్నవి. మారీచుడు కూడా భగవత్ స్వరూపుడై శ్రీరాముడి చేతుల్లోనే సంహరింపబడి స్వర్గ ధామము చేరవలెననెడు కోరికతో పరిపూర్ణమైన భక్తి మార్గమునే ఎన్నుకొని,మాయామృగరూపము ధరించి యున్నవాడు సర్వమూ ఎరింగిన భగవానుడు ఛాయాసీత ఆనందం కోసం మృగము వెంట పడడమేమి? అతడు పూర్ణకాముడు,ఆత్మజ్ఞుడు మాయామృగము ఒకసారి దగ్గరగుచూ,దేరెను. మరలా దూరం కొనిపోవుచూ, చాలా దూరం పోయిన అనంతరం రాముడు ఆ మృగము రాక్షసుడే గుర్తించి బాణము విసరెను. బాణము తగిలీ తగలగానే మారీచుడు **"హా! చచ్చితిని లక్ష్మణా! నన్ను వెంటనే రక్షించుము** అని ప్రాణములు విడచెను. అతడి ప్రాణములు ఓ తేజో రూపమున రామునిలో లీనమయ్యెను. ఇది దేవతలకు సహితము పరమాశ్చర్యము కలుగ చేసెను. మునిజన హంతకుడు,రాక్షసుడైననూ రామునిచే సంహరింపబడెనని తలంచిన నాడు కావున రామునిలో లీనమై ఉత్తమ గతిని పొందినాడు. ఆహా! భగవంతుడు ఎంతటి కరుణాహృదయుడు రాముని చూచుచూ మదిలో రామునినే తలచుచున్న మారీచుడు ఉత్తమగతినొందెనని దేవతలు తల పోసిరి. ఎంతటి పాపిఅయిననూ అంత్యకాలమున భగవంతుని తలచినవారికి పుణ్యమొసగు కరుణాచరితుడు రాముడని వారు ప్రశంసించుచూ దేవతు స్వర్గమున కేగిరి.

రాక్షసాదముడు మరణించుచూ, తన గొంతుతో లక్ష్మణా! చచ్చితిననెను అని రాముడు సందేహిస్తూ లక్ష్మణుడేది భావించెనో,సీత ఏమి అనుకొనెనో అని తలంచుచూ పర్ణకుటీరము వైపు బయలు దేరెను.

రాముడు భావించినట్లే సీత కూడా దుఖాతిశయముతో లక్ష్మణా! నీవు వెంటనే వెళ్ళుము. రాముడు రాక్షసులచే పీడింపబడునట్లుగా తోచుచున్నది. మీ అన్నగారి స్వరము వినలేదా? అని అడగంగనే దేవీ! ఇది రాముని మాటలు కావు. ఎవడో రాక్షసుడు మరణిస్తూ, అన్నగారి మాటలతో మాట్లాడి వున్నాడు. ఏ రాముడూ అగ్రహోదగ్రుడైన ముల్లోకములు నాశనము కాగలవో అట్టి దేవ వందితుడు ఇట్టి దీనాలాపములేల పలుకును. ఇది నిశ్చయముగా రాక్షస మాయే తల్లీ అనెను.

సీతాదేవికి లక్ష్మణుని మాటలు రుచించలేదు. కనుల వెంట నీరు కారుస్తూ కోపముతో లక్ష్మణుని చూచి,నీవు నీ సోదరుని ఆపదనే కోరుచున్నావా? చూడ చూడ రామనాశనము కోరునట్టుగా భరతుండే నిన్ను పంపెనా నేమి? రాముడు నశింపగా,నన్ను కొనిపోదలచితివా? చూడు నీవు వెళ్ళనిచో నేనిప్పుడే ప్రాణములను విడచెదను. తన భార్యను అపహరించెడివాడుగా నిన్ను ఎరుగడు. రామునితక్క అన్యునిగాని,నిన్ను గానీ, భరతుడ్ని గానీ నేను స్పృశించను అని సీత గుండెలు బాదుకొనుచూ రోధింప నారంభించెను. ఈ కర్ణ కఠోరవాక్కులను విని లక్ష్మణుడు అతి దు:ఖితుడౌతూ సీత ఆడిన మాటలకు మరింత చింతించుచూ, ఆమెను వన దేవతలకు అప్పగించి, కొండంత దు:ఖముతో మెల్ల మెల్లగా రాముని కడకు బయలు

**మిగతా వచ్చేసంచికలో . . .**






# మానవధర్మ చంద్రిక

- కీ॥శే॥గోపరాజు కోటిమల్ల వీరాంజనేయశర్మ, గుంటూరు.

**గత సంచిక తరువాయి**

**797.** పితృదేవతలు - శ్రాద్ధకర్మలు :

1.శ్రాద్ధం పెట్టేరోజున శ్రాద్ధకర్త, శ్రాద్ధం పెట్టించే బ్రాహ్మణుడు విధిగా బ్రహ్మచర్యం పాటించాలి.

2.శ్రాద్ధకార్యం రోజున వంకాయలుపయోగించరాదు.

3.శ్రాద్ధకర్మలో నల్లనువ్వులనే ఉపయోగించాలి.

4.ప్రాత:కాలం, సాయంకాలం, రాత్రివేళ, సంధ్యా సమయాల్లో శ్రాద్ధకర్మ పనికిరాదు.

పితృదేవతలను సంతృప్తి పరచడానికి, మనకు మంచి జరుగడానికి శ్రాద్ధకర్మలు శ్రద్ధతో విధిగా ఆచరించాలి. అప్పుడే పితృదేవతలు పుత్రులకు ఆయుష్షు, సంతానం, కీర్తి, స్వర్గం, వైభవం, సుఖాలు, ధనధాన్యాలు ప్రసాదిస్తారని **'గరుడ పురాణం'** చెపుతుంది.

**798.** మహర్నవమి నాడు దుర్గమ్మ వారిని ఎర్రటి పూలు, ఎర్ర కుంకుమలతో పూజించి గారెలు, పులిహోర, పరమాన్నం, పండ్లు నైవేద్యంగా సమర్పిస్తే ఎంతో ఫలితాన్ని పొందుతారు.

**799.** కాలసర్పదోషం, ఏలిననాటిశని, కుజదోషం, ధననష్టం తొలగి, ధనవృద్ధి కావాలంటే పాదరస శివలింగం దగ్గర మహామృత్యుం జయ మంత్రము యధాశక్తిగా జపిస్తే త్వరగా సుఖశాంతులు కల్గును.

**800.** గృహదోష ప్రభావం గమనించండి - ఆర్థిక సమస్యలకు, నష్టాలకు, ఆస్తులకు సంబంధించి కష్టనష్టాలకు కారణమైన దోషాల ప్రభావం - 9సం॥లు., గృహ యజమానిని పీడించే దోషాలు - 6 సం॥లు, పిల్లలకు కీడు కల్గించే దోషాలు -4సం॥లు, 10సం॥లు పైబడిన పాతయిండ్లకు వాస్తుదోషాలు వర్తించవు.

**801.** సర్వేపి సుఖినస్సంతు - అంతా సుఖంగానూ ఉండాలి.

సర్వేస్సంతు నిరామయా: - అంతా ఆరోగ్యంగా వుండాలి.

సర్వేభద్రాణి పశ్యంతు - అంతా శుభాలను దర్శించాలి.

మాకశ్చిద్దు: ఖభాగ్భవేత్ - ఏ ఒకరూ దు:ఖంతో నుండరాదు.

ఓమ్ శాంతి: శాంతి: శాంతి:

సమాప్తం.


శ్రీలక్ష్మీమదనందనంత్రిపసన్న:



**శ్రీ అనంతపద్మనాభ టూర్స్ & ట్రావెల్స్,**

**ఉత్తరభారత (కాశీ,బదరి) యాత్ర** - తేదీ 2-5-2016 నుండి 28-5-2016 వరకు

**ప్రతి నిత్యం దేవతార్చన, మడితో తీర్థ ప్రసాదము, 2 టీ/కాఫీ, రాత్రి ఉపాహారము, వసతి సౌకర్యము, బస్సు, రైలు, యాత్రికుల లగేజి కూలి చార్జీలు కలిపి.**

**యాత్రాస్థలములు:** పూరిజగన్నాథ్, కోణార్క్, సాక్షిగోపాల్, భువనేశ్వర్, గయ, కాశి, అలహాబాద్ (ప్రయాగ), అయోధ్య, నైమిశారణ్యము, హరిద్వార్, ఋషికేష్, ఢిల్లీ, ఆగ్రా, మధురా, బృందావన్, అజ్మీర్, పుష్కర్, మాతృగయా, సోమనాథ్, ద్వారకా, బేడిద్వారకా, నాగనాథ్, అహ్మదాబాద్ మొ॥ **సీటు ఒక్కింటికి చార్జీ రూ.18,700/-**

**సీటు ఒక్కింటికి ముందుగా రూ.3000/- చెల్లించి మీ బెర్తు రిజర్వు చేయించుకోగలరు.** కేదార్‌నాథ్ వెళ్ళుటకు ఏర్పాటు చేయబడును. వాటి చార్జీలు అదనం. **వ్యవస్థాపకులు:- డి.విజయేంద్ర చార్య, ప్లాట్‌నెం.12, రోడ్‌నెం.4, ఆనంద్‌నగర్, బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్, సెల్:09440702447, 9866305191**

**సూచన: నేపాల్ (ముక్తినాథ్), వైష్ణవీదేవి యాత్ర ఏప్రిల్ 11 నుండి 15 రోజుల యాత్ర కలదు. సీటు ఒక్కింటికి చార్జీ రూ.14,500/-**

ఏప్రిల్ 15వతేదీన
శ్రీరామనవమి సందర్భంగా . .

# ఒంటిమిట్ట రామాలయం





ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో నెలకొన్న ఒంటిమిట్ట రామాలయం ఎంతో పురాణ,చారిత్రకత కలిగివున్నది. 16వ శతాబ్దం లో చోళ మరియు విజయనగర రాజులు ఈ ఆలయం నిర్మించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. శాంధార ఆర్డర్‌లో ఈ ఆలయం నిర్మించబ డింది. కడపకు 25కిలోమీటర్ల దూరంలో రాజం పేటకు దగ్గరలో ఈ ఆలయం వుంది.

ఈ ఆలయాన్ని ఏకశిలా నగరమని పేరు ప్రఖ్యాతి గలదు. ప్రపంచంలో హనుమంతుడు లేని ఆలయం ఇదొక్కటే. ఆలయ ముఖద్వారం ఎత్తు సుమారు 160 అడుగులు. 32శిలా స్థంభాలతో రంగమంటపం నిర్మించబడింది. గోపురాలు చోళపద్దతి లో నిర్మించినా,రంగమంటపం విజయనగర శిల్పాలను పోలి ఉంటాయి. ఈ ఆలయాన్ని మూడు దశలుగా నిర్మించారు. పొత్తపి చోళులు,విజయనగర రాజులు,, మట్టిరాజులు నిర్మించారని పురావస్తుశాఖవారు తెలిపారు. మృకుండ మహర్షి,శృంగి మహర్షి యోగరక్షణ చేయాల్సిందిగా రాముని ప్రార్ధించగా రాముడు,సీతాలక్ష్మణులతో కూడి యోగరక్షణ చేశాడని,అందుకు ప్రతిగా మృకుండ మహర్షి, శృంగి మహర్షి సీతారామలక్ష్మణుల విగ్రహాలను ఏకశిలగా చెక్కించారని,జాంబవంతుతు ఈ ఏకశిలా విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ చేశారని స్థల పురాణం చెబుతుంది.

**ఒంటమిట్ట పేరు ఎలా వచ్చింది?**

కిష్కింధకాండ రామాయణంలో ఏడు ఖండాల్లో ఒకటి ఒంటిమిట్టలో జరిగింది. ఒంటుడు మరియు మిట్టుడు అను ఇద్దరు ఈ దేవాలయాన్ని ఒక రోజునే ఒకేశిలతో నిర్మించారు.

సీతారాముల కళ్యాణం ఒంటిమిట్టలో రాత్రిపూట జరగడం విశేషం.

2015జులై 29వ తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఆలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థాన నిర్వహణ క్రిందికి తెచ్చింది.

---

## ఈ రోజుల్లో ఉద్యోగం తర్వాత యువతను ప్రధానంగా బాధిస్తున్న సమస్య వివాహం

చాలామందికి అన్నిరకాల అర్హతలు వుండి వివాహం ఆలశ్యమవుతుంది. ఎన్ని సంబంధాలు చూసినా కుదరకపోవడం తల్లితండ్రులకు,పిల్లలకు ఇదొక పెద్ద సమస్యగా తయారవుతుంది. వివాహం ఆలశ్యమవడానికి **మొదటి కారణం** కుజదోషం. జాతకంలో కుజుడు 1,4,7,8 లేదా 12వ ఇంట్లో వుంటే కుజదోషం ఉన్నట్లు. కుజుడు అడ్డంకులను ఇచ్చే గ్రహం. అది ఒక్క వివాహమే కాదు. ప్రతి విషయంలో కూడా ఏదో ఒక విధంగా అడ్డుపడుతూ పైన చెప్పిన స్థానాల్లో కుజుడు వుండడంవల్ల వివాహం ఆలశ్యమవుతుంది. కుజుడు శనితో కలిసి వున్నా ,నీచ స్థానంలో వున్నా ,వక్రీకరించి వున్నా కూడా వివాహం ఆలశ్యమవడం జరుగుతుంది. **రెండవ కారణం:** శుక్రుడు. శుక్రుడు వివాహానికి,వైవాహిక జీవితానికి కారకుడు. జాతకంలో శుక్రుడు అనుకూలం లేకుంటే నీచస్థానంలో వున్న,కుజుడుతో కలిసి వున్నా 6వ ఇంట్లో వున్నా, రాహుకేతువులతో కలిసి వున్నా కూడా వివాహం ఆలశ్యమవుతుంది. **మూడవ కారణం:** సప్తమస్థానం చెడిపోవడమంటే సప్త స్థానానిపతి నీచంలో వుండడం లేదా పాపగ్రహాలతో కలిసి ఉండడం వలన కూడా వివాహం ఆలశ్యమవుతుంది. నాలుగవ కారణం: అష్టమ స్థానం చెడిపోవడం. అష్టమస్థానం మాంగల్యస్థానంగా చెప్పబడింది. ఈ భావాధిపతి నీచపట్టినా లేక పాపగ్రహాలతో కలిసి వున్నా వివాహం ఆలశ్యమవుతుంది. వివాహం అవడానికి ఈ గ్రహాలకు పరిహార క్రియలు అంటే జపహోమాదులు చేయించడం మంచిది. దీనివల్ల గ్రహదోష ప్రభావం తగ్గిపోయి వివాహానికి సంబంధించి అనుకూల ఫలితాలు ఏర్పడతాయి. వివాహం ఆలశ్యమవుతుందంటే చాలా మంది పగడం పెట్టుకోమని,లేదంటే కాళహస్తిలో పూజలు చేయించుకోమనొ బుతారు. ఇది ఏమాత్రం సరిఅయినది కాదు. కుజదోషానికి పగడం పరిహారం కాదు. అలాగే రాహుకేతు సంబంధ దోషానికి పరిహారంకాని కుజదోషానికి కాదు.

# మీరు చదవతగిన పుస్తకాలు!

శ్రీఓరుగంటి వేంకటరమణయ్య రచనలు:-

**మారికాపుర శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి చరిత్ర స్థలపురాణంతో..** రూ. 25/-

**శ్రీకాశీభట్ల సుబ్బరాయశర్మ రచనలు:-**

**ఓంకార విజ్ఞానము**

ఓంకారశక్తి వివరము రూ. 50/-

**పరకాయప్రవేశ విద్య**

మనిషి శరీరంలో పరకాయ ప్రవేశం ఎలా? రూ. 25/

**గీతా ప్రెస్‌వారి**

**సంధ్యోపాసవిధి** రూ. 25/-

**ఇతరములు:-**

**ఆరోగ్యభాగ్యంకోసం హోమియోపతి**

డా॥పరకాల రమణారావు రూ.30/

**యజుర్వేద సంధ్యావందనం పుస్తకం** రూ. 25/-

**యజుర్వేద సంధ్యావందన వి.సి.డి + సంధ్యావందన పుస్తకము** రూ. 130/-

ఈ పుస్తకాలు కావలసినవారు ఆ పుస్తకం వెలతో+ కొరియర్‌చార్జి రూ.30/- కలిపి పంపిన డి.టి.డి.సి.కొరియర్‌లో పంపగలం. ఇతర రాష్ట్రాల వారు మరియు గ్రామీణ ప్రాంతాల వారు పుస్తకం వెలతోపాటుఅదనంగా రూ.35/-లు పంపిన రిజిస్టర్ పార్శిల్ ద్వారా పంపగలము.

**వివరాలకు:-**

**యజ్ఞోపవీతం**
శివాలయం వీధి,
మార్కాపురం-523316,
ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్.
సెల్: 9966250595/9440458966



## సత్తెనపల్లిలో ఉచిత వైద్యశిబిరం

రక్తపోటు,షుగరు,గ్యాస్ వ్యాధి గ్రస్తులు సకాలంలో ఆహారం తీసుకోవాలని మేఘనా వైద్యశాల వైద్యులు భూసా కళ్యాణచక్రవర్తిరెడ్డి అన్నారు.పట్టణంలో సత్యధ్యానమందిర ఆవరణలో సత్తెనపల్లి బ్రాహ్మణ సేవా సంఘం, సత్యాధ్యాన మందిర కమిటీ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం ప్రారంభోత్సవ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు.సభకు సత్తెనపల్లి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గణపవరపు రంగారావు అధ్యక్షత వహించారు. డా॥కళ్యాణ చక్రవర్తి రెడ్డి మాట్లాడుతూ నిర్ణీత సమయానికి క్రమం తప్పకుండా ఆహారం తీసుకోవాలన్నారు.సభలో ప్రవసాంధ్రుడు బి.వి.యల్.యన్.రావు, ఎముల వైద్యులు భార్గవ ప్రసంగించారు. రోగులకు వైద్యులు వేదాంతం విజయకుమారు, వేదాంతం భార్గవనాథ్,దివి శ్రీనివాసాచార్యులు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.శిబిరంలో డా॥ వేదాంతం తిరుమల పురుషోత్తమాచార్యులు బి.పి.పరీక్షలు నిర్వహించారు.బ్రాహ్మణ సేవా సంఘ రాష్ట్రకార్యదర్శి కోనూరి సతీష్‌శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణసేవా సంఘాలు ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో శర్మ,పూర్ణచంద్రరావు,పిసపాటి గురుచరణ్ ప్రసాద్,భృగుభండ మల్లికార్జునరావు,దమ్మలపాటి గంగాధరావు,యం.రాధాకృష్ణ మూర్తి,గుండవరపు అమరనాథ్ పాల్గొన్నారు.

తెలుగు సంవత్సరాలలో 30వది దుర్మఖి నామ సంవత్సరం: ఈ సంవత్సరం కబుర్లు చెప్పుటేగాని కార్యశూరత్వము తక్కువ. ధన వ్యయము చేయుటకు జంకరు. తరచుగా ఆలోచనలు మార్చుకొను చుందురు.


**యజ్ఞోపవీతం చేతపట్టి బ్రాహ్మణుడిగా గర్వపడండి! బ్రాహ్మణ కార్పోరేషన్ సేవలను వినియోగించుకొని తలెత్తుకు జీవించండి!తోటి బ్రాహ్మణునికి సహాయపడండి!!**

*విద్యార్థుల కోసం:-*
*య:పఠతి లిఖతి పరిపృచ్ఛతి పండితా నుపాశ్రయతి*
*తస్యదివాకర కిరణై: నళినీదళ మివాకస్యతే బుద్ధి:*

**అర్థం=** చదువుల,వ్రాయుట,ప్రశ్నలు వేయుట తమకు తెలియని విషయములను తెలుపుకొనుటకు పండితులాశ్రయించుట ఇవన్నీ ఏ విద్యార్థులు చేస్తారో వారి బుద్ధి సూర్యకిరణాలచే పద్మము వికసించినటుల వికసించును.(విద్యార్థులు ఇవి చేయవలసినవి)

*విద్యాధనం శ్రేష్ఠం*
*తన్మూల మితరం ధనం*
*ధానేన వర్ధతే నిత్యం*
*నభారాయణ నీయతే*

**అర్థం=** సంపతలన్నింటిలోనూ విద్యాసంపదే గొప్పది. ఇతర సంపదలన్నింటిని విద్యవలన పొందవచ్చు. అది ఇచ్చినకొలది పెరుగుతుంది. ఎవరికీ బరువుగా తోచదు. దొంగపాలు కాదు.



# మన బ్రహ్మాండములు 14లోకాలు

విద్యావాచస్పతి వేదశ్రీ,విద్వచ్ఛిరోమణి
బ్రహ్మశ్రీ తెలకపల్లి విశ్వనాథశర్మ,యం.ఏ.,హైదరాబాద్.
ఫోన్: 040-24033326.సెల్: 9494872432.

**మ**న బ్రహ్మాండములో అనేక గెలక్సీల గుచ్ఛాలతో అద్యంతములు అడ్డముగా కాని,నిలువుగా కాని మానవులకు ఎవరికిని,ఎప్పటికినీ తెలియుటకు వీలు లేనంత పెద్దగా ఉన్నది. మనకు దగ్గరగా కనపడే ఆర్ద్రనక్షత్రము 600కాంతి సంవత్సరముల దూరములో ఉన్నదట. కాంతి సంవత్సరమనగా కాంతి సెకండుకు లక్షా ఎనభైవేల మైళ్ళ వేగముతో పయనించును. అట్లు దూరమునకు కాంతి సంవత్సరముగా పరిగణింతురు. అటువంటి సంవత్సరములు 600 ఐనచో ఎంత దూరమో ఊహాతీతమే. అందుకని,బ్రహ్మాండములోని ఒక నక్షత్రము నుంచి మరొక నక్షత్రము అతి దగ్గరగా ఉన్నచో 5 కాంతి సంవత్సరముల దూరములో ఉండునట. ఈ లోకములన్నియు అర్థము చేసికొనుటకు మన భూమిలో మనము మధ్యస్థితిలో ఉన్నా మనుకొన్నచో మన భూమి కంటే క్రింద బ్రహ్మాండము యొక్క అడుగు వరకు 7 లోకములు ఉన్నవి. మన భూమికి పైన మన భూమితో సహా ఒక దానికంటే మరొకటి ఉన్నత స్థితిలో 7 లోకములు ఉన్నవట. మన భూమి కంటే మన కంటే తక్కువ స్థాయిలో క్రింద ఉండునని **అతల,వితల,సుతల,తలతల,రసాతల,మహాతల,పాతాళ అను లోకములు ఉన్నవట.** ఈ 7 లోకములు క్రిందివి కనుక మన స్థితి అతలములో పడినచో ఆకర్షణ పాతాళము వరకు క్రిందికి లాగుచుండును. కనుక పాతాళము నుండి పైకి వచ్చుట కేవలము అది భగవంతుని సంకల్పముపై ఆధారపడి యుండునని భావము. భూమి కంటే పై లోకములు 7 భువర్లోకం, మహర్లోకం,జనోలోకం,తపోలోకం, సత్యలోకం. ఇది సృష్ఠికర్త అయిన చతుర్మఖ బ్రహ్మ యొక్క అవసమట. బ్రహ్మాండము యొక్క పై కప్పు దగ్గరగా ఉండును.

**అతల:-** సర్ఫెస్ లేని లోకం. **వితల:-** విభిన్నముగా ఉన్న సర్ఫేస్ ఉన్న లోకం,**సుతల:-**మంచి సర్ఫేస్ ఉన్నలోకం.**తలాతల:-** కొంత సర్ఫేస్ ఉండియు,కొంత సర్ఫేస్ లేనియు లోకం,**రసాతల:-** ఇది ద్రవ పదార్ధమే.సర్ఫేస్‌గా గల లోకం.**మహాతల:-**గొప్ప సర్ఫేస్ ఉన్న లోకం,**పాతాళం-** పాతము లేక పతనము అనగా పడుట అను స్థితితో కూడిన లోకం,అనగా అక్కడ పడినచో పైకి రాలేదని భావము.

కాని ఈ లోకములన్నియు భూమి కంటే క్రిందుగా ఉన్నవని పురాణములలో ఉండుచే యథాశ్రుత గ్రాహులు,భూమిని త్రవ్వుకుంటూ పోయినచో ఈ లోకములు వచ్చునని భ్రమపడిరి. అది భ్రమ ఎందుకనగా మన భూమి ఒక భూలోకం,ఒక భూలోకములో మరొక లోకమైన అతల లోకమెట్లుండును? అందువలన భూమికి సంబంధములేదు. మన భూమి మన పురాణవిజ్ఞానము ప్రకారముగాను నవీన విజ్ఞాన ప్రకారముగాను సూర్యుని చుట్టూ బొంగరమువలె తన చుట్టు తాను తిరుగుచు సూర్యుని చుట్టూ కూడా తిరుగుచున్నది.ఆ భూమి యొక్క విన్యాసము ఉత్తర ధ్రువము.పై భాగము దక్షిణధ్రువము క్రింది భాగము అనుకొనవలెను. అందుకే పురాణ విజ్ఞానములో ఉత్తరమును **ఉదీచి** అందురు.(ఉన్నతమైనదని భావం) దక్షిణ ధ్రువమును **ఆవాచీ** అందురు.సంస్కృతములో **అవా** క్రింద అని అర్ధము. అవసరమైనది అనగా క్రిందికి ఒంగినదని భావము కాని ఉత్తర ధ్రువములో కేంద్రములో 5,6 మైళ్ల లోతుగల ఉప్పునీటి సముద్ర శాఖ ఉన్నది. అది విశాల సముద్రము. దాని మధ్యలో యంచుతో తయారైన కాంటినెట్ (ఖండం) ఉన్నది. దానికి ఇలావృత్త వర్షం(ఖడం) అని పేరు. పురాణవిజ్ఞానం ఎంత గొప్పదో చూడుడు. చుట్టూరా.ఇలా భూమి చేత ఆవృతం చుట్టుకొనబడినదని భావము. అక్కడ భూమి లేదనియే అర్ధము కదా. మన దక్షిణ దేశములో చాల శివలింగాలకు తలపై ఇట్లు నీటిగుంట ఉండును. ధరిత్రీ మూర్తి శివుడనంగ అని ఎట్లు కనిపెట్టిరో ఏమో? ఆ శివునికే ఎరుక ఈ ఋషులకే ఎరుక. ఆ ఉత్తరధ్రువ కేంద్రములో మంచు ఖండముపై జీవులను నడపవచ్చును. ట్రక్కులను నడపవచ్చును. అప్పుడు మన నడినెత్తిపై మనకు అడ్డముగా కనపడు ఉత్తరధ్రువ నక్షత్రం సూటిగా పైన ఉండును. కాబట్టి ఉత్త రమనునది అడ్డముగా,క్రిందుగా ఉన్నది కాదు. పైన సూటిగా ఉన్నది. అక్కడ నిలబడినచో మన చుట్టు సూర్యుడు మనకు ప్రదక్షిణముగా తిరిగి వచ్చును. (క్షితజములకు బారెడు ఎత్తున) దక్షిణధ్రువ కేంద్రములో మహాఘనమైన బండలు,మట్టి,కొండలు ఉన్నవి. అది భూగోళమునకు గట్టి అడుగుభాగమనుమాట. ఆ దక్షిణధ్రువ కేంద్రమున మనము నిలబడి చూచినచో మన పై భాగమంతయు మన తలపై భాగమంతయు భూమి యొక్క అడుగు భాగము నుండి సూటిగా క్రిందకి వెళ్ళు మార్గము అని అర్ధము. అక్కడ నిలబడి చూచినచో (మన ప్రభుత్వం వారు మానస గంగోత్రి అను పరిశోధన కేంద్రమును పెట్టియున్నారు. దక్షిణ ధ్రువ కేంద్రమున నిలబడియున్నచో సూర్యుడు క్షితిజమునకు బారెడు ఎత్తున మనకు అప్రదక్షిణముగా తిరుగుచున్నట్లు కపపడును. మన ఋషుల విజ్ఞానము ఎంత సూక్ష్మమైనదో గమనించుడు. దక్షిణాయన పితృదేవతా స్థానము,పితృదేవతలకు అన్ని పూజలు అప్రదక్షిణముగా చేయవలెనని చెప్పుట. అందుకే అన్నమాట. ఋషులు దక్షిణ ధ్రువ కేంద్రమునకు ఎప్పుడు వెళ్ళి గమనించిరో ఆ ఋషులకెరక. వారికి ఈ జ్ఞానము ప్రసాదించిన భగవంతునికి ఎరుక.

# దేవాలయాల వార్తలు

## మంత్రాల పీఠం తరుపున చింతపట్లకు సన్మానం.



గౌరవ సన్మానం పొందుతున్న వెంకటాచారి

తార్నాక: తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ వ్యవస్థాపక అధ్యక్షులు చింతపట్ల వెంకటాచారి సేవలను గుర్తించి మంత్రాలయ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీసుభుదేంద్ర తీర్ధారు స్వామి చేతుల మీదుగా మార్చి 13..వతేదీన పొందారు. ఈ సందర్భంగా లాలాపేటలోని సంస్ధ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రాలయంలో జరిగిన శ్రీరాఘవేంద్రస్వామి పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా 18వేల మంది భజనమండలి సభ్యులతో ఆంజనేయ స్వామి 108కీర్తనలను ఆలపించిన సందర్భంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డు గుర్తించి నమోదు చేసినట్లుగా తెలిపారు.

దుర్గగుడి దత్తత ఆలయాల అర్చకుల వేతనాలు పెంపు

ఇంద్రకీలాద్రి మార్చి:21,దుర్గగుడి దత్తత దేవాలయాల్లో విధులు నిర్వహిస్తున్న అర్చకుల ఆర్ధిక స్ధితి గతులపై దృష్టి సాధించిన దేవాదాయ శాఖ కమీషనర్ అనూరాధ వారి జీతాలను పెంచుతూ ఉత్తర్వులు జారీచేశారు.కృష్ణాజిల్లాలో ఆదాయ వనరులు సరిగా లేని దేవాలయాలను దుర్గ గుడి దత్తత తీసుకోవడం జరిగింది. దత్తత దేవాలయాల్లో ఆగమ శాస్త్రం అనుసరించి నిత్యం అర్చనలు నిర్వర్తింపబడుచున్నది. ఆదాయ వనరులు లేని దేవాలయాల్లో అర్చకత్వం నిర్వర్తించే అర్చకులకు వారి కుటుంబం పోషించుటకు కావలసిన కనీస పారితోషికం లేక ఎంతో మంది అర్చకులు ఆర్ధికంగా పడరాని పాట్లు పడుతున్నవైనాన్ని కమీషనఱ అనూరాధ గుర్తించారు. అర్చకులకు రూ.10వేల జీతంం నిర్వర్తిస్తూ కమీషనర్ ఉత్తర్వులు జారీచేశారు. మార్చి 1వతేదీ నుండి ఈ ఉత్తర్వులు అమలులోకి వస్తాయని దుర్గ గుడి ఈ.ఓ యంద్రశేఖర్ అజాద్ తెలిపారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఉమామహేష్ శర్మ

## ఆలయం ఈఓపై చర్యలు తీసుకోవాలి

కాట్రేనికోన: విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ అర్చకునిపై అనుచితంగా వ్యవహరించిన ఈ.ఓపై చర్యలు తీసుకోవాలని మండల బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు ఆకొండి ఉమామహేష్‌శర్మ డిమాండ్ చేశారు .విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ అర్చకుడు మంగళంపల్లి సుబ్బారావుపై ఆలయ ఈ.ఓ.నరసింహారావు అనుసరించి,గెంటి వేయడం వల్ల గాయపడి ఆస్పత్రిపాలయ్యాడని అర్చకుని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకొని, ఈ.ఓ. పై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని మండల బ్రాహ్మణ సంఘ అర్చకుడు ఆకోండి ఉమామహేష్ శర్మ ఆధ్వర్యంలో తహశిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

## వేతన స్కేళ్ళకోసం వినూత్న పోరాటం

సుప్రీంకోర్డు నిర్ణయానికి లోబడి అర్చకులకు వేతన స్కేళ్ళు వర్తింపజేయాలని కోరుతూ నవ్యాంధ్ర అర్చక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మార్చి 21వతేదీన వినూత్న నిరసన చేపట్టారు. టర్నర్‌చౌల్ది గల దేవాదాయశాఖ ఉపకమీషనర్ కార్యాలయం ఆవరణలో నిరసనకు దిగిన వీరంతా భిక్షాటన చేశారు. రోడ్డు మీదకు వచ్చే బస్సులు,ఆటోల్లో ప్రయాణిస్తున్నవారిని, పాదచారుల వద్దకు బిక్షాటన చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాలోని అర్చకుల సంఘం ప్రతినిధులంతా పాల్గొన్నారు.దేవాదాయ శాఖలో కమీషనర్ నుండి గుమాస్తా వరకు లక్షల్లో వేతనాలు పొందుతున్నారని, అలాంటి చోట ఎంతో పవిత్రంగా దేవుడికి సేవలు చేస్తున్న అర్చకులకు రూ.3వేల నుంచి రూ.5,వేల వరకు మాత్రమే జీతాలు ఇస్తున్నారని సంఘ కన్వీనర్ కొత్తవంక మురళీకృష్ణ,ఐలూరి శ్రీనివాస దీక్షితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు వేతన స్కేళ్ళు ఇవ్వాలని సుప్రీంకోర్టు 1996లో ఆదేశించిందని. వాటిని ఇప్పటికీ అమలు చేయడం లేదన్నారు.



ఆర్టీసీ బస్సులో భిక్షాటన చేస్తున్న అర్చకులు

## ఒంగోలు బ్రాహ్మణ సమితి ఆధ్వర్యంలో శంకరజయంతి సందర్భంగా సామూహిక ఉపనయనాలు


ఒంగోలు: ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ముంగమూరు రోడ్ రంగరాయుని చెరువుకు సమీపంలోగల బ్రాహ్మణ కమ్యూనిటీ హాలులో **ఏప్రిల్ 8వతేదీన ఉగాది** సందర్భంగా పంచాంగ శ్రవణం,ప్రముఖులకు సన్మానం జరుగునని,**మేనెల 11వ తేదీన "శంకరజయంతి"** సందర్భంగా సామూహిక ఉచిత ఉపనయనములు జరుపనున్నట్లు నిర్వాహకులు చీమలమర్రి వేంకట సుబ్బారావు తెలిపారు.సామూహిక ఉపనయనములలో పాల్గొనే వటువులు ఏప్రిల్ 30వతేదీలోగా వారి పేర్లను నమోదుచేసుకోవాలిఇని వారు కోరారు.**ఏప్రిల్ 15వతేదీన శ్రీరామకళ్యాణం** శ్రీసీతారామంజనేయ దేవస్ధానంలో ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో జరుగుతందని వారు వివరించారు.ఈ కార్యక్రమాలకు బ్రాహ్మణులందరూ ఎక్కువ సంఖ్యలో హాజరై కార్యక్రమాలను జయప్రదమొనర్చాలని వారు కోరారు.

**బ్రాహ్మణుడిగా మీరు గర్వపడాలంటే యజ్ఞోపవీతం" మీ ఇంట్లో ఉండాల్సిందే!**

## ఆర్యవైశ్య బ్రాహ్మణ సంఘటనకు నాంది పలుకుదాం-ఐ.వై.ఆర్. వెల్లడి.

**వార్తలు**






ఒంగోలు: మార్చి 11, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సహృదయంతో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ సంక్షేమ సంఘం ద్వారా 50ఏళ్ళ తర్వాత రాష్ట్రంలోని బ్రాహ్మణులకు తమ సమస్యలు చెప్పుకొనేందుకు ఒక వేదిక లభిం చిందని కార్పోరేషన్ అధ్యక్షులు ఐ.వై.ఆర్ కృష్ణారావు అన్నారు. ఆయన తన జిల్లా పర్యటనలో భాగంగా మార్చి11వతేదీన రాత్రి ఫ్యాన్సీగూడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా హాజరైన బ్రాహ్మణ సోదరులను ఉద్దేసించి ప్రసంగించారు. స్వాతంత్ర్యపోరాటంలో త్యాగాలకు ముందున్న బ్రాహ్మణ సమాజం తర్వాత వచ్చిన రాజ్యఫలాలను అందుకోవడంలో వెనుకబడి వుందన్నారు. ఇనాముల రద్దు,కరణీకాలు కోల్పోవడంతో పాటు వృత్తివైవిధ్యత కారణంగా ఆధునిక రాజ్యభాగంలో బ్రాహ్మణు లకు సరియైన వాటా లభించలేదన్నారు.సమాజంలో ఎన్ని వున్నా రాజ్యభాగం లేకపోతే మన వాణి వినిపించేందుకు అవకాశం వుండదని గుర్తు చేశారు. రాజ్య విభజన అనంతరం ప్రతి సామాజిక వర్గం పాలనను శాసించేదిశలో వుందని,దానిని ఉపయోగించుకుని బ్రాహ్మణులు జనాభాశాతానికి అనుగుణంగా రాజ్యాధికారంలో నాలుగు శాతం వాటాగా తీసుకోవా లన్నారు.రాజకీయంగా బ్రాహ్మ ణులు బలపడాలన్నారు.విదేశాలలో స్థిరపడిన బ్రాహ్మణులు,నిరుపేద బ్రాహ్మణులను ఆదుకోవాలన్నారు.నూతనంగా ప్రవేశపెట్టిన **“శ్రీకృష్ణ-సుధామ,అక్షయ నిధి,ద్రోణాచార్య, చాణిక్యవంటి ”** పలు పథకాల గురించి వివరించారు. వృద్ధులకు నెలకు రూ.2వేల చొ॥న పెన్షన్ ఇవ్వాలనే ఆలోచన వుందన్నారు. బ్రాహ్మణ వెల్ఫేర్ సొసైటీలో నిర్వహణపై రాజకీయనీలినీడలు ప్రసరించకుండా అందరూ జాగ్రత్త వహించాలని హితవు పలికారు. అభిజిత్,చెంగవల్లి వెంకట్ వంటి అనుభవజ్ఞుల సమర్ధ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తక్కువ వేతనంతో బానిసల మాదిరిగా ఊడిగం చేసేకన్నా బయటకు వచ్చి కార్పోరేషన్వంటి సంస్థల ఏర్పాటుతో ప్రత్యామ్నాయ మార్గాలు ఎతుకోవచ్చని సలహా ఇచ్చారు. అర్చకులు సమాజంలోకి వచ్చి హిందూ ధర్మం బలోపేతమయ్యేలా సమాజంలో తమ స్థానం మరింతమెరుగుపడేలా వ్యవహరించాలన్నారు. **భావనాపరంగా సమతుల్యత కలిగిన ఆర్యవైశ్యసోదరులతో కలిసి ఐక్య రాజకీయ సంఘటనకు నాంధి పలికేందుకు రెండు సామాజిక వర్గాల పెద్దలు ఆలోచన చేయాలన్నారు.అప్పుడే అన్ని రాజకీయ పార్టీలు ఇద్దరికి రాజకీయంగా సరైన భాగస్వామ్యం కలిగిస్తాయన్నారు.వీరిద్దరితో వైనార్టీలు జత కూడితే రాష్ట్రంలోని 50 అసెంబ్లీ స్థానాలు దక్కుతాయన్నారు.అర్చకులకు కనీస వేతనంగా నెలకు రూ.20వేలు ఇవ్వాలని, అర్చకులమీద అధికారులు దౌర్జన్యం చేయడం తగదని అన్నారు.** బ్రాహ్మణ కార్పోరేషన్ క్రెడిట్ సొసైటీ డైరెక్టర్ ఆలూరి జయశంకర్ సభకు స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ నాయకులు టి.వి.శ్రీరామమూర్తి సభాఅధ్యక్షత వహించారు. తెలుగు దేశం మహిళానాయకురాలు కామరాజుగడ్డ కుసుమ కుమారి మాట్లాడారు, శ్రీగిరి దేవస్థాన అధ్యక్షులు ఆలూరు వెంకటరమణారావు సభానిర్వాహకులుగా వ్యవహరించారు

## పేద బ్రాహ్మణులకు ఆహారం,ఆశ్రయం-కశ్యప పథకానికి జూన్ 30లోగా దరకాస్తులు.

నిరుపేద బ్రాహ్మణులకు, ఆహారం, ఆశ్రయం కల్పించేందుకు రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ **“కశ్యప”** అనే పథకాన్ని నూతనంగా అమలులోకి తెచ్చింది. ఈ పథకంక్రింద 14యేళ్ళలోపు అనాధ చిన్నారులు,వితంతువులు ఈ పథకం క్రింద లబ్ధికి అర్హులు. వీరికి బ్యాంకు ద్వారా ప్రతినెలా రూ.1000/- నగదును అందజేస్తారు. వితంతువులు ఈ నెలఖరునాటికి 60సంవత్సరాలు నిండివుండాలి. ఏడాదికి రూ.75,000లలోపు ఆదాయం వుండాలి. రేషన్ కార్డు ,ఆధార్కార్డు నకలు మీ సేవ ద్వారా బ్రాహ్మణ ఓ.సి.ధృవపత్రం,ఆంధ్రాబ్యాంకు ఖాతా, పాస్పోర్టుసైజు ఫోటో గుర్తింపు పొందిన బ్రాహ్మణ సంఘాలనుంచి, ప్రముఖ వైద్యుని నుంచి,చార్టెడ్ అకౌంటెంట్ నుంచి అర్హత ఉన్నట్లు ధృవపత్రం పొందాలి.ఒకే కుటుంబంలో భార్యాభర్తలు అర్హత కలిగివుంటే ఇద్దరికీ లబ్ధి అందజేస్తారు.అర్హులు డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు. ఆంధ్రాబ్రాహ్మిణ్ఏపిగవర్నమెంట్. ఇన్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరకాస్తు చేసుకోవలసి వుంటుంది.

# బ్రాహ్మణుల స్థితి గతులపై ఇంటింటి సర్వే

వార్తలు



హైదరాబాద్: బ్రాహ్మణుల స్థితి గతులపై సర్వే చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ చెంగవల్లి తెలిపారు. పేద బ్రాహ్మణ కుటుంబాల్ని ఆదుకునేందుకు పలు పథకాలు తీసుకొబోతునట్లు వెల్లడించారు. వితంతువులు,వికలాంగులకు నెలనెలా ఫించను పథకాన్ని అతి త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. విద్యార్థులకు మొదలు అన్ని వయసుల వారికి కార్పోరేషన్ పథాకలు రూపొందించిందని,మధ్యవర్తులు లేకుండా నేరుగా అబ్దిదారుల ఖాతాల్లో నేరుగా డబ్బు జమచేయబడుతున్నదని ఆయన చెప్పారు. పలుకుబడి,సిఫారసులకు తావులేకుండా అర్హులైనవారికి సహాయం అందజేస్తున్నామన్నారు. యువతలో ఉపాధి,ఉద్యోగాలకు యువతకు శిక్షణ,వ్యాపారం చేసుకోవడానికి ఆర్థిక సహాయం కార్పోరేషన్ నిధుల్లో విద్య, (ఇంటర్,డిగ్రి,పి.జి తదితర కోర్సులు)కు అత్యధికంగా 50శాతంకేటాయిస్తామని,కోచింగ్,నైపుణ్యం అభివృద్ధికి 10శాతం,ఆరోగ్య పథకానికి 10శాతం నిధులు కేటాయించినట్లు తెలిపారు.విద్యార్థులకు భారతీ పథకం,నిరుద్యోగుకోసం బ్యాంకు ఉద్యోగాలకోసంశిక్షణ ఇవ్వబడుతుందని ఆయన అన్నారు.వశిష్ట పథకం ద్వారా ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నవారికి, ద్రోణాచార్య పథకం ద్వారా నిరుద్యోగులకు ఉపాధికి చాణక్య, 50ఏళ్ల వారికి ఆరోగ్య సమస్యలకు 'చరక' పథకాలు, వితంతువులకు,వికలాంగులకు ,అనాథలకు 50ఏళ్ళు నిండిన వృద్ధులకు నెలకు వెయ్యి రూపాయల ఫించన్,సంవత్సరాదాయం రూ.60వేల లోనల వుండాలని,కుటుంబంలో అర్హులు ఇద్దరుంటే వారికి 'కశ్యప'పింఛన్ వర్తింప జేస్తామన్నారు. బ్రాహ్మణులపై సర్వే శ్రీకాకుళం నుండి ప్రారంభించ బడిందని,జూన్ నాటికి ఈ సర్వే పూర్తికావడానికి కృషిచేస్మామని తెలిపారు. బ్రాహ్మణులకు అన్న సత్రాలు,సామాజిక భవనాలు తగినంతగా లేవని గుర్తింపు వున్న వీటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తామన్నారు. ఎవరైనా 50శాతం ఖర్చు ఇస్తే,మిగతా 50శాతం నిధుల్ని కార్పోరేషన్ ఇచ్చేలా తగు చర్యలు తీసుకుంటామని వెంకట్ వివరించారు.

## కడపలో అభిషేక ప్రియునికి విశేష పూజలు



కడప: మార్చి8వతేదీన మహాశివరాత్రి సందర్భంగా స్థానిక యన్.జి.ఓ కాలనీలో వున్న జయెన్క్లేవ్‌లో వున్న దేవాలయంలో అభిషేక ప్రియుడైన పరమశివునికి భక్తులు విశేష పూజాకార్యక్రమములను నిర్వహించారు.అలాగే రుద్రాభిషేకాలు శివలింగ స్వరూపాన్ని దీపాలతోనూ.ముగ్గులతోనూ అలంకరించారు. ఈ అలంకరణ చూసేందుకు చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం లింగాష్టకం,బిల్వాష్టకం,శివపంచాక్షరీ అష్టోత్తరాలతో స్వామికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమం సంగీత సాగర సమాఖ్య ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో కే.వి.సరోజిని,డా॥శైలజ, లక్ష్మీవిజయ,అరుణ,సుజాత,రేణుక పాల్గొని ఘనంగా నిర్వహించారు.

## బుగ్గ మల్లేశ్వరస్వామికి శివరాత్రి విశేష పూజలు




కడప: మార్చి 8వతేదీన కడప బుగ్గ అగ్రహారంలో వెలసివున్న అతి పురాతనమైన శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వారి దేవస్థానమున సత్కార్యసేవా సమాఖ్య వ్యవస్థాపకులు కైలాస్‌సాగర్ శివరాత్రి పందర్భంగా స్వామివారికి విశేష పూజా కార్యక్రమములు నిర్వహించి తీర్థ ప్రసాదాలతో పాటు విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు జరిగింది. ఈసత్కార్య సేవలో తమ వంతు సహాయంగా కె.యల్.యన్.ప్రసాద్.మోహనకృష్ణ ప్రసాదం మరియు పూజాసామాగ్రి ఏర్పాటు చేశారు. సత్కార్య భగవత్ సేవా విభాగంలో పాల్గొని పహాయ సహకారాలు అందిస్తున్న భక్తులకు సమాఖ్య తరుపున కృతజ్ఞతలుతెలిపారు.ఈ కార్యక్రమంలో డా॥కె.గోపీనాథ్,కోటేశ్వరరావు,కె.వి. సుబ్రహ్మణ్యం, కె.వి.సరోజా దేవి,ఆర్.వైదేహి,కుమారి శ్రీకరి తదితరులు చక్కగా నిర్వహించారు.

### మార్కాపురంలో సామాజిక భవననిర్మాణానికి నిధులు మంజూరుకు శ్రీ.ఐ.వై.ఆర్ అంగీకారం



మార్కాపురం కొండారెడ్డికాలనీలో బ్రాహ్మణ సంఘానికిగల 100×100స్థలంలో,50×50స్థలంలో సామాజిక భనవ నిర్మాణానికి నిధులు మంజూరు చేయవలసిందిగా సంఘ అధ్యక్షులు ఓరుగంటి మల్లిక్ ఒంగోలు వచ్చిన ఐ.వై.ఆర్.నుకోరగా ఆయన వెంటనే స్పందించి 50శాతం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.మిగతా 50శాతం నిధులు ఒంగోలు యం.పి.ద్వారా పొందాలని సలహా ఇచ్చారు.



# ధర్మసందేహాలకు సమాధానాలు

విద్యావాచస్పతి వేదశ్రీ,విద్వచ్ఛిరోమణి బ్రహ్మశ్రీ తెలకపల్లి విశ్వనాథశర్మ,యం.ఏ.,హైదరాబాద్.

శ్రీఆమంచర్ల గౌతమ,అనంతపురం

*ప్రశ్న: సూర్యచంద్ర గ్రహాలలో శ్రాద్ధాది కర్మలు ఆచరించ వచ్చునా?*

జవాబు: సూర్య,చంద్ర గ్రహణ సమయములలో( ఆ గ్రహణములు కనపడుచున్నప్పుడు మాత్రమే)**అస్మత్ సమస్త పితృణాల అక్షయ్య తృప్త్యర్థం గ్రహణ శ్రాద్ధం హిరణ్యశ్రాద్ధ విధానేన కరిషేకచ॥**అని హిరణ్యశ్రాద్ధం చేయవలెను. ఆ మంత్రములు దానిచో **తత్ ప్రత్యామ్నాయత్వేవ తిలతర్పణం కరిష్యే॥** అని తిలతర్పణమైన చేయవలెను.ప్రతి సాంవత్సరీక మృతాహోభ్యాన్న శ్రాద్ధాదులు కని అనుమాసికాదులు ఉన్నచో గ్రహణములు విడిచిన తర్వాతనే చేయవలెను.

**ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్**

పేరు:........................................................................

ఊరు:........................................................................

మీప్రశ్న:....................................................................

...............................................................................

...............................................................................

పంపినవారి సంతకము.

***ప్రశ్న: సర్వనియామకుడైన భగవంతునిపై గ్రహణ నియామకం ఉంటుందంటారా? మరి మన దేవాలయాలు ఎందుక ఉంచుతారు? జవాబు:*** సర్వనియామకుడు సర్వస్వరూపుడైన మన జుట్టుతో సహా సర్వత్రా ఉంటాడని శాస్త్ర నిర్ణయము. దేవాలయాలలో మనము అంతటా ఉండే ఆ దేవుని దేవాలయములో కూడా వుంటాడు. కనుక పూజిస్తున్నాము. అది ఆలయముల పరిసరాల గ్రహణాశౌచ దోష నివృత్త్యర్థ్యం మూసి ఉంచుతున్నాము. అది పరిసరాలకు కాని,దేవునికి కాదు.

***ప్రశ్న: పంచముడు అనగా నేమి? అతడు ఏ వర్ణమునకు చెందినవాడు? జవాబు:*** పంచముడు అను శబ్దము లోకవ్యవహారములో ఉన్నదే కాని మన ప్రాచీన ప్రామాణీక గ్రంథాలలో లేదు. నేను రచించిన **"పరాశర మాధవీయము"-** ప్రాయశ్చిత్త కాండములో చూసిన-నాల్గే వర్ణములు. శూద్రులు నాల్గవ వర్ణము. వారు **శూద్రోవర్ణ: చతుర్థో2పి వర్ణత్వాత్ ధర్మమర్హతి**. మన ధర్మములు, ఆశ్రమములుపై ఆధారపడి ఆదరించవలెను. శూద్రులు కూడా వర్ణము కనుక వారికి ఆచరించవలసిన రీతి ఆ వర్ణానుసారము ఏర్పాటు చేసి ఉన్నారు. ప్రస్తుతయు పంచముడు అన్నవారిని మాత్రమే కాక చాకలివారు,చర్మకారులు,క్షురకులు మొదలగువారిని అందరినీ  అన్నారు.అంతే కాని వర్ణహీనులో,వర్ణబాహ్యులో కారు.కొన్నియ పాపములు చేసినప్పుడు మాత్రము నాల్గవర్ణములువారు కూడా తమ 4 వర్ణములను కూడా కోల్పోవుదురు.అట్టివారిని పతితులు (వర్ణత్వం నుండి పడిపోయినవారు) అని అందురు. వారికి ఆ ప్రాతిత్యంపోవునట్టి ప్రాయశ్చిత్తములుచేసికొన్న తర్వాత మరల వారి వర్ణత్వము లభిమచి వారి వర్ణధర్మము ఆచరించుటకు అర్హులగుదురు.ఆ పతితులు శ్రాద్ధాదులు చేసినచో అవి ఎక్కవలసిన వారి పితృదేవతలకు ఎక్కవు.పూజలుచేసినచో చేరవలసిన దేవునికి చేరవు. శ్రమ,ధనవ్యయం,వ్యర్థ్యం.

---



## దేవాలయ వ్యవస్థకు సాంప్రదాయాలే కీలకం.

ఆలయాల్లో రాజకీయాలు వద్దని స్వరూపానంద సరస్వతి

విశాఖపట్నం: శాసనాలు,సాంప్రదాయాలు సైతం ప్రక్కకు పెట్టి సింహాచలం సింహాద్రి అప్పన్న చందన అరగతీత కార్యక్రమాన్ని అక్కడ అర్చకులు నిర్వహిస్తున్నట్లు జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీశారదా పీఠాధిపతులు స్వరూపా నందేంద్ర సరస్వతి మహాస్వామి దృష్టికి రావడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మార్చి28వతేదీన పీఠం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింహాచలం చందనోత్సవంపై తన సర్పంధన తెలియజేశారు. ఆలయ సంప్రదాయాలను రాజకీయవేదికలుగా మార్చుకొనే దుస్థితిని విడనాడాలన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాలుగా ఇదే దుస్థితి కొనసాగుతుందని తెలియడంతో ఇది చాలా బాధాకరమైన విషచఅయమని తెలియచేశారు. స్థానిక గ్రామాలలో నెలకొన్న రాజకీయ విషయాల కారణంగానే సాంప్రదాయాలను సైతం ఒక వర్గం రాజకీయ పలుకుబడులతో తిలోదకాలు ఇచ్చే పరిస్థితిని కొనసాగించడంపై ఆశ్చర్య వ్యక్తం చేశారు. దేవాలయ వ్యవస్థకు శాసన సమ్మృద్ధి సాంప్రదాయాలే కీలకమన్నారు. వీటిని నిర్వీర్యం చేయడమంటే ఆలయ వ్యవస్థను కూల్చివేయడమేనని అర్చకులను,ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆలయ వ్యవస్థ 21కులాలతో ముడిపడి వుందని,ఇందులో ఏ కులానైనా దూరం చేస్తే అపచారమని స్పష్టం చేశారు. కలియుగదైవం వెంకన్న ఆలయంలో సుప్రభాత సేవకు సిద్ధం చేయడానికి ముందు యాదవ కులానికి చెందిన వంశీయులే ప్రధాన ద్వారా తాళాలు తీయడానికి అర్హత కలిగియున్నారని గుర్తు చేశారు. అలాగే సింహాచల అప్పన్న నిజరూప దర్శనము తర్వాత చేపట్టే చెందనపు పూతకోసం చెందర అరగతీత కార్యక్రమాన్ని కాపు జాతీయులు **"అండ"** వంశీయులకు అర్హత కొనసాగేదని తెలియజేశారు. అయితే గత నాలుగు సంవత్సరాలుగా ఈకార్యక్రమం జరుగకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ విషయంపై దేవాదాయ శాఖా మంత్రివర్యులకు,ప్రిన్సిఫల్ సెక్రటరీ,కమీషనర్లకు లిఖిత పూర్వకంగా తెలియజేశామన్నారు. ఈ విషయంపై త్వరగా స్పంధించి తగు నిర్ణయం తీసుకోవాలని స్వామివారు సూచించారు.

**ఇవాళ్టి మీ బాధ్యతల్ని రేపటికి వాయిదా వేసినా,రేపు నాటికి వాటిని తప్పించుకోలేరు.**

# వైతరిణీ నది

వైతరీనది అతిప్రాచీనమైన గరుడపురాణంలో పేర్కొనబడినది.పాపములు చేసినవారు చనిపోయిన పిమ్మట ఈనదిని దాటే వెళ్ళాలి. గరుడ పురాణం ప్రకారం ఈనది యమలోకానికి దక్షిణాన వున్న ద్వారానికి వెలుపల ప్రవహించును. కేవలం పాపములు చేసినవారు మాత్రమే చనిపోయిన పిమ్మట ఈ ద్వారం గుండా లోనికి వస్తారని ఇందులో పేర్కొనబడినది. ఈనది అతి భయంకరమైనది. దీనిలో నుండి వెళ్ళే సమయంలో వచ్చే బాధకు పాపాలన్నీ గుర్తుకు వస్తాయని పేర్కొనబడినది. ఈనది కొన్నివేల యోజనాలు వెడల్పు కలిగివున్నది. ఈ నదిలో నీరుకు బదులుగా రక్తము,చీము,ఎముకలు,బురదవలె కనిపించే మాంసము వుండును. ఈ నదిలో చాలా పెద్ద మొసళ్ళు మరియు మాసం తినే క్రిములు,జంతువులు,పక్షులు వుండడం వలన పాపాత్ములకు ఈ నది దాటివెళ్ళడం అసాధ్యం. ఇవేగాక సృష్ఠిలో వుండే మాంసాహారులు అన్నీ వుండును. వైతరిణీనది వైశాల్యాన్ని మినహాయించి యమపురి,86వేల ఆమడల దూరంలో వుంది. ఆమడ అంటే యోజనం.నాలుగు క్రోసుల దూరం.ఒక ఆమడ. మరణానంతరం భీముడు ఈ మార్గాన్ని ఒక రాత్రి,ఒక పగలు (మొత్తం ఒకరోజు కాలంలో) 247 ఆమడల చొప్పున నడుస్తూ, సౌమ్యము, సౌరీ,నాగేంద్రభవనము,గంధర్వ,శైలాగను,క్రౌంచ,క్రూర,విచిత్ర భవనము,బహ్వాపద,దు:ఫద,నానాక్రంధ, సుతప్త,రౌద్ర, వయోవర్షణ,పీతాఢ్య,బహుభీతి అనే 16పురములను దాటుకొని యమపురి చేరుతారు. ఊణషాణ్మాశికం,(171వ రోజు),పిండాలు భుజించిన తర్వాత యముని సోదరుడైన విచిత్ర రాజు పరిపాలించే విచిత్ర భవనం అనే పట్టణాన్ని చేరతాడట. అక్కడ నుంచే వైతరణిని దాటాలి.

గోదానము చేసిన వారు పడవలో వైతరిణి దాటగలరు గానీ, లేనివారికి ఆనదీ జలం సలసలాకాగుతూ కనపడుతుంది. పాపాత్ములు అందులో దిగి నడవవలసిందే. ఆపాపాత్ముని నోట ముళ్ళులు గ్రుచ్చి చేపను పైకి లాగినట్టు లాగి యమకింకరులు ఆకాశమార్గాన నడుస్తూ,జీవిఉడ్ని ఆ నదిని దాటిస్తారు. సీతాఢ్యనగరంలో పాపాపుణ్యాలు లెక్కలు ఆరా తీయబడి జీవి᳚సఁవత్సరీకాలు అనగా ప్రథమాబ్ధికం రోజు పిండోదకాలు తీసుకున్నాక,బహుభీతి పురాన్ని చేరతారు.


హస్త ప్రమాణ పిండ రూప శరీరాన్ని అక్కడ విడిచి, అంబుష్ట ప్రమాణంలో వాయురూపమైన శరీరాన్ని అంటే యాతన శరీరాన్ని దాల్చి కర్మానుభవం కోసం యమభటులతో యమపురికి చేరువవుతాడు. ప్రారబ్ధకర్మ అనుభవించడానికి యాతన శరీరంతో జీవుడు పాపాత్ములతో కలిసి,యమపురి చేరుతారు. శార్ధకర్మలు సరిగ్గా ఆచరించకపోతే ఆప్రయాణం కూడా మరింత క్లేశాలతో కూడినదౌతుందట.

ఈనదిని దాటుటకు విభిన్న మార్గములు కలవు. అయితే ఒక విషయం గమనించవలసినది ఏమిటంటే.– కేవలం పాపాలు చేసినవారు మాత్రమే ఈనది గుండా ప్రయాణం చేయవలసి వుంటుంది. ఏ ఒక్కపాపం చేయనివారు మంచి కర్మలను చేయువారు,ఈ మార్గము గుండా అనగా దక్షిణ మార్గం గుండా రారు. ఇంకాచెప్పాలంటే యమలోకానికి రారు. ఈ నది దాటిన పిమ్మట పాపులు దక్షిణ ద్వారమునకు చేరుకుందురు. అపద్దమాడిన వారు నరకాన్ని చవి చూడాల్సిందే. ధఱ్మదేవత వెంట స్వర్గానికి బయలుదేరిన ధఱ్మరాజుకు ద్రోవలో వైతరిణి ఎదురయ్యింది. ద్రోవంతా దుర్గంతో నికృష్టంగా వుంది. అంతా అంధకారము,మాసము,నెత్తురు,ఎముకలు,కేశాలు,ప్రేతాల గుంపులు ముసురు కుంటున్న ఈగలు,క్రిమికీటకాల కనిపిస్తున్నాయి.ఆ దుర్గంధాన్ని తట్టుకోలేక సొమ్మసిల్లిపోయాడు ధర్మరాజు. దుర్యోదనాదులు స్వర్గంలోవుంటే ఏపాపం చేయని
నాసోదరులు భార్య ఈ నరకంటో వుండడం ఏమిటి. అన్నాడు ధఱ్మరాజు. ఇంద్రుడు ధఱ్మరాజు అనుభవించిన ఆ నరకం కురుక్షేత్ర సంగ్రామ సమయంలో ఆయన ఆడిన అసత్య ఫలితమన్నాడు. “అశ్వతాంథమ అత: అని పెద్దగా అని కుంజర:” అని చిన్నగా పలికి గురువైన ద్రోణుడిని వంచించిన పాపానికి ఆ కొద్దిసేపటి నరకం అనుభవించాల్సి వచ్చిందని అన్నాడు. అపద్దమాడినవారికి నరకం తప్పకపోతే నరహత్య చేసన వారికి ఎలాంటి శిక్షలు వుంటాయో.

## హైదరాబాద్‌లో శ్రీగాయత్రి అర్చక బ్రాహ్మణ సమాఖ్య నూతన కార్యవర్గ ఎన్నిక



హైదరాడాద్: మార్చి 29వ తేదీన బాలనగర్ మండలంలోని శ్రీజ్ఞానసాయి మందిరంలో శ్రీగాయత్రి అర్చక బ్రాహ్మణసంఘం కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ కార్యవర్గానికి గౌరవా ధ్యక్షులుగా బాలా నగర్ కార్పోరేటర్ కొందూరి నరేంద్రాచార్యులు,ఉప గౌరవాధ్యక్షులుగా యన్. శ్రీనివాసాచార్యులు,వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు కాసుల మురళీధర్‌శర్మ ఉపాధ్యక్షులుగా యం.రాఘవేంద్ర శర్మ,కార్యనిర్వాహక ఉపకార్యదర్శిగా దోర్భల కాశీనాథ్ శర్మ, (కనకదుర్గ అధ్యక్షులు),కోశాధికారిగా యం.మోహన కృష్ణ,ఉపకోశాధికారి యం.చంద్రప్రకాష్, సలహాదా రులుగా టి.రంగాచార్యులు,యం.గణేశశర్మ,కార్యవర్గసభ్యులుగాటి.రమేష్‌శర్మ, యన్. కామేష్‌శర్మ, టి.వి.నాగరాజశర్మ, యం.సుజిత్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

*గత సంచిక తరువాయి . . .*

***నమస్కారం ఎవరికి పెట్టాలి?***

***జవాబు:*** చాలా మంచిప్రశ్న. మన సంస్కృతి ప్రకారం,పెద్దలు, పూజ్యులు, గురువులు అందరికీ నమస్కరించి, ఆశీర్వచనం తీసుకోవడం శ్రేయస్కరము. అయితే అందరిలోనూ పూజార్హత గమనించి,నమస్కరించుట ద్వారా సంస్కారం పెరిగి భక్తి,జ్ఞాన మార్గాలు అందుకొనే స్థాయి వస్తుంది. బ్రాహ్మణులలో అధిక విద్యావేత్త అందరిచేత నమస్కరింపదగిన వాడు,క్షత్రియులలో వ్యవహార వేత్త,వైశ్యులలో వ్యాపారవేత్త స్థాయిలను బట్టి శూద్రులలో వయసును బట్టి పెద్దా,చిన్నా నిర్ణయించి గౌరవం చేయమని పెద్దల వాదన.బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులలో **"సంధ్యాహీనో శుచిర్నిత్యం। అనర్హ సర్వకర్మసు"** అని శాస్త్ర వచనం. సంధ్యావందనం చేయని బ్రాహ్మణ,క్షత్రియ,వైశ్యులు మైలవారితో సమానం. కావున సంధ్యావందనం చేయనివారి నుండి ఆశీర్వచనం తీసుకోకూడదు.నమస్కరిం పకూడదు. నిద్రించు వారు, భుజించు వారు,దంత ధావనం చేయు వారు,స్నానం,పూజ చేసుకొనువారికి ఆ సమయాలలో నమస్కరిం చకూడదు. ఇక స్త్రీల విషయంలో సౌభాగ్య చిహ్నములు అయిన పసుపు,కుంకుమ,రెండు చేతులకు గాజులు,అంచుకలిగిన చీర,తలలో పుష్పములు ధరించు వారికి నమస్కరించవలెను. సౌభాగ్యం లేని పెద్ద వయసు స్త్రీలకు నమస్కరించు విషయంలో వయోధర్మమే ప్రాధాన్యం. అట్లే ప్రతి నమస్కారం మరియు ఆశీర్వచనం చేయు స్థితిలో లేనివారికి నమస్కరించకూడదు అని శాస్త్రం.అశౌచములో వున్నవారికి నమస్కరించకూడదు.అశౌచములో వున్నవారు ఎవరినీ ఆశీర్వదించ కూడదు.

***షష్ఠిపూర్తి ఎపుడు చేసుకోవాలి?ఎందుకు చేసుకోవాలి? ఎలా చేసుకోవాలి?***

***జవాబు:*** 60సంవత్సరములు పూర్తి అయి,61వ సంవత్సరం నడుస్తుండగా, షష్ఠిపూర్తి కార్యక్రమం చేసుకోవాలి. 60వ సంవత్సరము నిండిన తర్వాత 61వ సంవత్సరం నుండి శేషజీవితమంతా సుఖమయంగా నడవడం కోసం,నవగ్రహ శాంతి,నక్షత్ర శాంతి,ఆయుష్య హెూమం వంటివి చేసి,శరీర ఆరోగ్య సిద్ధికి సూర్యనమస్కారములు, అపమృత్యుంజయ హెూమం వంటివి చేయుట మరియు షష్ఠిపూర్తి కల్పములో చెప్పిన రీతిలో దాన కార్యక్రమములు మరియు మంత పారాధనలు చేయుట ద్వారా జరిగిన 60పంవత్సరములు చక్కగా జరిగినందుకు కృతజ్ఞతాపూర్వకంగాను, రాబోవు కాలమంతా సుఖమయంగా వుండేందుకు ప్రార్ధనాపూర్వకంగా ఈ షష్ఠిపూర్తి కార్యక్రమం చేసుకోవాలని పెద్దలు చెబుతారు. ఈ షష్ఠిపూర్తికి అను గుణంగానే మృత్తికా స్నానాదులు,పంచగవ్య ప్రాసన,వేద పారా యణం వంటివి కల్పములో చెప్పబడినవి. ఇదే రీతిగా 71వ సంవత్సరం లోను,81వ సంవత్సరంలోనూ చేయవలసిన కల్పములు కూడా కలవు. వీటికి రుద్రరథశాంతి,భీరరథశాంతి,సహస్ర చంద్రదర్శనం అని పేర్లు.

***తల స్నానము ఎప్పుడు చేయవచ్చు? ఎప్పుడు చేయకూడదు?***

***జవాబు:*** పురుషులు నిత్యం ఉదయ కాలంలో తల స్నానం చేసిన తర్వాత మాత్రమే పూజాదీకాలు నిర్వహించాలి. స్త్రీలు మాత్రము శుక్రవారం మాత్రమే తలస్నానం చేయాలి. స్త్రీ రోజూ తలస్నానం చేయకూడదు. ఏదైనా శుభకార్యములు,వ్రతములు చేయు రోజు తప్పని సరిగా తలస్నానం చేయాలి. శరీరమునకు నూనె వ్రాసుకుని అభ్యంగన స్నానం చేయు విషయంలో ఆడవారికి శుక్రవారం,మగవారికి శనివారం విశేష దినములు. భోజనం చేసిన తర్వాత మరియు మధ్యాహ్నం 12గంటల తర్వాత ఈభ్యంగన స్నానం చేయరాదు.

**కాళీ,చండీ వంటి ఉగ్రదేవతల ఆరాధనలు అందరూ చేయవచ్చా?**

***జవాబు:*** మీ ఆలోచనలు తప్పు. కాళీ,చండీ నృశింహ ఉగ్రదేవతలు కారు.వారి ఉద్భవము ఉగ్రకర్మలకోసం జరిగినవి. చండీ, కాళీ,నృశింహ అవతారములు రాక్షస సంహారం కోసం జరిగాయి. రాక్షస సంహారం అనంతరం దేవతలు ఆమూర్తులను శాంతింపచేసిన తర్వాత అందరూ హర్షించారు. అటువంటి శాంతమూర్తులను మాత్రమే మనము ఆరాధిస్తున్నాం. వారి ఉద్భవ సమయంలో ఎవరూ అర్చించలేదు. బండారుసుడిని సంహరించుటకు ఉద్భవించిన లలితాదేవిని ఆవిడ ఉద్భవంతోనే అర్చనలు ప్రారంభించారు. అందువలన మనం రుద్రదేవతగా అభివర్ణించడం లేదు. అదే కాళీ,నృశింహ అవతారాలు ఉద్భవించడంతోనే యుద్ధం చేశారు. అందువలన వారిని మనం ఉగ్రమూర్తులుగా భావిస్తున్నాం. అది మన పొరపాటే. దేవతలనుఆరాధించిన వ్యక్తి యొక్క మనస్తత్వము ఆధారంగాను,అతని ఆలోచన ప్రకారం ఉగ్రం, సౌమ్యం దేవతల యొక్క తత్వాలను వర్గీకరించడం తప్పు.అందరి దేవతలు పూజాకార్యక్రమములో సౌమ్యమూర్తులే,అనుగ్రహ మూర్తులే.

***రికమండేషన్‌తో దైవదర్శనం చేయడం ఎంత వరకు మంచిది?***

***జవాబు:*** దైవ దర్శనానికి రికమండేషన్‌తో వెళ్ళాలి అన్న ఉద్దేశ్యంతో ఉన్నవ్యక్తి దేవుని దర్శనం కోసం కంటే రికమండేషన్ చేసేవారికోసం ఎక్కువగా దృష్టి వుంచాల్సి వుంటుంది. దేవాలయంలో దేవుని ఎదుట ఒక అరగంట మాత్రమే గడుపగలుగతాము. కానీ రికమండేషన్ కోసం ఎక్కువ సేపు దృష్టివుంచుతాడు. అలాగే కూడా తన సన్నిధిలో ఎక్కువగా వేచివుండే భక్తులే నిజమైన వి.ఐ.పి.లు. కానీ వి.ఐ.పి లైన్‌లో వెళ్ళేవారు వి.ఐ.పిలు కారు. లైన్‌లో ఎక్కువ సేపు నిలబడి భగవన్నామం చేసుకుంటూ, దైవదర్శనం ఒక్క నిముషంతో ముగించినా అది విశేషమైన ఫలితాన్నినిస్తుంది.వి.ఐ.పి.లైన్‌లో వెళ్ళేవాళ్ళు నిజమైన భక్తులకు అవరోధం చేయువారు,వారిని పురాణ కాలంలో భక్తులకు అవరోధం కలిగించిన రాక్షసులతో పోల్చవచ్చును.మరలా రాక్షస సంహారం బాధ్యత కూడా ఆ భగవంతుడే స్వీకరించవలసి వుంటుంది. భగవత్ దర్శనం కోసం మామూలు లైన్‌లో నిలబడిన భక్తుడు వి.ఐ.పిలకు శాపాలు పెడుతూనే వుంటాడు.మీరు ప్రత్యక్షంగా పరిక్షించుకోవచ్చు. రాజరికాలు వున్నవారు సన్యాసులు, వారికి మాత్రం భక్తులతో కాకుండా విడిగా వెళ్ళి దర్శనంచేసుకొనే హక్కువున్నది.

మిగతా ప్రక్కపేజీలో . . .

# శాంతి మంత్రాలు -సంకలనం: అనుసృజన ఐ. ప్రభాకరరావు,హైదరాబాద్.

తరతరాలుగా కొన్ని ప్రార్థనా శ్లోకాలు శాంతి మంత్రాలుగా పరిగణింపబడి ప్రసిద్ధి చెందాయి,అందులో కొన్ని ముఖ్యమైన మంత్రాలు,వాటి భావం ఈ దిగువన సంక్షిప్తంగా వివరించ బడింది.మనం ఏ పనిచేయాలనుకున్నా అందుకు కావలసిన మానసిక స్థితిని కలిగి వుడడం అత్యంత ఆవశ్యకము. ఏ పని చేయబోతున్నామో,అందుకు తగిన మానసిక స్థితిని చేకూర్చు కొని,ఆ తర్వాత ఆపని చేసినట్లయితే అద్భుతమైన ఫలం సిద్ధి స్తుంది. మన దేవాలయాల్లో అనేక ప్రాకారాలు నిర్మించడానికి ఇదే కారణం. మనం ఒక ప్రాకారాన్ని ఒక ప్రదక్షిణ చేస్తూ, మనసు లో ఇతర ఆలోచనలు రానీయకుండా చివరకు దైవ దర్శనార్థం గర్భగుడిలోనికి వెళ్ళినపుడు మనం నిండు మనసు తో దైవచింతనలో లఘ్నంకావడానికి సాధ్యమవుతుంది. సాధార ణంగా ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం తలపెట్టినపుడు,ప్రారంభం లోనూ చివరిలోనూఈ శాంతి మంత్రాలు పఠించడం పరిపాటి. తత్ ఫలితంగా మన మనస్సుకు శాంతి చేకూరు ఆ కార్యక్రమం లో మరింత ఏకాగ్రతతో లీనమౌతాము.

వేదమంత్రాలన్నీ **ఓంశాంతి:,ఓంశాంతి:,ఓం శాంతి:** అని సమాప్తమవుతాయి. శాంతి అంటే ప్రశాంతత అని అర్థం. ఆధ్యాత్మికం,ఆదిభౌతికం,ఆది దైవికం, అనే మూడు రకాల క్లేశాల నుండి మనం శాంతిని పొందడానికి ముమ్మారు శాంతి: అని ఉచ్చరించుతాము. ఆ మూడు రకాల క్లేశాలు సంక్షప్తంగా-

**1.అధ్యాత్మికం:** స్వయంకృతాపరాధం. అంటే మనవల్లనే మనకు వాటిల్లే క్లేశాలు. శరీరక రుగ్మతలు.మానసిక సమస్యలు మొదలైనవి ఈ కోవలోకి వస్తాయి.

**2.ఆది భౌతికం:** ఇతర ప్రాణుల వలన మనకు వాటిల్లే క్లేశాలు.

**3.ఆది దైవికం:** దేవతల వలన ప్రకృతి శక్తుల వలన మనకు సంభించే క్లేశాలు,వర్షం,పిడుగుపాటు అగ్ని మొదలైన వాటి మూలంగా కలిగేవి.శాంతి: శాంతి: శాంతి: అని ఉచ్చరించ డంవల్ల ఈ మూడు రకాల క్లేశాల నుండి మనకు విముక్తి కలిగించమని ప్రార్థించి నట్లు అవుతుంది. మూడుసార్లు ఉచ్చ రించడంలోని అంతరార్థం ఇదే.

**మంత్రములు:-**

*ఓం శంనో మిత్ర: శం వరుణ: శంనో భవత్వర్యమా,*
*శంన ఇంద్రో బృహస్పతి: శంనో విష్ణు రురుక్రమ:*
*నమో బ్రహ్మణే నమస్తే వాయో త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి*
*త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి ఋతం వదిష్యామి*
*సత్యం వదిష్యామి తన్మామవతు తద్వక్తార మవతు*
*అవతు మాం అవతు వక్తారమ్ ॥*

ఓం శాంతి: ఓం శాంతి: ఓం శాంతి:

**అర్థం:** సర్వ శక్తిమయం. ఈ ప్రపంచమంతా శక్తియొక్క నాట్యమే. కంటికి కనిపిస్తూ బాహ్యప్రపంచాన్ని నడిపించే స్థూల శక్తులనైనా కనిపించని అంతరిక ప్రపంచాన్ని నడిపించే సూక్ష్మశక్తులనైన ఒక దైవంగా ఎంచారు పురాతన కాలపు ఋషులు.ఈ దైవాలను అభిమాని దైవాలని పేర్కొన్నారు.ఒకో దేవత ప్రపంచంలో ఒకదాన్ని మానవుని లో ఒకదాన్ని నడిపించేదిగా స్వీకరించబడ్డాయి.

**ఉదాహరణకు:** సూర్యునికి కంటికి అభిమాన దేవత హవ్యముడు. పగటికి ప్రాణానికి అభిమాని దేవత మిత్రుడు. మానవుడు ఈ దేవతలతో అంటే ప్రకృతి శక్తులతో కలిసి, మెలసి జీవించాలని ఉపదేశింపబడింది.మనలను కాపాడమని ఈ మంత్రం ఆయా దేవతలను ప్రార్థిస్తుంది.

***భావం:*** ప్రాణానికి పగలుకు అధిష్టాణ దేవతైన మిత్రుడు మాకు మేలు చేయు గాక. ప్రాణంలో ఒక భాగమైన అపానవృత్తికి రాత్రికి అభిమాన దేవతైన వరుణుడు మాకు మేలు చేయు గాక. కన్నులకు సూర్యమండలానికి అభిమాన దేవతఅయిన అర్యముడు మాకు మేలు వనరించుగాక. చేతులకు బలానికి అభిమాని దేవతఅయిన ఇంద్రు డు మరియు వాక్కుకు బుద్ధికి అభిమాన దేవతఅయిన బృహస్పతి మాకు శుభం చేకూర్చు గాక.పాదాలకు అభిమాన దేవత మరియు విస్తీర్ణమైన పాదములు గల సర్వవ్యాపి అయిన విష్ణువు మాకు మేలు వనరించుగాక.బ్రహ్మమునకు నమస్కారము. ఓ వాయూ! నీకు నమస్కారము. నీవే ప్రత్యక్ష దైవమై వున్నావు. నువ్వే ప్రత్యక్ష బ్రహ్మవని చెబుతున్నాను. నువ్వే ఋతం అనీ,నువ్వే సత్యం (ఋతం, సత్యం అని రెండు) పదాలు సత్యమనే దానిని సూచి స్తాయి. ఋతం అన్నది వ్యవహారిక సత్యం.

***ఉదాహరణకు:*** సూర్యుడు తూర్పున ఉదయించడం,పశ్చిమాన అస్త మించడం మనం చూచే నిత్య సత్యం. అంటే ఇది వ్యవహారిక సత్యం. కానీ సూర్యుడు ఉదయించడం కానీ,అస్తమించడం కానీ లేదన్నది పరమార్థిక సత్యం. అలాగే ప్రపంచం,దాని కదలికలు యావత్తు సత్యమే. అనగా ఇది వ్యవహారిక సత్యం. కానీ భగవంతుడు నేపథ్యంలో వుంటూ ఈ ప్రపంచను నడిపిస్తూ ఉన్నాడని అన్నది పారమార్థిక సత్యం అని నొక్కివక్కాణి స్తున్నాము. ఆ బ్రహ్మం విద్యార్థి అయిన నన్ను రక్షించుగాక.

ఆయన ఆచార్యుని రక్షించుగాక. నన్ను ఆచార్యుని రక్షించుగాక. త్రివిధ పాపములు శమించుగాక.

***ఓం పూర్ణమద: పూర్ణమిదం పూర్ణాత్పూర్ణ ముదత్యతే***
***పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవా వశిష్యతే.***
***ఓం శాంతి: ఓం శాంతి: ఓం శాంతి:***

మిగతా 24వ పేజీలో . . .

23వ పేజీ తరువాయి . . ..

యావత్ ప్రపంచం అందులోని జీవరాశులు భగవంతుని నుండే ఉద్భవించాయి. అందుచేత ప్రకృతిని ఇతర జీవులను ప్రేమించడం భగవంతుడిని ప్రేమించడమే అవుతుంది. ఈ మంత్రం ఈ సత్యాన్నే సూచిస్తుంది.

**భావం:** భగవంతుడు పూర్ణుడు. ఈ ప్రపంచం పూర్ణమైనది. పూర్ణుడైన ఆ భగవంతుడి నుండే పూర్ణమైన ఈ ప్రపంచం ఉద్భవించింది.పూర్ణం నుండి పూర్ణాన్ని తీసిన తర్వాత కూడా పూర్ణమే మిగిలి వుంటుంది.

**ఓం అసతోమా స్వర్గమయా తమ సోమా జ్యోతిర్గమయా!!**
**మృత్యోర్మ అమృతంగమయ ఓం శాంతి శాంతి: శాంతి:**

మనం జీవించడానికి సాధనలను అనుష్ఠించి ఉన్నతమైన అనుభవాలను ప్రాప్తించుకుని భగవంతుడ్ని పొందడానికి ఏర్పర్చబడ్డ ఒక అభ్యాస ప్రదేశమే ఈ ప్రపంచం. ఈ సత్యాన్ని విశ్మరించి ఈ ప్రపంచమే ఆది, అంత్యం అని భ్రమించి జీవించడానికి మనం ప్రయత్నిస్తాం. ఈ అవాస్తవిక స్థితి నుండి వాస్తవిక స్థితికి మనలను తోడ్కొను పోవడానికై ప్రార్థిస్తుంది ఈ మంత్రం. అందుకే దీనిని **అభ్యారోహ మంత్రం** అని కూడా అంటారు. అభ్యారోహ అంటే ఆరోహించడమి అర్థం. జపించేవారిని ఆరోహింప చేస్తుంది ఈ మంత్రం.అంటే మనలను ఉన్నతమైన స్థితికి తీసుకువెళ్తుంది.

**భావం:** అవాస్తవిక స్థితి నుండి వాస్తవిక స్థితిని నన్ను తోడుకుని వెళ్ళుదువు గాక. అజ్ఞానందకారం నుండి జ్యోతిస్వరూపానికి నన్ను తొడ్కొని పోవుదువు కాక. మరణం నుండి మరణరహిత ఉన్నత స్థితికి నన్ను చేర్చెదవు గాక.

***ఓం స్వస్తిప్రజాభ్య: పరిపాల యన్తాం,న్యాయేన మార్గేణ మహీం మహీశాహ:***
***గోబ్రాహ్మణభ్య: శుభమస్తు నిత్యం,లోకాసమస్తా సుఖినో భవంతు***
***కాలే వర్షతు పర్జన్య: పృధివీ సస్యశాలినీ దేశోయం క్షోభర హితో,సజ్జనా సంతు నిర్భయ:***
***అపుత్ర పుత్రిణ సంతు పుత్రిణ సంతు పౌత్రిణ:***
***అధనా సధనా సంతు జీవంతు శరదా సతం***
***సర్వేభవంతు సుఖిన: సర్వేసంతు నిరామయా:***
***సర్వేభద్రాణి పశ్యంతు, మా కశ్చిద్ దుంఖ:భాగ్ భవేత్***
***ఓం సర్వేశాం స్వస్తిర్ భవతు,ఓం సర్వేశాం శాంతిర్భవతు***
***ఓం సర్వేశాం పూర్ణం భవతు, ఓం సర్వేశాం మంగళం భవతు***
***ఓం శాంతి: ఓం శాంతి: ఓం శాంతి:***

**భావం:** ఈ దేశాన్నేలే మహారాజు న్యాయ మార్గంలో చరిస్తూ,ప్రజారంజకంగా పరిపాలించు గాక. ఆయనకు సకల శుభములు వనగూడు గాక. గోవులు (పురాతన కాలంలో సంపదను గోవుల సంఖ్యతో లెక్కించేవారు) వేదవిధులు బ్రహ్మజ్ఞానులు సాధు సత్పురుషులు సదా శుఖసంతోషాలతో జీవించుగాక.ఈ లోకంలోని సమస్త జనులు సుఖంగా జీవించెదరు గాక.

వర్షఋతువులో వర్షాలు సమృదిద్ధిగా కురిసి అంతటా సజ్జన్యం వ్యాపించి,భూమాత తరులతా గుల్మాదులతో సస్యశ్యామలమై శోభించుగాక.దేశంలో ఎటువంటి సంక్షోభాలు వాటిల్లకుండుగాక.సాధు సజ్జనులు నిర్భయంగా గావించెదరు గాక. పుత్రులు లేనివారికి పుత్రులు కలుగు గాక. పుత్రుల కలవారికి మనుమలు కలుగు గాక.పేదవారు కానీ,ధనవంతులు కానీ నిండు నూరేళ్ళు జీవింతురు గాక. ఎక్కడ చూసినా సమస్త జనులు సుఖసంతోషాలతో వర్ధిల్లెదరు గాక. ప్రజలందరూ రోగ రహితులై పూర్ణారోగ్యంతో జీవించెదరు గాక.ఏ ఒక్కరూ కూడా అభద్రతా భావం లేకుండా నిర్భయంగా జీవనం గడుపుదురు గాక.ఎవ్వరికీ ఏనాడు ఎలాంటి దు:ఖము కలుగకుండు గాక.
ఎటుచూసినా సుఖ సంతోషాలే కన్పట్టుగాక
అంతటా ప్రశాంతత నెలకొని వుండు గాక
అంతటా సమృద్ధి,సంతృప్తి కనిపించుగాక.
సర్వత్రా శుభములతో కూడిన వాతావరణం నెలకొని వుండు గాక.శాంతి కలుగుగాక, శాంతి కలుగు గాక, శాంతి కలుగు గాక.

**సమాప్తం**

శ్రీజిల్లెళ్ళమూడి అమ్మ మార్చి 18వతేదీ జయంతి సందర్భంగా ...

# అమ్మమాట

-శ్రీముళ్ళపూడి పాండురంగ సాయినాథ్,హైదరాబాద్.



**చి**న్నారి,పొన్నారి చిరుత కూకటినాడు రచయించింది. మరో కొత్త చరిత్ర అంటారు బాల్యం లోనే బృహత్ కావ్యాన్ని రచించిన ప్రౌఢ కవి శ్రీ నాధుడు. ఆధ్యాత్మిక పధంలో అటువంటి మహనీయు రాలు **"అమ్మ'**. బాలికగా ఉన్నప్పుడే అటు పండితు లనూ,పామరులను రంజింపచేసిన మహనీయురాలు **"అమ్మ"**. చైత్రశుద్ధ ఏకాదశి నాడు (28-3-1923)నాడు జన్మించింది అమ్మ. పసితనంలోనే తల్లిని కోల్పో యింది. నిత్యసేవకు రాలు. బ్రాహ్మణ కోడూరులో శ్రీవాసు దాసు గారు వుండేవారు. వాల్మీకి రామాయణంను వెలుగులోకి తెచ్చిన మహనీయుడు. తెలుగువారికి ఆంధ్రవాల్మీకిగా తెలిసిన యోగ సంపన్నులు. ప్రతిదినం ఆయన ఆశ్రమానికి ఎందరెందరో వచ్చి ఆయన దీవవెనలు అందుకొనేవారు. అమ్మగారి బాబాయి అయిన దాసు బ్రహ్మంగారు అమ్మను (తన అన్నగారి కుమార్తె- తల్లి వేరు) అని బాలికగా ఉన్నప్పుడు పరిచయం చేశాడు.

అలాగు నా పాపం? అని సానుభూతిని ప్రకటించారు వాసుదాసుగారు. అమ్మను దగ్గరకు తీసుకుని, అమ్మను తన గుండెలకు అదుముకుని ఏమ్మా! నీకు అమ్మ లేదుగా అందరికీ నీ మీద ప్రేమ పడేట్టు ఆశీర్వదించేదా? అని స్వామివారు వాత్సల్యంతో అడిగారు. వెంటనే అమ్మ నా మీద ఎవరికీ ప్రేమ వున్నా, లేకపోయినా నాకు మాత్రం అందరిమీదా ప్రేమ వుండేటట్లు ఆశీర్వదించండి అన్నది అమ్మ చిన్నగా. వాసుదాసు స్వామివారే ఆశ్చర్యంతో అందేంటమ్మా నీకోరిక భలే చిత్రంగా వున్నదే.నీమీద ప్రేమ అవసరం లేకపోవడమేమిటి? నీకు అందరిపైనా అనుక్షణం ప్రేమ వుండటమేమిటి? అన్నాడు. అమ్మ తత్వం అవగాహన అయ్యింది. ఇక దీవవెనలకు కొదవే మిటి? అమ్మ దివ్య జననీ అయ్యింది.

**శాంభవీ ముద్ర:** మాటలు రాని వయసు అమ్మకు. ఒకసారి అమ్మ తెనాలి వెళ్ళింది. తల్లితో అక్కడ ఒక దానిమ్మ చెట్టుక్రింద ఎడమ కాలును ముందుకు చాచి,కుడికాలును వెనక్కు మడత వేసి, దానమ్మ పూవును చేతిలో పట్టుకుని శ్వాస ఆపివేసి నల్లగుడ్డ తీసుకొని వచ్చి నిశ్చలంగా ఆరమోడ్పు కన్నులతో కూర్చున్నది అమ్మ. ఏమిటి అమ్మా! ఇలా కూర్చున్నావు? అని ప్రశ్నించింది పెద్దతల్లి. శాంభవీముద్ర అని నిర్లిప్తంగా చెప్పింది అమ్మ. పెద్దతల్లి ఆశ్చర్యపోయింది. మాటలే సరిగా పలుకలేని వయసులో శాంభవీముద్ర మాటేకాదు, అభ్యాసనము అంటూ పట్టలేని ఆనందం పొందింది పెద్ద తల్లి.

**కరుణకు హద్దులేదు:** అమ్మ తల్లితో పోతుంది. తల్లి అమ్మ చేతిని పట్టుకొని నడిపిస్తుంది. కానీ మధ్యలో అమ్మ తల్లి చేతిని తప్పించుకుని వెనుకకు పోతున్నది. దారి ప్రక్కన ఒక గ్రుడ్డి ఆమె వున్నది. ఆమె కుంతి కొడుకు, ఇద్దరు గ్రుడ్డి కూతుళ్ళు కూర్చుని ఆడుకుంటున్నారు. వారిని అమ్మ చూసింది. హృదయము కరుణారస మయ్యింది. తన వద్ద యెంతో డబ్బు వుంటే వీరికి ఇచ్చి వుండే దానిని గదా అని అనుకు న్నది. తల్లి దగ్గరికి వెళ్ళి డబ్బు అడగడానికి అమ్మ సంకోచించింది. వెంటనే చేతికి వున్న బంగారు గాజు తీసి ఆ బిక్షుకి చేతిలో వుంచింది. తల్లి కేక వినగా గబ గబా తల్లి యొద్దకు వెళ్ళింది. **ఇది అమ్మ జాలికి ఒక ఉదాహరణ.** దాసరధీ కరుణా పయోనిధి అంటాం. శ్రీరాముని చూచి శ్రీరాముని గూర్చి. ఇపుడు అమ్మను గూర్చిఏమనాలి?

**ఒకటే చూపు:**

ఒకరోజు అమ్మవద్దకు వచ్చి అమ్మా! నాకు ఏదైనా మంత్రోపదేశం చేయండి,రోజూ దానిని పూర్తిగా శ్రద్ధగా చదువుకుంటానని కోరింది. అమ్మ ఆమెను కుశల ప్రశ్నలు వేసి,తల్లీ! నీకు కోడళ్ళు.అలుళ్ళు వచ్చారా ? అని అడిగింది. అందుకు ఆమె వచ్చారు అమ్మా అని చెప్పింది. వెంటనే అమ్మ ఆమెలో కూతుళ్ళను,కోడళ్ళను ఒకే విధంగా చూచుకో, అలాగు కొడుకులను,అల్లుళ్ళను ఒకే రకంగా చూసుకో. ఈవయసులో చేయవలసిన సాధన ఇదే. **అద్వైతం అంటే కూడా ఇదే అని ఉపదేశించింది.**

**అమ్మకోరిక:** ఒకసారి ఒక జ్యోతిష్కుడు అమ్మతో ఏవైనా ప్రశ్నలు వేస్తే సమాధానాలు ఇస్తానన్నాడు. ఏ ప్రాణి ఆకలితో బాధపడకుండా వుండే రోజు ఎపుడు వస్తుందో చెప్పండి అని కోరింది. అతడు ప్రశ్నకు నిశ్చేష్ఠుడ య్యాడు. అమ్మ వాత్సల్యం అటువంటి ప్రశ్నను వేసింది అని గ్రహిం చాడు. ఆ జ్యోతిష్యుడే కాదు అందరూ ఆ విషయాన్ని గ్రహించి ఎవరు ఎంత వరకు తోడ్పడగలరో అంతవరకు తోడ్పడాలి.

**మార్గం ఒక్కటే:** సుఖానికి మార్గ ఒక్కటే! ఏది జరిగినా పైవాడు (దైవం) చేశాడనుకోవడమే అంటుంది అమ్మ. ఏది ఇచ్చినా, ఒడిపట్టే స్వీకరిం చాలి అని ఆమె జీవితం తెలుపుతుంది. అప్పుడే సుఖం కలుగుతుంది. చెదరని సుఖం నిలిచివుంటుంది.

ఈనెల ఏప్రెల్ చైత్ర శుద్ధ ఏకాదశి (మార్చి 28) అమ్మ జయంతి. జయహో మాత. శ్రీ అనసూయ శ్రీరాజరాజేశ్వరి శ్రీపరాత్పరి.



# గాయత్రీ మంత్రార్థం

- శ్రీకంఠంరాజు వెంకటేశ్వర్లు,నెల్లూరు.



*భూర్భువస్సువ: తత్ సవితుర్వరేణ్యం*
*భర్గోదేవస్య ధీమహి: ధీయోయోన: ప్రచోదయాత్॥*

ఈమంత్రం బుద్ధి స్పష్టతకై ప్రాప్తిస్తుంది. అంతరాయం నుంచి ఉద్భవించే బుద్ధి ధీహి అను వాటిని అంతర్‌బుద్ధిని జాగృతం కావించమని సూర్యభగవానుని ఈ మంత్రం ప్రార్థి స్తుంది. ఇది వరాలను అనుగ్రహించే మంత్రం. మంత్రాలకు తల్లిలాంటిది. ఇక ఈ మంత్రం మూడు భాగాలుగా విభజిస్తే ఒకటి – ఓం అంటే – ఇది ప్రధాన ప్రణవ మంత్రం,భగవంతుని యొక్క నాథ స్వరూపం. నశించని వేదాలనుంచి ఉద్భవించినది. సకల మంత్రములు ఈ ఓం శబ్ధముతో మొదలిడ బడి యున్నవి. రెండవది. భూ: భువ: సువ: – ఇవి దివ్య వ్యాహృతులు. (పదాలు) వరుసగా భూలోకము,పితృలోకము, దేవలోకము,పైన ఉద హరించిన ప్రణవ మంత్రపు విపులమైన వ్యాహృతులు దివ్యశక్తి కలిగినవి. ఈ స్థూల స్థితిలో మూడు లోకాలు పిలువబడి వున్నవి. సూక్ష్మస్థితిలో వీటిని శరీరము,మనస్సు ప్రాణములుగా చెప్పబడి వున్నవి.మూడవది? తత్ తవితుర్వరేణ్యం. భర్గోదేవశ్యధీమహి:– ఇది సావిత్రి మంత్రంగా పేర్కొనబడినది. నాలుగవది.సృష్టి– సర్వలోక కారకుడైన ఆ దైవం యొక్క జ్యోతిర్మయ ప్రశస్తమైన రూపమును ధీమహి– అంటే ధ్యానిద్దాం.ఇలాగే ప్రణవం= వ్యాహృతి,సావిత్రి కలిసిందే గాయత్రీ మంత్రం.

**"గాయతాం గాయతే హితి గాయత్రి"** ఈ మంత్రం జపించేవారిని తరింప చేస్తుంది. కనుక గాయత్రి అను పూరు గాంచినది. ఈమంత్రం యొక్క పూర్తి తాత్పర్యం టీకాతో సహా క్రింది విధంగా వివరింపబడింది.

**ఓం=** ప్రణవ మంత్రం గాను,**భూర్భువస్సువ: =**భూ:,భువ: ,సువ: అనే వ్యాహృతులుగానూ యుందున్న **య: =** ఎవరు,**మ: =** మను **,ధీయ: =** బుద్ధిని,**ప్రచోదయాత్ =** ప్రేరేపిస్తారో,**తవితుహ: =** సక లాన్ని సృష్టించేవారైన **తత్ =** ఆ, **దేవశ్య =** దైవం యొక్క**వరేణ్యం =** ప్రశస్యమైన,**భర్గ: =**జ్యోతిర్మయ రూపాన్ని,**ధీమహి =** ధ్యానిద్దాం.

**తార్పర్యం**- ప్రణవ మంత్రంగాను,భూ:,భువ:,సువ:,అనే వ్యాహృ తులుగాను,వుంటూ ఎవరు మన బుద్ధిని ప్రేరేపిస్తారో సమస్తాన్ని సృష్టించే ఆ దైవ జ్యోతిర్మయ రూపాన్ని ధ్యానిద్దాం.

**ముగింపు:** ఈమంత్రాన్ని గరుముఖంగా నేర్చుకొని ఉష:కాల మందు మిట్టమధ్యాహ్నవేళ సూర్యాస్తమయమందు శక్తాను సారంగా,స్వరయుక్తంగా జపిస్తారో వారు సర్వోన్నత స్థితిని పొంద గలరు. ఈమంత్ర రాజము యావత్ ప్రపంచానికి వేదోక్త విధంగా వర్తిస్తుంది.

## దేవాదాయ ధర్మాదాయ శాఖ గురించి మీకు తెలుసా?

×ఆంధ్రప్రదేశ్ (ఉమ్మడి)లో దేవాదాయ ధర్మాదాయ శాఖ అనే భూతం దేవాలయాలను పట్టిపీడిస్తుంది.

×ముఖ్యంగా ఎండోమెంటు చట్టం 1987 హిందూదేవాలయాలను చావు దెబ్బతీసింది.

×దేవాలయ వ్యవస్థ పవిత్రతను దారుణంగా దెబ్బతీసింది. ఛిన్నాభిన్నం చేసింది.

×దేవాలయ వ్యవస్థ పూర్తిగా రాజకీయమైపోయింది.అవినీతిలో కూరుక పోయింది.

×వంశపారక అర్చకత్వాన్ని రద్దు చేయడం ద్వారా ఆర్థిక వ్యవస్థను చావు దెబ్బ కొట్టారు.

×అర్చకులను హీనమైన పరిస్థితులలోకి నెట్టేశారు. వారి కడుపు కొట్టారు.

×దేవాలయాలపై పూర్తి పెత్తనం ప్రభుత్వానిదే. కమీషనర్‌తో సహా ఉన్నతాధికారులందరినీ ప్రభుత్వమే నియమిస్తుంది.

×వీరి జీతభత్యాలను మాత్రం దేవాలయాల సొమ్మునుండి చెల్లిస్తారు.

×ధర్మకర్తలందరూ రాజకీయనాయకులే.

×దేవాలయాల ఆదాయంలో 15శాతం కప్పంగా(పన్ను) ప్రభుత్వానికి చెల్లించాలి.

×ఆడిట్ రుసుములు చెల్లించాలి.

×ఆర్జిత సేవల పేరుతో ప్రత్యేక దర్శనాల పేరుతో భక్తులను దోచేస్తు న్నారు.దేవాలయాల అభివృద్ధి ఉత్సవాలతోపాటు హిందూధర్మ ప్రచా రానికి మాత్రమే ఖర్చు పెట్టవలసిన ధనాన్ని,ప్రభుత్వ కార్యకలాపాలకు మళ్ళించడం అత్యంత దారుణం.

×వదాన్యులు భక్తితో ఇచ్చిన లక్షలాది ఎకరాల భూములు అన్యాక్రాంత మయ్యాయి.ప్రభుత్వానికి ఏ అవసరమొచ్చినా కనబడేది దేవుని భూమే.పోనీయండి. మరీ డబ్బులు లేక ధూపదీపనైవేధ్యాలకు నోచుకోని వేలాది దేవాలయాలు రాష్ట్రంలో వున్నాయి. వీటిని పట్టించుకుంటారా అంటే వాటి ముఖం కూడా చూడరు. భక్తులు నిర్మించుకున్న దేవా లయాల ఆదాయం కొంచెం పెరిగిందను కోండి వెంటనే అక్కడ వాలి పోయి పెత్తనం చేస్తారు.

×ఆదాయంతో ఉద్యోగుల జీతాలు చెల్లిస్తారు.

ఒకరకంగా హిందూ దేవాలయాలు జాతీయం చేయబడినాయని చెప్పవచ్చు.

×అర్చకుల పరిస్థితి మరీ దారుణం అటెండరు కంటే తక్కువ జీతం ఆరతి పళ్ళెం డబ్బులపై కూడా అధికారులదే పెత్తనం.

×హేళన పూర్వకమైన సూడిపోటి మాటలు ఉద్యోగుల నుండి, నాయ కుల నుండి అనుక్షణం వేధింపులు భరిస్తున్నారు పాపం.

×భగవంతుని భక్తునికి అనుసంధానించే అర్చకుడు ఎండోమెంటు కార్యాలయంలో అత్యంత దీనంగా టేబుళ్ళచుట్టూ తిరుగుతూ అక్కడి ఉద్యోగుల ముందు చేతులుకట్టుకుని ప్రాధేయపడవలసివస్తుంది.వీరికి ఎప్పుడు మోక్షం?

# జపమాలలో 108పూసలే ఎందుకు వుంటాయి?



హిందూధర్మం ప్రకారం పూజల సమయంలో శ్లోకాలు,మంత్రాలు చదివేటప్పుడు 108పూసలుండే జపమాలను సాధారణంగా ప్రతి ఒక్కరూ ఉపయోగిస్తుంటారు. అయితే జపమాలలో 108పూజలే ఎందుకుంటాయో అన్న విషయం ఎప్పుడైనా గ్రహించారా? పూసలు అదే 108 సంఖ్యలో వుండడానికి కొన్ని ఆశక్తికర విషయాలు పురాణ పుస్తకాల్లో తెలుపబడి వున్నాయి.

**మొదటి కథ:** శాస్త్రీయ ప్రకారం ఒక వ్యక్తి ఒకరోజులో 24గంటల్లో 24వేల600సార్లు శ్వాస తీసుకుంటారు.అంటే 12గంటల్లో 1800శ్వాస తీసుకుంటాడన్నమాట. ఈలెక్క ప్రకారం ఒక మనిషి దేవుని స్మరణలో భాగంగా జపమాల చేసేటప్పుడు 10వేల 800సార్లు చేయడం కష్టం కాబట్టి,చివరి రెండు సున్నాలను తీసివేసి 108నినిర్ధారించాడని చెబుతారు.

**రెండవ కథ:** మొత్తం 12రాశులున్న విషయంఅదరికీ తెలిఇసిందే. అలాగే ఈ రాశులతో 9గ్రహాలున్నాయి. మనిషి జాతకం ఈ రెండింటితో ముడిపడి వుంటుంది కాబట్టి.రాశుల సంఖ్యను గ్రహాలతో గుణిస్తే 108 సంఖ్య వస్తుంది. అందుకే జపమాలో 108 పూసాలను నిర్ధారించారట.108పూసలు మొత్తం విశ్వానికి ప్రాతినిధ్యం వహిస్తాయట.

**మూడవ కథ:** జ్యోతిష్యశాస్త్రంలో 27 నక్షత్రాలు వుంటాయని భావిస్తారు. ఒక్కో నక్షత్రానికి 4పాదాలుంటాయి.అంటే 27 నక్షత్రాలకు కలిపి మొత్తం 108పాదాలవుతాయి. జపమాలలోని ఒక్కోపూస ఒక్కో పాదానికి ప్రాతినిధ్యం వహిస్తుందట. ఇలా అన్నింటికీ మించి108ని అదృష్టసంఖ్యగా భావిస్తారు.

ఇక హిందూ ధర్మశాస్త్రం ప్రకారం 108సార్తు ఏదైనా స్తోత్రాన్ని చదవాలని చెబుతారు.108సార్లు కొలుస్తే దేవుని కరుణ వుంటుందని అందరి నమ్మకం.దానికి అనుగుణంగా జపమాలలో 108పూజలను నిర్ధారించడం జరిగిందని జ్యోతిష్యులు చెబుతుంటారు.

# ద్వాదశి రోజు బ్రాహ్మణ అన్న సంతర్పణ



**శ్రీవేదజనని వెల్‌ఫేర్ ట్రస్టు,వివాఖపట్టణం** వారు అన్న పూర్ణా పథకం క్రింద ప్రతినెలా ద్వాదశి సంతర్పణ,ప్రతినెలా ఏకాదశి ఉపవాసం చేసి,ద్వాదశిరోజున కనీసం ఒక బ్రాహ్మణునికి భోజనం పెట్టు సాంప్రదాయం మనలో చాలామందికి కలదు. ప్రతినెలా ఏకాదశి ఉపవాసం వుండి ద్వాదశిరోజున బ్రాహ్మణునికి భోజనంపెట్టుట చాలామందికి కుదరకపోవచ్చు. అటువంటి కోరికమేర ఇప్పటికే కొందరి పేరున ద్వాదశి సంతర్పణ నిర్వహిస్తున్నారు. నెలకు రూ.200/-లతో వారి పేరున నెలలో వచ్చు రెండు ద్వాదశిరోజులలో బ్రాహ్మణునకు అన్నదానం జరుపుతున్నారు దానికి చేయవలసినదల్లా,మీపేరు,గోత్రం,చిరునామా ఈ క్రిందమైల్‌కుగానీ లేక క్రింది చిరునామాకు తెలియపర్చుతూ రూ.200/-లు ఆన్‌లైన్‌లోగానీ,యం.ఓ.ద్వారా గానీ పంపి వివరాలు తెలియపర్చవలెను. ప్రతినెలా జరుగు ద్వాదశి రోజున అన్నదానం జరుగును.అన్నపూర్ణావేదజననీట్రస్టు.ఆర్గ్,**చిరునామా: వేదజననీ బ్రాహ్మణ వెల్‌ఫేర్ ట్రస్టు,201,వైనతేయ ఎన్‌క్లేవ్,చందనపుడి కాలని,ప్రహల్లాద పురం,విశాఖపట్టణం-530027.బ్యాంకు: శ్రీవేదజననీ బ్రాహ్మణ వెల్‌ఫేర్ ట్రస్టు,యస్.బి.హెచ్.ప్రహల్లాదపురం బ్రాంచ్,నెం.62442775906,**

## బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ శ్రీఐ.వై.ఆర్.కృష్ణారావుకు వినతి పత్రాలు



**నాకుమారునికిఉద్యోగం పర్మినెంటుకు శిఫారసు చేయండి!**

ఒంగోలు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో 2015నుండి వంటవానిగా కాంటాక్ట్ ఉద్యో గిగా పనిచేస్తున్నాడు.పర్మినెంటు ఉద్యోగిగానియమిం చేందుకు తగు శిఫారసు చేయాలని పూండ్ల వినోద్ తల్లి ఒంగోలుకు ఇటీవల వచ్చిన ఐ.వై. ఆర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.



**శ్రీవేణుగోపాల మరియు ఆళ్వారు దేవస్థాన అర్చకునిగా నియమించండి.**

ప్రకాశంజిల్లా నాగులుప్పలపాడుమండలం ఉప్పుగుం డూరులోనిశ్రీవేణుగోపాల మరియు ఆళ్వారాజుల స్వామి వార్ల దేవస్థానంలో గత 29సంవత్సరాలుగా అర్చకత్వం చేయుచున్నాను.2010నుండి పలు అర్జీలు దేవాదాయ శాఖ అధికార్లకు పంపనా అర్చకునిగా నిమించగలమని హామీ ఇచ్చా రని ఇప్పటికీ నియమింపబడలేదని, పర్మినెంట్ చేసేలా శిఫారసు చేయాలని దీవి శ్రీధరబాబు శ్రీఐ.వై.ఆర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.

# పేదబ్రాహ్మణులను ఆదుకుంటాం!

**బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య కార్యవర్గం ప్రకటన**



నెల్లూరు: పేద బ్రాహ్మణ కుటుంబాల సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ నెల్లూరు సంక్షేమ సమాఖ్య కృషిచేస్తుందని ఆ సమాఖ్య నాయకులు బలరామకృష్ణమూర్తి,రాంజీ,సాగి శ్రీనివాసశాస్త్రి,రామరాజు చెప్పారు. సమాఖ్య రాష్ట్ర కార్యవర్గం నెల్లూరులో ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ నూతన కార్యవర్గ సమాఖ్యను బలోపేతం చేస్తుందని తెలిపారు. **సి.ఏ విద్యార్థిని సాయిలక్ష్మి చదువుకు అయ్యే ఖర్చును రాష్ట్ర సమాఖ్య 3ఏళ్ళపాటు భరిస్తుందని చెప్పారు.** సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కె.బలరామకృష్ణమూర్తి(విజయవాడ),కార్యనిర్వాహక అధ్యక్షునిగా ముత్తనపల్లి ప్రసాద్,(నరసరావుపేట),సెక్రటరీ జనరల్‌గా శిరివరపు శ్రీధర్(గుంటూరు),ప్రధాన సలహాదారుడిగా యామిజాల రాంజీ (విశాఖ పట్టణం),ప్రధాన కార్యదర్శిగా యన్.వి.రామరాజు,కోశాధికారిగా ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్(నెల్లూరు),ఉపాధ్యక్షులుగా ఉత్తనపల్లి శివకృష్ణ ప్రసాద్,(గుంటూరు),జింకా చక్రధర్(విజయవాడ),తుళ్ళూరు ప్రకాష్,(గుంటూరు),కార్యదర్శిగా పోనంకి మారుతి(సత్తెనపల్లి),అధికారప్రతినిధిగా సాగి శ్రీనివాసశాస్త్రి మరో 72మంది కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.

## బ్రాహ్మణ కార్పోరేషన్‌కు డైరెక్టర్లను నియమించాలి.

విజయవాడ: బ్రాహ్మణ కార్పోరేషన్‌కు తక్షణమే నియమించాలని రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.వి.పి.సాయి డిమాండ్ చేశారు. విజయవాడలో ఆదివారం జరిగిన రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలయ కమిటీలలో బ్రాహ్మణులకు స్థానం కలిగించాలని కోరారు. గ్రామీణ ప్రాంత బ్రాహ్మణులకు కార్పోరేషన్‌పై అవగాహన లేక చాణక్య పథకానికి దరకాస్తు చేయలేకపోయారని చెప్పారు. కార్పోరేషన్‌కు ప్రభుత్వం ఇస్తామన్న నిధులను ఏక కాలంలో విడుదలచేయాలని సంఘటన అధ్యక్షులు వేమూరి ఆనందసూర్య,ఉపాధ్యక్షులు జి.హనుమంతరావు,కార్యదర్శి ఈమని సూర్యనారాయణ,సంయుక్త కార్యదర్శి రామకృష్ణారావు,యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులను మోసం చేశారు-వై.సి.పి.యం.యల్.ఏ కోన రఘుపతి ఆరోపణ.



హైదరాబాద్: బ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేసి రూ.500కోట్లు ఇస్తామని తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోలోనే పెట్టింది.కానీ తొలిఏడాది రూ.25కోట్లు,2015-16లో రూ.35కోట్లు ఇచ్చి బ్రాహ్మణులను ప్రభుత్వం మోసం చేసిందని వై.యస్.ఆర్.పార్టీ యం.యల్.ఏ.కోన రఘుపతి ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆయన అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడారు. బ్రాహ్మణ వర్గానికి చెందిన ప్రతినిధిగా తానొక్కడినే ఈ సభలో వున్నాని, ఇందుకు సంతోషపడాలో,ఈ వర్గానికి చెందిన అన్యాయాన్ని చూస్తూ బాధపడాలో అర్థం కావడంలేదన్నారు. బ్రాహ్మణుడంటే అందరూ పౌరోహిత్యంచేస్తూంటారని అనుకుంటారు కానీ చాలామంది బ్రాహ్మణ యువతీ యవకులు అడ్వకేట్ల వద్ద,ఆడిటర్ల వద్ద గుమాస్తాలుగా వున్నారని, ఈ ప్రభుత్వం వచ్చాక గుంటూరుజిల్లాలోనే 81దేవాలయాల్లో దూపదీపనైవేద్యాలకు ఇచ్చే నిధులను ఆపివేశారని,. ఇదేనా బ్రాహ్మణులకు చేసే న్యాయం?అంటూ కోన రఘుపతి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనికి మంత్రి మాణిక్యాలరావు సమాధానమిస్తూ త్వరలోనే బ్రాహ్మణ వర్గంపై సామాజిక సర్వే నిర్వహించి బ్రాహ్మణ కార్పోరేషన్‌కు మరింత బలోపేతం చేస్తామని,కొన్ని దేవాలయాల్లో అర్చకులకు ఇచ్చే వేతనాలపై ఆధార్‌ఫీడింగ్ చేయడంవల్ల పొరపాట్లు దొర్లివుంటే సరిచేస్తామని వివరించారు.

**యజ్ఞోపవీతం జీవితచందా రూ.2,000/- చెల్లించి,బ్రాహ్మణ అభ్యున్నతికి కృషిచేయండి!**
**యజ్ఞోపవీతం పత్రిక ప్రతి బ్రాహ్మణుని హృదయస్పందన.**
**వివరాలకు: 9966250595.**

## విద్యా,ఉద్యోగ సమాచారం

**ఆంధ్రప్రదేశ్‌లో...**

**ఆంధ్రప్రదేశ్‌లో13వేల కానిస్టేబుల్ ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్**

**ఆంధ్రప్రదేశ్‌లో 7వేల గ్రూప్-1,2,4 ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్**

**కేంద్రప్రభుత్వ నోటిఫికేషన్లు**

**వెస్టర్న్ కోల్ ఫీల్డ్స్‌లో 400పోస్టులు.**
కోల్ ఇండియా లిమిటెడ్ పరిధిలో వెస్టర్న్ కోల్ ఫీల్డ్స్‌లిమిటెడ్‌లో ఖాళీగావున్న మైనింగ్ సిర్దార్,సర్వేయర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలుపడింది.
**అర్హత:** పదవ తరగతి,డైరెకటర్ జర్నరల్ ఆఫ్ మైన్స్ షేఫ్టీనుంచి మైనింగ్ సిద్ధార్ సర్టిఫికెట్‌లో ఉత్తీర్ణత.లేదా మైనింగ్ అండ్ మైన్ సర్వేయింగ్‌లో డిప్లోమా వుండాలి. డి.జి.యం. యస్ నుంచి ఓవర్‌మెన్ కాంపిటెన్సీ సర్టిఫికెట్, గ్యాస్ టెస్టింగ్ సర్టిఫికెట్,వ్యాలీడ్ ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ కలిగి వుండాలి.
వయసు :2016 మార్చినాటికి 18-30ఏళ్ళు వుండాలి.
అప్లికేషన్ ఫీజు: రూ.100/-
దరఖాస్తు ఆఖరుతేది: ఏప్రిల్ 16
ఐ.ఓ.సి.యల్‌లో 65పోస్టులు

**తెలంగాణాలో...**

**తెలంగాణలో1700 పంచాయితీ కార్యదర్శుల ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్**

**ఏప్రిల్ 23,24 న జరగాల్సిన గ్రూప్-2 పరీక్షలు వాయిదా పడ్డాయి.రెండునెలల తర్వా జరుగనున్నాయి.ఉద్యోగాల సంఖ్య పెంచనున్నారు.**

**తెలంగాణాలో 15వేల 628 టీచర్‌పోస్టులకు నోటిఫికేషన్ త్వరలో విడుదల**

**ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్‌లో 65 ట్రేడ్ అప్రెంటీస్ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ వచ్చింది.**
విద్యార్హత: పదవతరగతి లేదా ఐ.టి.ఐ.ఫిట్టర్
ఫీజు రూ.100/-
వయసు: మార్చి31కి 34ఏళ్ళమధ్యవుండాలి.

## మంత్రమంటే పదే పదే ఏకాగ్రతతో ఉచ్చరించిన వారిని రక్షించేది.

*మకార మననం ప్రాహుస్త్ర కారస్త్రాణ ఉచ్యతే*
*మనన త్రాణ సమ్యుక్తో మంత్ర ఇత్యభిదీయతే*
**మకారం అంటే మననం చేయటం. అంటే పదే పదే ఉచ్చరించటం.' త్ర ' కరం అంటే త్రాణము. అంటే రక్షించేది. కాబట్టి మంత్రమంటే పదే పదే ఏకాగ్రతతో ఉచ్చరించి వారిని రక్షించేదని అర్థం.** సాధనకు, కార్యసిద్ధికీ, ప్రత్యేకమైన ఫలితాలకు *సిద్ధిత్వాన్ని కలిగించేదే మంత్రం.*
*దైవాధీనం జగత్సర్వం*
*మంత్రాధీనంతు దైవతం*
జగత్తంతా దైవానికి ఆధీనమై ఉంటుంది. అట్టి దైవం మంత్రానికి అధీనమై ఉన్నాడు. ఈ సూక్తి ననుసరించి మంత్రోపాసనకు దైవం వశమవుతోందని తెలుస్తోంది. శక్తివంతమైన బీజాక్షరాలతో ఏర్పడినవే మంత్రాలు. శక్తికీ, శబ్దానికీ అవినాభావ సంబంధం ఉంది. శబ్దంలోనిదే స్పందన. సక్రమమైన రీతిలో జరిగే మంత్రోచ్చారన వలన, మంత్రాలలో నున్న బీజాక్షరాలో స్పందన కలిగి అద్భుతమైన మహాశక్తి ఉత్పన్నమవుతుంది. అది మన ఊహకందనిది.
ఉదాహరణకు **' ఓం నమ: శివాయ '** అనే మంత్రం సకల సుభాలను కలిగిస్తుందని పెద్దల వాక్కు.



**స్మార్త పాఠశాలకు గురువు(అధ్యాపకుడు) కావలెను.**
ప్రకాశంజిల్లా త్రిపురాంతక క్షేత్రంలో స్మార్తం బోధించుటకు గురువుగారు కావలెను. వారికి ఉచిత భోజనవసతి కల్పించబడును. ఆకర్షిణీయమైన జీతం ఇవ్వబడును. వివరాలకు: 9966250595 ను సంప్రదించవచ్చు.



**మహాశివరాత్రి సందర్భంగా త్రిపురాంతక క్షేత్రానికి విరాళాలు వసూలు చేసి పంపిన “యజ్ఞోపవీతం” ఆత్మీయ పాఠకుల జాబితా: రూ.500/-లకు పైగా విరాళాలు పంపిన వారికి స్వామివారి,అమ్మవారి ల్యామినేషన్ ఫోటోను,ప్రసాదం, కుంకుమ,విభూది పంపబడుతుంది.**




| | |
|---|---|
| శ్రీపడకండ్ల విజయకేశవరావు,కర్నూలు | రూ.5,130/- |
| శ్రీపెట్లూరి వెంకట నరసింహారావు,పెట్లూరు. | రూ.1,201/- |
| శ్రీయస్.నరసింహారావు,ఖమ్మం | రూ.2,200/- |
| శ్రీభమిడిపాటి వెంకట రాధాకృష్ణమూర్తి,ఇబ్రహీంపట్నం, | రూ.5,000/- |
| శ్రీకె.వి.యస్.ప్రభాకర్,ఏలూరు | రూ.50/- |
| శ్రీకస్తూరి ఆనందరావు,హైదరాబాద్ | రూ.309/- |
| శ్రీయం.కాంతారావు,నెల్లూరు | రూ.960/- |
| శ్రీసోలేటి శ్రీరామ కామేశ్వరరావు,రాయచూర్ | రూ.200/- |
| శ్రీఇంగువ వెంకటేశ్వరశర్మ,హైదరాబాద్ | రూ.1,385/- |
| శ్రీముప్పాళ శివప్రసాదరావు,నరసరావుపేట | రూ.1,500/- |
| శ్రీకె.వి.యల్.నరసింహమూర్తి,నెల్లూరు | రూ.2,150/- |
| శ్రీదశరధరావు | రూ.4,000/- |
| శ్రీడా॥జి.మురళీకృష్ణ,ఒంగోలు | రూ.2,650/- |
| శ్రీమిన్నికంటి శ్రీనివాసరావు,మిన్నేకల్లు | రూ.1,220/- |
| శ్రీజమ్మలమడక సేతురామయ్య,మచిలీపట్నం | రూ.610/- |
| శ్రీకొండూరి పురుషోత్తం,పలమనేరు | రూ.1,000/- |
| శ్రీయన్.రంగారావు,నెల్లూరు | రూ.6,040/- |
| శ్రీవి.వి.ఆర్.పి.సూర్యారావు,అచ్యుతపురం | రూ.300/- |
| శ్రీబి.ఉమామహేశ్వరరావు,గిద్దలూరు | రూ.2,112/- |
| శ్రీచల్లా దుర్గా సూర్యనారాయణ,కొమ్ముచిక్కాల | రూ.500/- |
| శ్రీమంత్రిప్రగడ సుబ్రహ్మణ్యం,విజయనగరం | రూ.500/- |
| శ్రీయం.యల్.నరసింహులు,శ్రీకాకుళం | రూ.285/- |
| శ్రీటి.రమేష్‌బాబు,న్యామద్దల | రూ.1,000/- |
| శ్రీటి.వి.నరసింహం,నెల్లూరు | రూ.5,200/- |
| శ్రీతెన్నేటి నరసింహమూర్తి,విజయనగరం | రూ.1048/- |
| శ్రీవి.వి.సుబ్రహ్మణ్యశాస్త్రి,చిన్నగురువలూరు, | రూ1,160/- |
| శ్రీటి.వి.శేషయ్య,మహబూబ్‌నగర్ | రూ.500/- |
| శ్రీశిరియపురాజు నారాయణరాజు,పులివెందుల | రూ.2,112/- |
| శ్రీకే.సాంబశివరావు,విజయవాడ | రూ.638/- |
| శ్రీవి.ఆర్.యన్.మూర్తి,ముటుకూరు | రూ.600/- |
| శ్రీజి.రాధాకృష్ణమూర్తి,నెల్లూరు | రూ.3,525/- |
| శ్రీమంజెళ్ళ కామేశ్వరప్రసాద్,నెల్లూరు | రూ.2,230/- |
| శ్రీమంజురామ కృష్ణారావు,విశాఖపట్టణం, | రూ.513/- |
| శ్రీడి.యస్‌షణ్ముగం,సుబ్బలక్ష్మమ్మ,బెంగళూరు | రూ.1,116/- |
| శ్రీకే.వి.రామదేవుడు,హైదరాబాద్ | రూ.1,260/- |
| శ్రీఏ.ఏ.వి.రామకోటేశ్వరరావు,నెల్లూరు, | రూ.1,400/- |






మిగతా ప్రక్కపేజీలో ..

30వ పేజీ తరువాయి . .





| | |
|---|---|
| శ్రీఆర్.కె.కృష్ణ,చంద్రాపూర్.మహారాష్ట్ర | రూ.1,10/- |
| శ్రీఆర్.వి.రాజేశ్వరశర్మ,మెదక్ | రూ.1,800/- |
| శ్రీతంగిరాల సుబ్బశర్మ,చిత్తూరు | రూ.4,500/- |
| శ్రీవి.సత్యనారాయణ,చెన్నైయ్ | రూ.1,000/- |
| శ్రీవేదాంతం రంగాచార్యులు,పేరేచర్ల | రూ.1,091/- |
| శ్రీవి.సుబ్రహ్మణ్యం,నెల్లూరు | రూ.2,116/- |
| శ్రీఆలూరి వెంకటరామాంజనేయరావు,సత్తెనపల్లి | రూ.1,160/- |
| శ్రీపి.ఆర్.కె.మూర్తి,కరీంనగర్ | రూ.1,160/- |
| శ్రీవి.కృష్ణమూర్తి,ఆలూరు | రూ.500/- |
| శ్రీకె.యస్.నాగప్రకాష్,హిందూపూర్ | రూ.2,100/- |
| శ్రీయస్.వి.యస్.కామేశ్వరరావు,నెల్లూరు | రూ.2,000/- |
| శ్రీ బి.హెచ్.వి.రామారావు,దువ్వ | రూ.1,000/- |
| శ్రీధన్యాడ వెంకట రమణారావు,విజయనగరం | రూ.800/- |
| శ్రీజి.కె.చిదంబరరావు,పత్తికొండ | రూ.650/- |
| శ్రీయస్.శ్యామప్రసాదరావు,కొండారెడ్డిపల్లి | రూ.950/- |
| శ్రీటి.యస్.రామారావు,తిమ్మసముద్రం | రూ.1,000/- |
| శ్రీచెన్నావఝల శ్రీరామమూర్తి,ఖమ్మం | రూ.2,809/- |
| శ్రీయస్.వి.యస్.కామేశ్వరశర్మ,నెల్లూరు | రూ.2,000/- |
| శ్రీఏ.వి.యస్.వి.రంగనాథరావు,అర్ధవీడు | రూ.2,420/- |
| శ్రీవి.లక్ష్మణ్ అండ్ సన్స్,కడప | రూ.1,000/- |
| శ్రీవావిలాల సూర్యప్రకాశశాస్త్రి,సంతనూతలపాడు | రూ.1,100/- |
| శ్రీయస్.నాగేశ్వరావు,నరసరావు పేట | రూ.600/- |
| డా॥యన్.వి.బి.రామారావు,భీమవరం | రూ.1,700/- |
| శ్రీపి.వి.ఆర్.యం.శర్మ,సికింద్రాబాద్ | రూ.2,830/- |
| శ్రీకందర్ప సూర్యభాస్కర్,రాజమండ్రి | రూ.580/- |
| శ్రీఆర్.వి.శివకుమార్,కొత్తపల్లి | రూ.100/- |
| శ్రీయన్.భానుమూర్తిచవిజయవాడ | రూ.760/- |
| శ్రీటి.శ్రీరామకామేశ్వరరావు,రాయచూర్ | రూ.200/- |
| శ్రీకె.ఆదిశేషగిరిరావు,కోయిలకుంట | రూ.1,070/- |
| శ్రీయంయల్.నరసింహమూర్తి,శ్రీకాకుళం | రూ.285/- |
| శ్రీఆర్.వెంకటేశ్వర్లు,తెనాలి,మెదక్‌జిల్లా | రూ.1,800/- |
| శ్రీపి.వి.నరసింహారావు,పెట్లూరు | రూ.1,200/- |
| శ్రీవాసిరాజు సత్యనారాయణ,చెన్నూయ్ | రూ.1,000/- |
| శ్రీయన్.వి.సాయిసతీష్‌బాబు,కానాల | రూ.500/- |
| శ్రీఆర్.వి.వి.మహేశ్వరావు,అన్నంగి | రూ.1,000/- |
| శ్రీమతి యస్.శ్రీనివాసరావు,సుజాత,నాయుడుపేట | రూ.1,380/- |
| శ్రీమతి ఆర్.వి.సుబ్బలక్ష్మి,నెల్లూరు | రూ.1,400/- |
| శ్రీటి.వి.ఆర్.యల్.శర్మ,హైదరాడాద్ | రూ.2,830/- |
| శ్రీకె.యస్.శర్మ,రాజమండ్రి | రూ.580/- |
| శ్రీకొంపెల్ల శ్రీనివాసరావు,రాజుపాలెం | రూ.1,380/- |

మిగతా వచ్చే నెలలో ప్రచురిస్తాం-సంపాదకులు.

**విరాళాలుపంపినవారికి విజ్ఞప్తి:-**

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ద్వారా పంపిన త్రిపురాంతక క్షేత్ర మహాశివరాత్రి అన్నదానానికి పంపిన 10రశీదులుగల పుస్తకం వసూలు చేసినా చేయకపోయానా తిరిగి ఆరశీదు పుస్తకం పంపగలరు. ఆడిట్‌కు అవసరం.రశీదుకు సీరియల్ నెంబరు,సంవత్సరం వేయబడింది.కొందరు డబ్బు పంపి రశీదు పుస్తకం పంపనివారు కూడా వున్నారు. వారు కూడా రశీదు పుస్తకం తిరగి మాకార్యాలయానికి పంపగలరు.-సంపాదకులు

రెగ్యులర్

# చిన్నారుల పేజి

## నిజాయితి

స్వాతంత్ర్య సమరయోధులలునాటి కథ :



భారత దేశపు వైద్యవిధానం ఆయుర్వేదం.బ్రిటీషర్లు మన దేశాన్ని ఆక్రమించి,వారి వైద్యవిధానమైన అల్లోపతిని ప్రవేశపెట్టక ముందు ఆయుర్వేదం చాలా ప్రాముఖ్యంలో వుండేది. కానీ బ్రిటీషర్లు పాలనవలన మనలో అలవాటైన బానిస భావనవలన మెల్ల మెల్లగా ఆయుర్వేదం యొక్క ప్రాముఖ్యత తగ్గిపోయింది. చాలా మంది ఆయుర్వేదం పనికి రాదని తోసివేశారు. అట్టి కాలంలో బెంగాలుకు చెందిన ప్రముఖ విద్యావేత్త ఆయుర్వేదాన్ని కాపాడుకోవడానికి నడుంకట్టాడు. ఆంగ్ల ఔషదాలకు ధీటుగా దేశీయ ఔషదాలు తయారు చేసే ఒక సంస్థను స్థాపించాడు. అలా ఎంతో కష్టపడి ప్రతికూలమైన పరిస్థితులలో సంస్థని నడుపుతై వుండగా ఒకనాడా విద్యావేత్తకు ఒకభీషణమైన సమస్య ఎదురయ్యింది. ఆ సంస్థ తయారు చేసిన ఎన్నో మందులు ఏదో కారణంగా పాడయి పోయాయి. ఆవిద్యావేత్త ఎంతో దు:ఖించాడు. అతని విచారము చూసి అక్కడే వున్న ఉద్యోగి ఇలా పలికాడు"అయ్యా! మీరు విచారించకండి. ఇంకా ఈ మందులు పూర్తిగా పాడవ్వలేదు. ఇంకొన్నాళ్ళు సునాయసంగా మనం వీటిని అమ్మవచ్చు. అట్లు చేయకున్న మనకు చాలా నష్టం వస్తుంది. ఆయుర్వేదాన్ని కాపాడుకోవాలన్న మీ ఆశయం కూడా అపుడు నెరవేరకపోవచ్చు. ఇటువంటి అవినీతి భరితమైన మాటలు విని ఆ విద్యావేత్త మండిపడుతూ,ఇలా జవాబిచ్చాడు" నష్టం వస్తుందని పాడైపోతున్న మందుల్ని అమ్ముతామా? అట్టి నీచమైన కార్యాన్ని నేను ఎప్పుడూ చేయలేదు. ఆయుర్వేదం ధర్మం దున్నచోటే ఔషదాలు పనిచేస్తాయని చెప్పింది. కనుక నా ఆశయం ధర్మస్థాపనే అలా హిత బోధ చేసి ఆ మందులన్నింటిని బయటపడవేసి,తన ఆదర్శాన్ని కాపాడుకున్నాడు. ఆ తర్వాత ఆ విద్యావేత్త నిజాయితీని అందరూ కొనియాడారు.ఆ ప్రసిద్ధవేత్త ఆచార్య ప్రపుల్లా చంద్రరాయ్.భారతీయుల విజ్ఞానం గూర్చి ప్రపంచానికి తెలుపుతూ, ఈయన ఎన్నో వ్యాసాలు వ్రాసినాడు.అదే వ్యాసాల్లోనే ప్రపుల్లాచంద్రరాయ్ గారు మన భారత దేశం ఆధ్యాత్మికత బోధించదంలోనే కాదు, విజ్ఞానపరంగా కూడా ఎంతో ముందున్నదని తెలిపారు. పిల్లలూ ఈ కథలోని నీతులను మరొక్కసారి చూద్దాం

1.నిజాయితీ యొక్క ప్రాముఖ్యతను ఈ కథలో మనం తెలుసుకున్నాము. ఎంత నష్టమైనారానీ,ఏమైనా కానీ ఎన్నడూ అవినీతికి పాల్పడరాదని ఆచార్య ప్రపుల్లా చంద్రరాయ్ మనకు చూపించారు.


2.మన స్వదేశీ విజ్ఞానం యొక్క గొప్పతనం చంద్రరాయ్ గారి వ్యాసాల ద్వారా తెలుసుకున్నాము.

**ఏప్రిల్ 17న వియనగరంలో బ్రాహ్మణ చైతన్య సదస్సు**

విజయనగరంలో భారీస్థాయిలో బ్రాహ్మణ చైతన్య సదస్సును ఏప్రిల్ 17వతేదీన"బ్రాహ్మణచైతన్య సదస్సు" ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ చెంగవల్లి హాజ రవుతారని,చైర్మన్ ఐ.వైఆర్.కృష్ణారావు,ఏ.ఐబి,యఫ్ ముఖ్య సలహాదారు కోటశంకర శర్మ,ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మషేవాసంఘ సమాఖ్య అధ్యక్ష,కార్యదర్శులు జ్వాలాపురి శ్రీకాంత్,కె.సతీష్‌శర్మ తదితరులు హాజరవు తారని జిల్లా బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కె.పి.ఈశ్వర్ తెలిపారు.

ఈ కార్యక్రమానికి జిల్లా లోని వివిధ బ్రాహ్మణులు హాజరు కావాలని వారు కోరారు.ఈ కార్యక్రమానికి జిల్లా,రాష్ట్ర,జాతీయ నాయకులు హాజరవుతారని ఆయన చెప్పారు. **(డి.శ్రీనివాస్)**

## "యజ్ఞోపవీతం"ను అందుకున్న శ్రీఐ.వై.ఆర్.కృష్ణారావు



**ఒంగోలు హెూటల్ మౌర్యలో బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ ఎఐ.వై.ఆర్ కృష్ణారావును కలిసిన "యజ్ఞోపవీతం"సంపాదకులు ఓరుగంటి మల్లిక్.**

ఆరోగ్య యజ్ఞం

# ఎసిడిటితో బాధపడుతున్నవారికి . . .ఇవే చిట్కాలు.

ఎసిడిటితో బాధపడేవారికి అరటిపండు అత్యుత్తమైన ఔషధం.

ప్రతిరోజూ అరటిపండును ఆహారంగా తీసుకుంటే ఎసిడిటి నుండి ఉపసమనం కలుగుతుంది. యాపిల్ పండుతో తయారుచేసిన జ్యూస్‌ను తేనెతో కలిపి భోజనం తర్వాత తీసకుంటే ఎసిడిటి నుండి ఉపశమనం కలుగుతుందంటున్నారు వైద్యులు.తీసుకునే ఆహారంలో వీలైనంత వరకు వేపుడు పదార్ధాలను తగ్గించుకోవాలి. దీంతో పాటు ఊరగాయ,మసాల దినుసులతో కూడుకున్న ఆహారం తగ్గించుకోవాలి. పచ్చి కూరగాయలతో తయారుచేసిన "సలాడు"ను తగు మోతాదులో తీసుకోవాలి.ఉదాహరణకు: ఉల్లిపాయలు,క్యాబేజి,ఉల్లంగి,వెల్లుల్లి మొదలైనవి అలవాటుగా తీసుకోవాలి.మీరు తీసుకొనే ఆహారంలో భోజనానికి మధ్య ఎక్కువ సమయం ఖాళీ కడుపుతో ఉండకూడదు. ప్రతిరోజూ ఎనిమిది గ్లాసుల నీటిని సేవించేందుకు ప్రయత్నించండి.వేసవి కాలంలో పెరుగు తీసుకోవడం ద్వారా పోషకాలను గ్రహిస్తుంది. పెరుగులో కాల్షియం అధికంగా ఉండడం ద్వారా దీనిని రెగ్యులర్ డైట్‌ను చేర్చుకోవడం ద్వారా ఎముకలు,దంతాలు బలపడతాయి.వేసవిలో ఆకలి అనిపించకపోతే ఆకలి పెంచేందుకు పెరుగులో ఉప్పు లేదా పంచదార మిక్స్ చేసి తీసుకోవడం మంచిది. వేసవిలో ఒత్తిడి ఆరోగ్యాన్ని వివవిధ రకాలుగా పాడు చేస్తుంది. అలాంటి ఒత్తిడిని పెరుగు తగ్గిస్తుంది. శరీరమునుండి నీరు చమట రూపంలో కోల్పతుంది. కాబట్టి మజ్జిగను రెగ్యులర్‌గా త్రాగడం వల్ల శరీరాన్ని హైడ్రేషన్‌లో వుంచి శరీరంలోవున్న నీటి స్ధాయిలను సమతుల్యం చేస్తుంది. బీట్‌రూట్,క్యారెట్,బంగాళదుండ వంటివి ఎక్కువగా తీసుకోవడం చాలా మంచిది. ఎందుకంటే – కాలేయంలోని కణాలు పునరుత్పత్తికి సహాయపడతాయి. కాలేయంలో పనితీరు పెరగడానికి బీట్‌రూట్ తీడ్పడుతుంది.ఈ ఆరోగ్యకరమైన దుంపలను ప్రతిరోజూ తీసుకోవడం వల్ల కాలేయం పితీరు మెరుగుపడుతుంది.

యాపిల్:యాపిల్ ఫైబర్ ఎక్కువగానూ,కొవ్వు పదార్ధాలు అత్యల్పంగా వుంటాయి.సోడియం తక్కువగానూ, పొటాషియం ఎక్కువగానూ వుంటాయి. విటమిన్ 'సి' అధిక మోతాదులో వుంటుందిఇ. యాపిల్‌తోలు లోను,లోపల గుజ్జులోను పెక్టిన్ అనే పదార్ధం వుంటుంది. ఇది గ్యూలాక్‌రోనిక్ యాసడ్ తయారీకి దోహదపడుతుంది. ఈ యాసిడ్ శరీర అంతర్గతంగా సంచితమైన అనేక హానికర పదార్ధాలను బహిర్గత పర్చడంలో కీలకు పాత్ర పోషిస్తుంది. ఈ పదార్ధం ప్రేగుల్లో ప్రొటీన్ పదార్ధము విచ్చిన్నం అవకుండా నిరోధిస్తుంది. యాపిల్‌లో వుండే మ్యాలిక్ యాసిడ్ ప్రేగులు,కాలేయం,మెదడు వంటి అంతర్గత కీలక అవయవాల పనితీరును మెరుగుపరుస్తుంది.

నిమ్మకాయ: నిమ్మకాయలో అధికశాతం "విటమిన్ –సి" వుంటుంది. ఈ విటమిన్ కాలేయం శుభ్రంచేయడానికి ఉపయోగపడే బ్లూటారియోన్‌ను ఉత్పత్తి చేస్తుంది. నిమ్మరసంను ఒక గ్లాసు నీళ్ళతో కలిపి ఖాళీ కడుపుతో త్రాగాలి.

అవోకాడో: ఈ పండులో గుండెకు ఆరోగ్యాన్నిచ్చే "మోనోసాచ్యురేటడ్" కొవ్వుపదార్ధాలు వున్నాయి. దీనిలో పైటో కెమికల్స్ నోటి క్యాన్సర్‌ను నివారిస్తాయి. ఇది కాలేయాన్ని శుభ్రపర్చడమే కాకుండా, ఖనజాలాలు మరియు ఖణాలు పునరుద్ధరించడానికి బాగా సహాయ పడుతుంది. ప్రతిరోజూ దీనిని తీసుకోవడంవల్ల కాలేయానికి మంచి ప్రయోజనం చేకూర్చుతాయి.

సిట్రస్ పండ్లు: ద్రాక్షా,ఆరంజ్): సిట్రస్ పండ్లలో విటమిన్ –సి ఎక్కువగా వుంటుంది. ఆది లివర్‌ను కాపాడుటలో బాగా పనిచేస్తుంది, కాలేయం తీరును మెరుగుపరుస్తుంది. అంతేకాదు ద్రాక్ష గింజల్లో వుండే క్రోణాంధోసైనిడిని అనే పదార్ధం కాలేయాన్ని సంరక్షిస్తుంది

బ్లెడ్‌ప్రెజర్ తగ్గిస్తుంది.సాధారణంగా గర్భధారణ సమయంలో బ్లెడ్‌ప్రెజర్ పెరుగుతూ వుంటుంది. హైలీ బ్లెడ్‌ప్రెజజర్ ఫలితంగా ప్రీయక్లిసియాకు గురి కావలసి వస్తుంది. కాబట్టి రెగ్యులర్ వాక్ (నడక) వల్ల బ్లెడ్ ప్రెజర్ లెవల్స్ కంట్రోలులో వుంచుకోవచ్చు. గర్భాధారణ సమయంలో వాకింగ్ వల్ల కలిగే బెస్ట్ బెనిఫిట్ ఇది. మంచి నిద్ర: గర్భిణీ స్త్రీలు బ్రిస్క్ లేదా లీజర్ వాక్‌ను అరగంట చేయడం వల్ల మంచి నిద్ర పడుతుంది.గర్భాధారణ సమయంలో నిద్రలేమిని నివారిస్తుంది.ఫెక్సిబిలిటీగా వుంటుంది.నార్మల్‌గా వాక్ చేయడం వల్ల బాడీ . ఫెక్సీబిలిటీ మెరుగుపడుతుంది. హిప్ మజిల్స్‌ను శక్తివంతంగా వుంచుతుంది. దాంతో ప్రసవం చాలా సునాయసనంగా అవుతుంది. మరియు నొప్పిని నివారిస్తుంది. ప్రెగెన్సీసమయంలో వాక్ చేయడం వల్ల ఇది ఒక బెనిఫిట్.బాడీ వెయిట్‌ను మ్లెన్‌టైన్ చేస్తుంది. గర్భిణీస్త్రీలు రెగ్యులర్ వాక్ వల్ల శరీరం యొక్క బరువును కంట్రోలులో వుంచుతుంది. క్రమంగా బేబా వెయిట్‌ను కూడా కంట్రోలులో వుంచుతుంది.

ఇలా వున్నపప్పుడు నార్‌మల్ డెలివరీ అయ్యే అవకాశాలు ఎక్కువ. అందుకే గర్భాధారణ సమయంలో ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. ఒత్తిడిని తగ్గించుకోవచ్చు: గర్భాధారణ సమయంలో ప్రతి ఒక్క మహిళ మూడ్‌లో మార్పులుంటాయి.ఆసమయంలో ఒత్తిడికి లోనౌతారు. కాబట్టి వాక్ చేయడం వల్ల మెదడులో ఎండోర్‌పిన్ ఎంజైన్స్ స్రవిస్తాయి. ఇవి మంచి మూడ్‌ను అందిస్తాయి. అందువల్ల గర్భిణీ స్త్రీలు ఒత్తిడిని తగ్గించుకోవడానికి మంచి మూడ్‌ను పొందడానికి నడక మంచిది. మలబద్ధకం నివారిస్తుంది. గర్భిణీలు గర్భధారణ సమయంలో చిన్నపాటి నడక సాగించడంవల్ల మలబద్ధకం నుండి ఉపసమనం కలుగుతుంది. గర్భాధారణ కాలంలో శరీరంను యాక్టివ్‌గా ఉంచుకోవడం వల్ల బేబి కూడా యాక్టివ్‌గా వుంటుంది.



# ఏప్రిల్ నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త :

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

### మేషం :



వాహనముతో జాగ్రత్తలు అధికంగా పాటించగలరు. బుద్ధిమాద్యం తరచుగా పీడిస్తుంది. అకాలంలో భోజనం,వస్త్రాలు పొందడం వలన కొంచెం ఇబ్బందిగల వాతావరణం వుంటుంది. కుటుంబంలో పని వత్తిడి అధికంగా పొందుతారు. వాక్ నియంత్రణ చాలా అవసరం. వృత్తిరీత్యా ఉద్యోగులకు అసౌకర్యం ఎక్కువ. వ్యాపారులకు లాభములు చాలా తక్కువ. ఆర్థిక విషయాలయందు ఆదాయం బాగావుంది. ఖర్చులు నియంత్రించలేరు. రుణ సదుపాయం సరిగ్గా వుండదు. విద్యార్థులకు ఈనెల సానుకూల స్థితి లేదు. ఈనెల గ్రహశాంతికోసం సుబ్రహ్మణ్య స్తోత్రం పఠించండి.

### వృషభం:



బుధ,శని సంచారం బాగుండలేదు. క్రమేణా రవి,శుక్రులు వ్యయంలోకి వస్తున్నాడు కదా, చివరి వారంలో వాహన చికాకులు రాగలవు. ఈ నెలంతా తొందరపాటు నిర్ణయాలు చేయవద్దు. ప్రతిపనీ స్వయంగా పరిక్షించుకోండి. అందరితో స్నేహంగా వుండండి. వాక్ ధోరణి నియంత్రించండి. వృర్తిరీత్యా శ్రమ ఎక్కువ. సమయనపాలన చేయలేరు. ఆరోగ్య పరిరక్షణ మీద దృష్టి చాలా అవసరం. ఆర్థిక విషయాలయందు ఆదాయం బాగుంటుంది. ఖర్చులు ఎక్కువవుతాయి. చివరి వారంలో ఋణములు ప్రతిబంధనం అవుతాయి.విద్యార్థులకు ఈనెల 15వరకు బాగుంది, ఈనెల గ్రహ శాంతి కోసం ఆంజనేయ,సుబ్రహ్మణ్య స్వామి పూజలు చేయండి.

### మిధునం:



మొండి ధైర్యం మీకు బాగా పెరుగుతుంది. మిత భాషణ,ఓర్పు,నేర్పు వంటి లక్షణాలు చూపి చాలా మంచి జీవితం గడుపుతారు. అభివృద్ధి వార్తలు తరచుగా వింటారు. అందరినుండి సహకారం చాలా బాగుంటుంది. ఆరోగ్యం బాగా వుంటుంది. కుటుంబ సభ్యుల సహకారం కూడా బాగుంటుంది. వృత్తిరీత్యా,ఉద్యోగ విషయంగా,వ్యాపార విషయంగా వర్కర్సు బాగా సహకారం అందిస్తారు. ఆర్థిక విషయాలయందు ఆదాయం మరియు ఖర్చు ఋణ సౌకర్యం అంతా అనుకూల స్థాయిగా వుంటుంది. విద్యార్థులకు మంచి ప్రోత్సాహంగా వుండే రోజులు. ఈనెల గ్రహ శాంతికోసం దక్షిణామూర్తి పారాయణం చేస్తే మంచిది.

### కర్కాటకం:



తగు సానుకూలమైన కాలము. విచిత్రమైన లాభాలు వుంటాయి. కొత్త కొత్త ఆలోచనలు చేస్తారు. అందరికీ మీరు సహకారం చేస్తారు. మంచి జీవన సాగుతుంది. కుటుంబ విషయంగా, ఆరోగ్యవిషయంగా మీకు చాలా మంచి రోజులు నడుచును. పుణ్యకార్యక్రమాలు చేస్తారు. వృత్తిరీత్యా, ఉద్యోగ విధి నిర్వహణ బాగుంటుంది. వ్యాపార లావాదేవీలు బాగా సాగుతాయి, ఆర్థిక విషయాల యందు, ఆదాయం బాగుంటుంది. ఖర్చులను నియంత్రిస్తారు. ఋణ బాధలు వుండవు.విద్యార్థులకు చాలా మంచి కాలము. ఇంకా మంచి కోసం ఈనెల గ్రహశాంతి కోసం దుర్గాస్తోత్రం పఠించండి.

### సింహం :



మానసిక ఒత్తిడి,అశాంతి తరచుగా పెరుగుతాయి.మీకు ఈ నెల మంచిది కాదు.మీరు ప్రత్యేక శ్రద్ధ,ఓర్పు వహిస్తే ,చాలా సమస్యలు దూరమవుతాయి. మీకు ఈనెల దూకుడు తనం పనికి రాదు. కార్య సమస్యలు ఎక్కువ. కుటుంబ సమస్యలను సంతృప్తి పరచడంలో అసౌకర్యాలకు గురౌతారు.ఇతరుల పనులు చేపట్టవద్దు. వృత్తిరీత్యా అభివృద్ధి తక్కువ. మీరు అందరితో సహవాస ధోరణితో మెలగాలి. తెలియని పొరపాట్లు జరుగుతాయి. ఆర్థిక విషయాలయందు లావాదేవీలు సరిగ్గా సాగవు.ఋణ విషయంగా జాగ్రత్తలు పాటించండి. విద్యార్థులకు మానసిక స్థిరం తగ్గుతుంది. ఈనెల గ్రహశాంతికోసం చండీ కవచం పారాయణ చేయండి.

మిగతా ప్రక్క పేజీలో . . .

| | |
|---|---|
| **కన్య :**  | మొండి ధైర్యం కొన్నిసార్లు, మరికొన్ని సార్లు మానసిక ఒత్తిడి వుంటాయి. మీయొక్క కుటుంబ వ్యవహారములలో రవి,గురు,శుక్రులు సరియైప స్థానంలో లేనందుర ఇబ్బందులు వుంటాయి. ప్రతీపనీ అవరోధములు, అడ్డంకులతో నడచును. అజీర్ణ వ్యవస్థ వలన మీకు ఆరోగ్య ఇబ్బందులు వస్తాయి. వృత్తిరీత్యా ప్రతి పనీ మీరేచేసుకుంటే సమస్యలు రాకుండా వుంటాయి. వ్యాపారులు టార్గెట్ అందుకోలేరు. ఆర్ధిక విషయములందు వచ్చే ఆదాయం, అయ్యే ఖర్చు రుణములు అసలు పొంతన వుండదు. విద్యార్థులకు, షేర్ వ్యాపారులకు అనుకూలం తక్కువ. ఈనెల గ్రహశాంతి కోసం దుర్గాసప్తసతి పారాయణం చేయండి. |
| **తుల :**  | మంచి ఆలోచనలు రాకపోవడం,సందర్భానుసారం పనిచేయలేక పోవడం వలన కొన్ని చికాకులు వుంటాయి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త విషయం. ఎవరితోను సఖ్యత వుండదు. ఏ పనిలోనూ దృష్టి పెట్టలేని స్థితిలో వుంటుంది. అన్ని వ్యవహారములు శ్రమయుక్తముగా వుంటాయి. ప్రయాణాలు వద్దు. వృర్తిరీత్యా ఆశించిన రీతిలో వుండదు. అయితే ఇబ్బంది తరంకాదు. పుణ్యకార్య సక్తత వుంటుంది. ఆర్ధిక విషయాల యందు విచిత్రమైన స్థితి నెలకొంటుంది. ఋణ సౌకర్యాలు కావలసిన సమయంలో అందుతాయి. విద్యార్ధులకు,షేర్ వ్యాపారస్తులకు మంచి కాలము. ఈనెల గ్రహ శాంతికోసం గణపతిని గరికతో పూజించండి. |
| **వృశ్చికం:**  | **20**వతేదీ వరకు తెలివిగా కాలం గడుపుతారు. ధైర్యంగానే వుంటారు. అందరి దగ్గరనుండి సహకారం అందుకుంటారు. జన్మ శని,కుజుల ప్రభావంగా వాతం, అజీర్ణం,ఉష్ణప్రకోపం వున్నవారు జాగ్రత్తలు తీసుకోవలసినకాలం. కుటుంబసభ్యుల సహకారం తక్కువ. తరచుగా శుభ వార్తలు వింటారు. వృర్తిరీత్యా మీరు ఆశించే లాభాలు వుండదు. స్థాన చలన ప్రయత్నాలకు కాలం అనుకూలము. ఆర్ధిక విషయాల యందు,ఋణ విషయాలయందు మంచి ఫలితాలు వుంటాయి. షేర్ వ్యాపారస్తులకు అనుకూలం. విద్యార్ధులకు శ్రమకొద్ది మంచి పెరుగుతుంది. ఈనెల గ్రహశాంతి కోసం సుబ్రహ్మణ్యం, ఆంజనేయ స్వామి పూజలు చేయండి. |
| **ధనుస్సు :**  | మంచి కాలం. చాలా పనులు త్వరగా పూర్తవుతాయి. స్నేహితులతో బహు జాగ్రత్తలు. ఎవరిమీద ఆధారపడి ఏ కార్యమునకు శ్రీకారం చుట్టవద్దు. బంధువులతో చాలా జాగ్రత్తగా వుండాలి. కేవలం రోజువారి విషయాలమీద దృష్టివుంచడం చాలా శ్రేయస్కరం. వృర్తిరీత్యా మీరు స్థాన చలన ప్రయత్నాలు కోరుకుంటే కాలం అనుకూలం. అధికార ఒత్తిడి వుంటుంది. ఆర్ధిక విషయములలో మీరు సమస్యలు పొందుతారు. దాటతారు. ఋణ సౌకర్యం లబ్ది చేకూర్చుతుంది. విద్యార్ధులకు మంచి కాలం. ఈనెల గ్రహ శాంతికోసం విష్ణు పంజర స్తోత్రం పారాయణం చేయండి. |
| **మకరం :**  | కొత్త పనులు కాకుండా, రోజూ వారి పనులమీద దృష్టి వుంటే మీకు చాలా లాభాలు వస్తాయి. ఊహించేది ఒకటి,జరిగేది మరొకటి అవుతుంది. ప్రతి పనిలోనూ కుటుంబ సభ్యుల ప్రోత్సాహం వుంటుంది. సాంఘీక కార్యములమీద దృష్టి వుంచుతారు. గౌరవ మర్యాదలు ప్రతిచోటా పెరుగుతుంటాయి.వృర్తిరీత్యా అనుకూల స్థితి వుంటుంది. షేర్ వ్యాపారులు చాలా జాగ్రత్తగా వుండి లాభాలు అందుకుంటారు. ఆర్ధిక విషయంలో అభివృద్ధి తక్కువ. ఖర్చులు నియంత్రించ గలుగుతారు.ఋణములు ఇబ్బంది లేకుండా చూసుకోండి. విద్యార్ధులకు విద్యా వ్యాసంగం బాగుంటుంది. ఈనెల గ్రహశాంతి కోసం దత్తకవచం, నారాయణ కవచం చేయండి. |
| **కుంభం :**  | పుణ్యకార్యాశక్తత ఎక్కువగా వుంటుంది. అన్ని పనులూ స్వయంగా సమీక్షించడం దృష్ట్యా చాలా శ్రమకు లోనౌతారు. కుటుంబ విషయాలు బాగుంటాయి. ప్రతిచోటా కార్యలాభం అందుకుంటారు. గౌరవ మర్యాదలు పెరుగుతాయి. శుభవార్తలు వింటారు. ప్రశాంతత చేకూరుతుంది. వృత్తిరీత్యా సానుకూల స్థితి వుంటుంది.వ్యాపార విషయంగా చాలా అనుకూలమని చెప్పవచ్చు. అధికారులు సహకరిస్తారు. ఆర్ధిక విషయాలయందు ఆదాయం,ఖర్చు మీ పరిధిలో వుంటాయి. ఋణ ప్రతిబంధకలములు వుండవు. విద్యార్ధులకు,వ్యాపారులకు కాలం అనుకూలం. ఈనెల గ్రహశాంతి కోసం చండీ కవచం పారాయణ చేయండి. |
| **మీనం :**  | మానసికంగా ప్రశాంతత,ధైర్యం వుంటాయి. 15వతేదీ తర్వాత పనులు వేగంగా పెరుగుతాయి. కుటుంబ సభ్యులతో స్నేహం పెరుగుతుంది.ప్రతిపనీ శ్రమ యైనా చేసి,లాభం అందుకుంటారు. అంతేకాక సంఘ కార్యములు ఎక్కువగా చేస్తారు.తరచు శుభవార్తలు వింటారు. పుణ్యక్షేత్ర సందర్శనలు వుంటాయి. వృర్తి రీత్యా ఉద్యోగ బాధ్యతలుపెరుగుతాయి. ఆనందంగా వుంటారు. వ్యాపారులకు సంతృప్తిగల వాతావరణం. ఆర్ధిక విషయాలయందు గురు,శుక్రులను పరిశీలిస్తే ఆదాయం,వ్యయం,ఋణ సౌకర్యం అంతా బాగుంటుంది. విద్యార్ధులకు అనుకూలం. ఆరోగ్యం అనుకూలము. ఈనెల గ్రహశాంతికోసం **"ఓం నమో భగవతే వాసుదేవాయ"** పఠించండి. |

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వరులు :



**1.**యస్.ప్రాణేష్‌రావు,మధ్వ,,శ్రీవత్సస,3-10-1980, సాయంత్రం:6.30,పుష్యమి-4వ పాదం,గూడూరు, యం.ఏ.,బి.ఇ.డి., 5.5",గూడూరు మునిసిఫల్ హైస్కూలు లో స్కూలు అసిస్టెంట్,నెలకు:రు.42,000,**కా.వి:**డిగ్రి/బి.ఇ.డి,**వివరాలకు:**యస్.శ్రీనివాసులు,రిటైర్డ్ హింది పండిట్,ఇం.నెం.1-3-1, బ్రాహ్మణవీధి,నాయుడుపేట-524126, నెల్లూరుజిల్లా,సెల్: 9949527128,9849705443.



**2.**తెలకపల్లి శ్రీకాంత్,22-1-1986,(నంద్యాల,కర్నూలుజిల్లా),వైదీకి,తెలగాణ్యం,కాశ్యపస,మృగశిర-2వ పాదం,బి.టెక్,5.8",టి.సి.యస్.చెన్నైయ్,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, కా.వి: సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,వివరాలకు: టి.శ్రీనివాసమూర్తి,ఇం.నెం.7-300,వెంకటాద్రి నగర్,యస్.బి.ఐ.కాలని దగ్గర,నరసరావుపేట,గుంటూరు జిల్లా,,సెల్:9701614649,/9866535241

---


**35సంవత్సరములపైబడిన బ్రాహ్మణ అబ్బాయి/అమ్మాయిలకు ప్రత్యేక సంచికను త్వరలో విడుదలచేయనున్నాము. ఈ వయస్సుగల వధూవరులు వారు ప్రక్కగల కూపన్‌ను జతపరిచి రూ.100/- యం.ఓ పంపిన మేనెలలో తాజా జాబితాను విడుదల చేయగలవారము.త్వరపడండి!**

**- యజ్ఞోపవీతం,మార్కాపురం,సెల్:9966250595.**

**సాయిసన్నిధి**

**బాబా ఆత్మీయుల మాసపత్రిక చదవండి!**

**ఇంటర్‌నెట్‌లో మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు**

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో వివరాలు ఉంచడమేగాక,3నెలల పాటు యజ్ఞోపవీతం పత్రికలో ఫోటోతో ఉచితంగా ప్రచురింస్తూ,3నెలలు పత్రికను ఉచితంగా మీకు పంపబడుతుంది.కేవలం రూ.1050/-మాత్రమే.

వివరాలకు: సెల్:9966250595

**కొద్ది కాపీలే ఉన్నాయి!**

**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-3**

**500**మంది అమ్మాయిలు+ **300** అబ్బాయిల వివరాల జాబితా

వెల రూ.**200/-**యం.ఓ చేసిన కొరియర్‌లో పంపుతాము.

**వివరాలకు:**

యజ్ఞోపవీతం,శివాలయం వీధి, మార్కాపురం-**523316**,ప్రకాశంజిల్లాను సంప్రదించండి!


**చందాదారులకు గమనిక:-**

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా **20**వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ చందా నెంబరు...మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలుపుతూ మాసెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి **30**వతేదీలోగా పత్రిక మరోకాఫీ పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స పంపండి.ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్ధన. -సంపాదకులు

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**


32 TBM
TELUGU BRAHMANA MAHASABHA
Kanchi Sankara Mutt, West Mambalam, Chennai-600 033
Solicit your esteemed
presence with family for
Sri Durmukhi Nama Ugadi Celebrations
on Friday, the 8 April, 2016
from 4.31 p.m. onwards
at Infosys Hall,
Sri Ramakrishna Mission Matriculation Hr. Sec. School,
72, Bazulla Road, T.Nagar, Chennai - 600 017.
(Near Vivek & Co. & Entrance Opp to Joyalukkas-Krishna Street)
Sri A.L. Somayaji
Advocate General, Government of Tamil Nadu
will be the Chief Guest
Brahamasri Susarla Kutumba Sastri
Vedic Pandit
Sri Garimella Balakrishna Prasad
Asthana Vidwan, Tirumala Tirupati Devasthanam, Tirupati
Sri Oruganti Mallik
Editor : Yagnopaveetham, Sai Samidhi
Kum. Priyamvatha
Deputy Editor, News X, English news channel
Kum. Sahana
Bharatanatyam Dancer, Child Prodigy
Will be honoured with
Ugadi Puraskar
All are welcome

# ఏప్రిల్ 14వతేదీన హైదరాబాద్‌లో వివాహపరిచయవేదిక

ఏ.యస్.రావు నగర్ కాప్రానగర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో ఏప్రిల్ 14వతేదీన హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరి, శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం దగ్గర,ఈనంద్‌బాగ్ క్రాస్‌రోడ్ లోని బృందావనం గార్డన్ ఫంక్షన్‌హాలులో జరుగునని నిర్వాహకులు కే.కు.బి.ఏ.శర్మ తెలిపారు. వివరాలకు:సెల్: 9985795760,9059296574లను సంప్రదించవచ్చు.

### ఏదైనా వాహన వివారాలు తెలుసుకోవాలంటే...?

మీ మొబైల్ నుండి వాహనం టైప్‌చేసి, స్పేస్ ఇచ్చి,వాహన నెంబరు టైప్ చేసి 7738299899 అను నెంబరుకు యస్.యం.యస్.పంపండి. మీకు యస్.యం.యస్ ద్వారా ఆ వాహనం ఏఊరికి చెందిందో ఎవరి పేరుతో వుందో ఏదైనా బ్యాంకు ఫైనాన్స్‌తీసుకున్నది, ఏవైనా టాక్స్ బకాయిలున్నాయో తెలుపుతుంది. ఈ సౌకర్యం డిజిటల్ ఇండియా ద్వారా అందుబాటులోకి వచ్చింది.

## జూన్ 16వతేదీన కూకట్‌పల్లిలో వివాహపరిచయవేదిక

కూకట్‌పల్లి నగర బ్రాహ్మణ సమాఖ్య వారు తక్కువ ఆదాయముగల అనగా రూ.20వేలలోపువారికి,1977లోపు పుటిటన వరులకు, 1980లోపు పుటిటన వధువులకు,అన్నివయసుల వికలాం గులకు, వితంతువులకు మరియూ విడాకులు పొందిన వారికి ప్రత్యేక వివాహ పరిచయ వేదికను కూకట్‌పల్లి నగర బ్రాహ్మణ సమాఖ్య భవనములో,న్యూబాలాజీనగర్ కాలనీలో నిర్వహిస్తుర్నారు.ఈ పరిచయవేదిక జూన్ 16న నిర్వహించనున్నారు.వివరాలకు: 040-23151277. సమాఖ్య అధ్యక్షులు శివప్రసాద్:, 98665 52247,పి.వి.రావు, 9989229271,ఠాగూర్:9704090108లను సంప్రదించవచ్చు.

### యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వుంటుంది. అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది.

వెల రూ.300/-,కావలసిన వారు సంప్రదించగలరు-

యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.

**ఫోటోతో రూ.200/-ఫోటోలేకుండా రూ.100/-యం.ఓ యజ్ఞోపవీతం వివాహబంధంపేరుతో పంపుతూ ఈ కూపన్ పంపండి!**

**వధువు/వరుని వివరాలు యజ్ఞోపవీతం పత్రికలో ఒకనెలఫోటోతో ప్రచురించి, ఆపత్రిక పంపబడును.**

ఇంటి పేరుతోసహాపూర్తిపేరు:..............................................................................

పుట్టిన తేది:........................ నెల:..........................సంవత్సరం:..............................

శాఖ................................గోత్రం:.............................నక్షత్రం:..............................

చదువు:.......................................

ఎత్తు:..................................రంగు:............................

ఉద్యోగ వివరాలు:.....................................................జీతం వివరాలు (నెలకు)రూ.................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:...........................................................

..........................................................................................................................

పూర్తి చిరునామా::-.................................................................................................

..........................................................................................................................

ఫోన్:............................సెల్:................................మీరు యం.ఓ.చేసినతేది:.................


గమనిక:1. ఈ కూపన్ కట్‌చేసి, ఫోటోతో ప్రచురించబడాలంటే రూ.200/-

ఫోటో లేకుండా అయితే రూ.100/-యం.ఓ చిరునామాకు పంపగలరు. (ఒక నెలమాత్రమే ప్రచురించబడును,ఫోటోతో ప్రచురించుటకు నెలకు రూ.200/-లు పంపాలి)

2. ఈకూపన్ తెలుగులోనే పూర్తి చేయవలెను. /కూపన్‌లో వ్రాయలేని వారు తెల్లకాగితంపై

సంబంధిత వ్యక్తి సంతకం


Edited,Printed,Published & Owned by Oruganti Mallik,5/51,Sivalayam Street, Markapur- 523316,Prakasam Dt,A.P.Cell:9966250595,
Printed at Sri Saisannidhi Offset,5/51,Sivalayam Street, Markapur- 523316,Ph:08596-222325,Editor:Oruganti Mallik




# యజ్ఞోపవీతం వారి వివాహ బంధం - 4

2016 సం॥[illegible] విడుదలయ్యింది !

ఈ ప్రత్యేక సంచికలో 990 మంది అమ్మాయిల వివరాలు,
వారి చిరునామా, సెల్/ఫోన్ నెంబర్లతో కలదు.
ఈ జాబితాలో అన్ని వయసులవారు, అన్ని శాఖలవారికి ఉపయోగపడును.
ఈ ప్రత్యేక సంచిక ఈ ఇంటి వివాహ బంధం ఏర్పరచును.



ఇక ఎందుకు ఆలస్యం వెంటనే మాకు రూ. 300/- M.O. / D.D. పంపిన D.T.D.C. కొరియర్‌లో పుస్తకం పంపబడును.
ఇతర గ్రామాలు మరియు రాష్ట్రాలవారు 320/- కట్టిన రిజిష్టర్ పోస్టు ద్వారా పంపబడును

**వివరములకు : యజ్ఞోపవీతం, శివాలయం వీధి, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా.**
**సెల్ : 99662 50595 , 94404 58966**

**యజ్ఞోపవీతం వారి నెట్ సైట్‌లో, యజ్ఞోపవీతం వివాహ బంధంలో మీ అబ్బాయి / మీ అమ్మాయి వివరములు రిజిష్టర్ చేయించుకొండి.**



యజ్ఞోపవీతం వివాహ బంధం ద్వారా మా వివాహం జరిగింది.

## యజ్ఞోపవీతం వివాహ బంధం రిజిస్ట్రేషన్ వివరాలు

బయోడేటా + మంచి కార్డు సైజు ఫోటో + మీకు కావలసిన అబ్బాయి / అమ్మాయికి వుండవలసిన లక్షణాలు తెలుపుతూ ఈ క్రింది కేటగిరిలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

1) క్లాసిక్ - 90 రోజులు రు. 1050/- చెల్లించిన నెట్‌లో మీ వివరములు ఫోటో పెడుతు+ ఉచితంగా 3 నెలలు యజ్ఞోపవీతం మాస పత్రికలో మీ అబ్బాయి / అమ్మాయి వివరములతో ఫోటోతో ప్రచురించబడును. మరియు 3 నెలలు పత్రిక ఉచితముగా పంపబడును.

2) క్లాసిక్ ప్లస్ - 120 రోజులు రు. 1550/- చెల్లించి మీ అబ్బాయి / అమ్మాయి వివరాలు ఫోటోతో నెట్‌లో పెడుతు+ ఉచితంగా 4 నెలలపాటు యజ్ఞోపవీతం మాస పత్రికలో ఉచితంగా ప్రచురించబడును 4 నెలల పాటు పత్రిక ఉచితంగా పంపబడును.

3) క్లాసిక్ సూపర్ - 180 రోజులు రు. 2850/- లు చెల్లించిన మీ అబ్బాయి / అమ్మాయి వివరములతో ఫోటో నెట్‌లో పెడుతు + ఉచితంగా 6 నెలల పాటు యజ్ఞోపవీతం మాస పత్రికలో ఫోటోతో ప్రచురించబడును. + 6 నెలలు యజ్ఞోపవీతం పత్రిక ఉచితంగా పంపబడును.

ఈ [illegible] SBI అకౌంట్ నెం. 30186257961 లేదా సిండికేట్ బ్యాంక్ అకౌంట్ నెం. 36673070001720 కు జమ చేసి yagnopaveetham@gmail.com కు ఫోటో + వివరములు పంపగలరు. లేదా వివరాలు + ఫోటో కొరియర్ / పోస్టు పంపదలచినవారు యజ్ఞోపవీతం మార్కాపురం పేరుతో డి.డి. తీసి యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం- 523 316, ప్రకాశం జిల్లా చిరునామాకు పంపగలరు.

Licenced to Post Without Prepayment No. PMG/BNR/Yagnopaveetham-2016-2018 Despatch Date : every Month 4th
April 2018 YAGNOPAVEETAM R.N.I. No. APTEL 2009/2007, Postal Licence No. LRN/PY/NBL 27-4-2014 to 31-12-2018

Website : www.tripuranthakambrahmanasatram.com
E-Mail : abnas.tripuranthakam@gmail.com
Cell : 9966250595, 9912417906



# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నం. 48/11


## శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

శ్రీశైల మహాక్షేత్ర ప్రాగ్ద్వారమైన, త్రిపురగిరిపై వెలసిన త్రిపురాంతక స్వామి, మహామహిమాన్విత శ్రీ బాలాత్రిపురసుందరీదేవి వేంచేసియున్న ఈ క్షేత్రంలో గత 5 సంవత్సరాలుగా బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం నిర్వహిస్తున్నాము. మీ పెళ్ళిరోజు, పుట్టినరోజు లేదా మీ పితరుల జ్ఞాపకార్థం మీరు కోరిన తిథి లేదా తేదీన **శాశ్వత అన్నదానము** ఒక రోజు అన్నదానం జరుగుటకు రూ. 2,116/- లు.

## :: మహా శివరాత్రి విరాళాలు అందించిన ఆత్మీయులకు ధన్యవాదములు ::

యజ్ఞోపవీతం తరపున శివరాత్రికి చందాలు ఇచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ రూ. 500/- లు ఆపైన విరాళాలు ఇచ్చిన దాతలకు స్వామివారి, అమ్మవారి ల్యామినేషన్ ఫోటో, కుంకుమ, పసుపు, కలకండ ప్రసాదము దాతలకు పంపబడుతుంది.



మన సత్రంలో గోశాల వున్నది. గోశాలకు విరాళము ఇవ్వదలచినవారు ఒక నెల పశు గ్రాసమునకు : రూ. 5,116/- లు, గో పూజకు : రూ. 216/-లు. చెల్లించవలయును.

**అపర కర్మ కార్యక్రమాలు :** దశదినం /పిదూరి కార్యక్రమములు ఈ సత్రంలో నిర్వహించుకునే వసతి కలదు. ముందుగా మాకు తెలిపిన ఆ తేదీల యందు రిజిస్ట్రేషన్ చేసి అన్ని వసతులు కల్పించబడును.

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం SBI Markapur Online SB A/c. No. 32192389779 లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును.

SBI Online Tripuranthakam Current A/c. No. 34626606882, IFSC Code SBIN0003728 కు నేరుగా జమ చేయవచ్చు.

ఇంటర్‌నెట్ సదుపాయం వున్నవారు IFS Code SBI 0012918 Branch Code 12918 ద్వారా పంపవచ్చును. మీరు సైకం పంపినట్లు మాకు abnas.tripuranthakam@gmail.com కు email ఇవ్వవచ్చును. పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో పంపిన ఐడెంటీ కార్డును జారీ చేయబడును.

STATE BANK OF INDIA లో AKHILA BRAHMANA NITYANNADANA SATRAM, పేరుతో A/c కలదు.

PAN CARD NO AADAA3354K

మీరు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, 5/51. శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా.

సెల్ నెం. 9966250595, 9912417906

ఇట్లు : అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

Edited, Printed, Published & Owned by Oruganti Mallik, 5/51 Shivalayam Street, Markapur-523316, Prakasam Dt. Cell : 944045....
Printed at Sai... Offset, ... Street, Markapur. Ph ... Editor : ORUGANTI MALLIK

Cover Page Designed & Printed at : Sri Gopalakrishna Offset, Markapur